


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :83 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 12, వెల. 6రూ/ ఆదివారం- 16 - నవంబర్- 2025

## కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్‌పై బీజేపీ వేటు..



- పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని ఆరోపణ
- బీహార్ ఎన్నికల్లో గెలిచిన మరుసటి రోజే చర్యలు తీసుకోవడంపై చర్చ
- ఎన్డీయే, నితీశ్ ప్రభుత్వంపై విమర్శలు చేసినందుకు వేటు

క్రమశిక్షణా చర్యల్లో భాగంగా బీజేపీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర మాజీ మంత్రి, బీహార్‌కు మిగతా..2లో

## గత ఆరు దశాబ్దాల్లో గిరిజనలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వాలు

- గుజరాత్ పర్యటనలో ప్రధాని
- జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో పాల్గొన్న మోదీ



ఢిల్లీ : వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్‌లోని నర్మదాలో జన్‌జాతీయ గౌరవ్‌దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు. 'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్‌సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం.

## పేదరికం మూలంగానే రాష్ట్రంలో నక్సలైట్లు!
## మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

- పేదరిక మూలంగానే ఈ రాష్ట్రంలో నక్సలైట్లు వచ్చారని అన్నారు.
- కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చాలని, వారందరినీ కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.



హైదరాబాద్: ఎదరిక మూలంగానే ఈ రాష్ట్రంలో నక్సలైట్లు వచ్చారని మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ప్రజా భవన్‌లో ఏర్పాటు చేసిన మండల సమాఖ్య అధ్యక్షుల రాష్ట్ర స్థాయి సదస్సులో ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొన్నారు. నూతనంగా మండల సమాఖ్య అధ్యక్షులుగా ఎన్నికైన అందరికీ ఆమె అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పేదరిక మూలంగానే ఈ రాష్ట్రంలో నక్సలైట్లు వచ్చారని అన్నారు. మరి ముఖ్యంగా శ్రీకాకుళం వంటి మారుమూల ప్రాంతాల్లో వడ్డీ వ్యాపారుల దోపిడీ భరించలేక ఎన్నో విప్లవ ఉద్యమాలు పుట్టుకొచ్చాయన్నారు. అందుకే కొప్పుల రాజు వంటి ఐఏఎస్‌లు మహిళా సంఘాలను ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు అందజేశారని వివరించారు. కోటి మంది మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చాలని, వారందరినీ కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

**'గ్లోబ్‌ట్రాటర్' ఈవెంట్.. జియో హాట్‌స్టార్ ఆసక్తికర పోస్టు** మిగతా..2లో

## జూబ్లీహిల్స్‌లో ఘన విజయం వేళ రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం



- ఢిల్లీలో రాహుల్‌గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం
- జూబ్లీహిల్స్ ఎన్నిక ఫలితం గురించి రాహుల్‌కు వివరించిన రాష్ట్ర నేతలు
- ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన రాహుల్‌గాంధీ

## రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ..
## జూబ్లీహిల్ కొత్త ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరు

- సమావేశానికి హాజరైన భట్టి, మహేశ్ గౌడ్
- జూబ్లీహిల్స్ విజయం, రాష్ట్ర రాజకీయాలపై ప్రధానంగా చర్చ
- త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలపైనా చర్చ




హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో ఢిల్లీలో సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ విజయం సాధించిన మరుసటి రోజే ఈ భేటీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కీలక సమావేశంలో కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కూడా పాల్గొన్నారు. తెలంగాణ నుంచి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జూబ్లీహిల్స్ నూతన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఈ భేటీకి హాజరయ్యారు. ప్రధానంగా జూబ్లీహిల్స్ గెలుపు, రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతంపై నేతలు చర్చించినట్లు సమాచారం. దీంతో పాటు త్వరలో జరగనున్న

## ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోంది

- పార్టీ కార్యకర్తపై దాడి చేశారంటూ కేటీఆర్ ఆగ్రహం
- మేం గతంలో ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలా చేయలేదని వ్యాఖ్య
- కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని హామీ





హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఫలితాలు వెలువడి 24 గంటలు కూడా గడవకముందే కాంగ్రెస్ గూండాయిజానికి పాల్పడుతోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. తాము కూడా ఎన్నో ఎన్నికల్లో గెలిచినప్పటికీ ఇలాంటి దాడులకు పాల్పడలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు నిన్న రాత్రి విజయగర్వంతో ఊరేగింపు నిర్వహించాయని, ఎలాంటి పరిస్థితుల్లోనైనా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఆయన భరోసా ఇచ్చారు. తమ కార్యకర్తపై దాడికి పాల్పడినందుకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు, గూండాగిరి, డబ్బులు పంచి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచారని

## నౌగామ్‌లో పేలుడు ఉగ్రకుట్ర కాదు.. ప్రమాదమే

- శాంపిల్స్ తీస్తుండగా భారీ విస్ఫోటనం
- ఈ దాడి తమ పనేనని ప్రకటించిన జైషేకు చెందిన అనుబంధ సంస్థ
- ఉగ్రవాద సంస్థ ప్రకటనను ఖండించిన డీజీపీ


ఢిల్లీ : జమ్ము కశ్మీర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో సంభవించిన భారీ పేలుడులో 9 మంది మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ పేలుడు వెనుక ఉగ్రవాద కుట్ర ఉందన్న ప్రచారంపై రాష్ట్ర డీజీపీ నళిన్ ప్రభాత్ స్పందించారు. ఉగ్రవాద కుట్ర ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. మిగతా..2లో



## ఆ నియోజకవర్గాల్లో 27 ఓట్లతో జేడీయూ అభ్యర్థి... 30 ఓట్లతో బీఎస్పీ అభ్యర్థి గెలుపు

- మూడు స్థానాల్లో 100 లోపు ఓట్లతో విజయం సాధించిన అభ్యర్థులు
- 192 స్థానాల్లో పోటీ చేస్తే ఒకేచోట గెలిచిన బీఎస్పీ
- ఆ ఒక్కచోట కూడా కేవలం 30 ఓట్ల ఆధిక్యంతో విజయం

బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో పలు నియోజకవర్గాల్లో పోరు చివరి వరకు ఉత్కంఠగా సాగింది. చివరి రౌండ్ వరకు హోరాహోరీగా సాగి అతి తక్కువ మెజార్టీతో గెలుపొందిన అభ్యర్థులు ఉన్నారు. మూడు స్థానాల్లో అభ్యర్థులు 100 లోపు మెజార్టీతో విజయం సాధించడం విశేషం. రాష్ట్రంలో బీఎస్పీ గెలుచుకున్న ఏకైక సీటు కూడా కేవలం 30 ఓట్లతో గెలవడం గమనార్హం. 243 స్థానాలున్న బీహార్‌లో బీఎస్పీ 192 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. రామ్‌గడ్ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన సతీశ్ కుమార్ యాదవ్ తన సమీప బీజేపీ అభ్యర్థి అశోక్ కుమార్ సింగ్‌పై 30 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. మిగతా..2లో



## వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండీ జెరెమీ జుర్గెన్స్ తో మంత్రి లోకేశ్ భేటీ



- ఏపీని గ్లోబల్ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం
- పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం
- పెరుగుతున్న సైబర్ దాడుల నేపథ్యంలో రాష్ట్రంలోనే నిపుణులను తయారు చేస్తామని వెల్లడి
- కీలక రంగాల్లో డబ్ల్యూఈఎఫ్ సహకారం అందించాలని కోరిన లోకేశ్
- ఏపీ ప్రభుత్వానికి తోడ్పాటు అందిస్తామని జెరెమీ జుర్గెన్స్ హామీ

## హరీశ్‌రావుపై మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించిన కవిత

- హరీశ్‌రావు నైజం మోసం చేయడమేనన్న కవిత
- పార్టీలో ఉంటూనే హరీశ్ ద్రోహం చేశారని ఆరోపణ
- కేటీఆర్ సోషల్ మీడియా వదిలి బయటకు రావాలని హితవు



బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావుపై జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. మోసం చేయడమే ఆయన నైజమని, పార్టీలో ఉంటూనే ద్రోహం చేశారని ఆమె ఆరోపించారు. ఈరోజు మెదక్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ... బీఆర్ఎస్ ఓటమికి కారణం తాను కాదని తప్పించుకోవడం హరీశ్‌రావుకు అలవాటని, ఆయన గురించి గట్టిగా మాట్లాడినందుకే తనను పార్టీ నుంచి బయటకు పంపారని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికను ప్రస్తావిస్తూ, 15 మంది ఇండిపెండెంట్లు ఎవరికి మద్దతివ్వాలని తనను అడిగితే తనకు సంబంధం లేదని చెప్పానని, అయితే వారే హరీశ్‌రావు వద్దకు వెళ్లగా 'మీ ఇష్టం' అని ఆయన సమాధానమిచ్చారని కవిత ఆరోపించారు. తాను బీఆర్ఎస్‌లో లేను కాబట్టి దూరంగా ఉన్నానని, కానీ పార్టీలో కీలక నేతగా ఉన్న హరీశ్‌రావు ఇలా వ్యవహరించడం మోసం చేయడమేనని అన్నారు. కేటీఆర్, హరీశ్‌రావు పేరుకే కృష్ణార్జునులని, ట్వీట్లు చేసుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో పనిచేయడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలు తమ ఆస్తులు పెంచుకున్నారు కానీ, పార్టీ కేడర్‌ను పెంచుకోలేదని కవిత దుయ్యబట్టారు. జగదీశ్ రెడ్డి, మదన్ రెడ్డి, నిరంజన్ రెడ్డి వంటి వారికి వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఒకప్పుడు కేసీఆర్‌ను తీవ్రంగా విమర్శించి పార్టీని వీడిన పద్మా దేవేందర్‌రెడ్డికి ఇప్పుడు హరీశ్‌రావు ఎందుకు మద్దతిస్తున్నారని నిలదీశారు. మరోవైపు, ప్రస్తుత ప్రభుత్వం గ్రూప్-1 ఉద్యోగాల కల్పనలో విఫలమైందని, యువతకు అన్యాయం చేస్తోందని విమర్శించారు. హరీశ్‌రావు బినామీలకు, వారి కంపెనీలకు ముఖ్యమంత్రితో సంబంధాలున్నాయని కూడా ఆమె ఆరోపించారు.

## ముఠాల మూలాలు తేల్చండి.. విశాఖ గోమాంసం ఘటనపై పవన్ కల్యాణ్ సీరియస్

- విశాఖ గోమాంసం నిల్వలపై డిప్యూటీ సీఎం పవన్ సీరియస్
- ముఠాల మూలాలను వెంటనే తేల్చాలని పోలీసులకు ఆదేశం
- నిందితులు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరిక
- పోలీస్ కమిషనర్‌తో స్వయంగా మాట్లాడి వివరాలు సేకరణ
- కోల్డ్ స్టోరేజీలో 1.89 లక్షల కిలోల గో మాంసం స్వాధీనం మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

## గత ఆరు దశాబ్దాల్లో గిరిజనలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వాలు

కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీళ్లైనంత ఎక్కువగా పాల్గొంటున్నారు. గిరిజనల సంక్షేమానికి బీజేపీ పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్మ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్?లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్‌ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. సగ్బరాలోని దేవ్‌మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

## జూబ్లీహిల్స్‌లో ఘన విజయం వేళ రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి బృందం

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు దిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్? గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు. మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్? ఎమ్మెల్యే నవీన్ ?యాదవ్? రాహుల్? గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్? యాదవ్?కు రాహుల్? గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్?, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్?? తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.

## రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ.. జూబ్లీహిల్ కొత్త ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హాజరు

స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై కూడా చర్చించినట్టు తెలుస్తోంది. జూబ్లీహిల్స్ ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డిపై పార్టీ అధిష్ఠానం అసంతృప్తితో ఉందంటూ కొన్ని వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే రాహుల్ గాంధీతో రేవంత్ రెడ్డి భేటీ కావడం ఆ ఊహాగానాలకు తెరదించినట్లయింది. ఈ సమావేశం ద్వారా పార్టీలో నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందని అధిష్ఠానం సంకేతాలు పంపినట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## ఫలితాలు వచ్చి 24 గంటలు గడవకముందే కాంగ్రెస్ గూండాయిజం చేస్తోంది

ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గూండాయిజం ఇలాగే కొనసాగితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు. నిన్న రాత్రి కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయోత్సవ ఊరేగింపుతోనే ఎవరిది అహంకారమో తేటతెల్లమైందని ఆయన అన్నారు. గతంలో తాము అనేక ఉప ఎన్నికల్లో విజయం సాధించామని, అప్పుడు కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కలేదని గుర్తు చేశారు. అలాంటి సమయంలో తాము కాంగ్రెస్ పార్టీ గుర్తును గాడిద మీద ఎక్కించి ఊరేగించామా? అని ప్రశ్నించారు. ఒక ఉప ఎన్నిక గెలిచినందుకే ఇంత అహంకారమా అని ఆయన ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ గుర్తు కారును క్రేన్‌తో లాక్కెళ్లడం సరికాదని అన్నారు. రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేసిన ఘటన కలకలం రేపింది. తీవ్ర గాయాలు కావడంతో ఆయనకు ఎస్ఆర్ నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ దాడిని కేటీఆర్ తీవ్రంగా ఖండించారు.

## నౌగామ్‌లో పేలుడు ఉగ్రకుట్ర కాదు.. ప్రమాదమే

ఇది ప్రమాదవశాత్తు జరిగిందని ఆయన వెల్లడించారు. హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఉగ్ర మాడ్యూల్‌ను ఛేదించిన అధికారులు, అక్కడి నుంచి పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. వాటి నుంచి నమూనాలు (శాంపిల్స్) సేకరిస్తుండగా భారీ విస్ఫోటనం జరిగింది. ఇది ప్రమాదవశాత్తు జరిగిందని భావించినప్పటికీ, జైషేకు అనుబంధ సంస్థ అయిన పీపుల్స్ యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ ఈ దాడి తమ పనేనని ప్రకటించింది. అయితే డీజీపీ దీనిని ఖండించారు. ఇది ప్రమాదవశాత్తు జరిగిన ఘటన అని స్పష్టం చేశారు. డీజీపీ మీడియాతో మాట్లాడుతూ, ఫరీదాబాద్ నుంచి స్వాధీనం చేసుకున్న పేలుడు పదార్థాలను ఫోరెన్సిక్ పరీక్షకు పంపించేందుకు సిద్ధం చేశామన్నారు. ఫోరెన్సిక్ సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉన్నప్పటికీ, దురదృష్టవశాత్తు పేలుడు సంభవించిందని తెలిపారు. మృతి చెందిన తొమ్మిది మందిలో ముగ్గురు ఫోరెన్సిక్ సిబ్బంది, రాష్ట్ర వైద్య సంస్థకు చెందిన ఒకరు, ఇద్దరు క్రైమ్ ఫొటోగ్రాఫర్లు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ఒక టైలర్ ఉన్నారని ఆయన పేర్కొన్నారు. 32 మంది గాయపడగా, వారికి చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్ పూర్తిగా దెబ్బతిన్నదని, సమీపంలోని భవనాలు కూడా ప్రభావితమయ్యాయని ఆయన తెలిపారు. నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన పేలుడుపై కేంద్ర హోంమంత్రిత్వ శాఖ స్పందించింది. ఈ దుర్ఘటనలో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారని, 27 మంది పోలీసులు, ఇద్దరు రెవెన్యూ అధికారులు, ముగ్గురు పౌరులు గాయపడ్డారని పేర్కొంది. నౌగామ్ పేలుడుపై మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ (జమ్మూ కశ్మీర్ డివిజన్) ప్రశాంత్ లోఖండే మాట్లాడుతూ, పేలుడు కారణంగా పోలీస్ స్టేషన్ భవనంతో పాటు చుట్టుపక్కల ఉన్న కొన్ని నిర్మాణాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు.

## కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్‌పై బీజేపీ వేటు..

చెందిన సీనియర్ నేత ఆర్‌కే సింగ్‌ను పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. బీహార్ రాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిన మరుసటి రోజే ఈ చర్య తీసుకోవడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలతో ఆయనపై ఈ వేటు వేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. కొంతకాలంగా ఆర్‌కే సింగ్ ఎన్డీయే నాయకత్వంపైనా, బీహార్‌లోని నితీశ్ కుమార్ ప్రభుత్వంపైనా తీవ్ర ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్టీ ఆయనకు షోకాజ్ నోటీసు జారీ చేసింది. "మీరు పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇది క్రమశిక్షణ ఉల్లంఘన కిందకు వస్తుంది. దీనివల్ల పార్టీకి నష్టం వాటిల్లింది. అందుకే మిమ్మల్ని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నాం. మిమ్మల్ని పార్టీ నుంచి ఎందుకు బహిష్కరించకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలి" అని బీజేపీ జారీ చేసిన నోటీసులో స్పష్టం చేసింది. గతంలో దౌత్యవేత్తగా, మన్మోహన్ సింగ్ హయాంలో కేంద్ర హోం సెక్రటరీగా పనిచేసిన ఆర్‌కే సింగ్, 2013లో బీజేపీలో చేరారు. బీహార్‌లోని ఆరా లోక్‌సభ స్థానం నుంచి 2014, 2019లలో రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 2017లో మోదీ కేబినెట్‌లో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు.

## ఆ నియోజకవర్గాల్లో 27 ఓట్లతో జేడీయూ అభ్యర్థి... 30 ఓట్లతో బీఎస్పీ అభ్యర్థి గెలుపు



కౌంటింగ్ ఆద్యంతం ఉత్కంఠ భరితంగా సాగింది. అర్ధరాత్రి తర్వాత ఫలితాలు వెలువడ్డాయి. సతీశ్ కుమార్ యాదవ్‌కు 72,689 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థికి 72,659 ఓట్లు వచ్చాయి. భోజ్‌పురి జిల్లాలోని సందేశ్ నియోజ కవర్గంలో జేడీయూ అభ్యర్థి రాధాచరణ్ షా సమీప ఆర్జేడీ అభ్యర్థి దీపుసింగ్‌పై 27 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. అగియాన్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి మహేశ్ పాశ్వాన్ సమీప సీపీఐ(ఎంఎల్) అభ్యర్థి శివప్రకాశ్ రంజన్‌పై 95 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. నబీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జేడీయూ అభ్యర్థి చేతన్ ఆనంద్ 112 ఓట్ల మెజార్టీతో ఆర్జేడీ అభ్యర్థి ఆమోద్ కుమార్ సింగ్‌పై గెలుపొందారు. ధాకా నియోజకవర్గం స్థానాన్ని ఆర్జేడీ అభ్యర్థి ఫైసల్ రెహమాన్ గెలుచుకున్నారు. ఇక్కడి బీజేపీ అభ్యర్థి పవన్ కుమార్ జైస్వాల్ 178 ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఫోర్బ్స్‌గంజ్ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి మనోజ్ బిస్వాన్ 221 ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థి విద్యాసాగర్‌పై విజయం సాధించారు.

# ముఠాల మూలాలు తేల్చండి.. విశాఖ గోమాంసం ఘటనపై పవన్ కల్యాణ్ సీరియస్

మొదటి పేజి తరువాయి

అమరావతి : విశాఖ నగరంలో భారీ ఎత్తున అక్రమ గోమాంసం నిల్వలు బయటపడిన ఘటనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్రంగా స్పందించారు. ఈ దందా వెనుక ఉన్న ముఠాల మూలాలను తక్షణమే వెలికితీయాలని విశాఖ పోలీసులను ఆయన ఆదేశించారు. ఈ వ్యవహారంలో ఎవరి ప్రమేయం ఉన్నా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఘటన వెలుగులోకి రాగానే ఆయన నేరుగా విశాఖ పోలీస్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఆర్ఐ అధికారులు మిత్రా కోల్డ్ స్టోరేజీలో జరిపిన దాడుల్లో 1.89 లక్షల కిలోల గోమాంసాన్ని స్వాధీనం చేసుకుని, కేసును పోలీసులకు అప్పగించినట్లు కమిషనర్ పవన్ కల్యాణ్‌కు వివరించారు. కోల్డ్ స్టోరేజ్ నిర్వాహకులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నామని తెలిపారు. ఈ మాంసాన్ని



ఎక్కడి నుంచి సేకరించారు, ఎక్కడికి తరలించాలని చూశారు, అనుమతుల్లో ఎలాంటి ఉల్లంఘనలు జరిగాయనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోందని కమిషనర్ పేర్కొన్నారు. దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. అక్రమ గోవధ, గోమాంసం విక్రయాలు, ఎగుమతులను ఏ రూపంలోనూ సహించేది లేదని పవన్ తేల్చిచెప్పారు. ఎన్డీయే ప్రభుత్వం గోవధ నిషేధంపై ఎంత పటిష్ఠంగా పనిచేస్తుందో ఈ ఘటనే నిదర్శనమని అన్నారు. గతంలో తన దృష్టికి రాగానే పిఠాపురంలోని జంతు వధశాలను మూసివేయించిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు.

## రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి - ఆలోచనలనూ పంచుకోగలిగాం

**బీటూబీ సమావేశాలు జరిగాయన్నారు.**

**రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి - ఆలోచనలనూ పంచుకోగలిగాం: సీఎం చంద్రబాబు**

దేశానికి ప్రధాని మోదీ లాంటి బలమైన నాయకత్వం ఉందని, కేంద్రంలో రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వాలున్నాయని ధీమా వ్యక్తం చేశారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగానే ప్రణాళికల్ని పాలసీలను తయారు చేసుకుంటున్నామని తెలిపారు. గడచిన రెండు రోజులుగా సీఐఐ భాగస్వామ్య సదస్సు ద్వారా రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చంద్రబాబు వెల్లడించారు. ఈ పెట్టుబడుల ద్వారా పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా కలుగుతాయని తెలిపారు. కార్మిక, ఆర్థిక, ఇన్?ఫ్రా సంస్కరణల్ని పరిశ్రమలకు అనుకూలంగా మార్చామన్నారు. దేశంలో ఎక్కడా లేనట్టుగా పారిశ్రామిక ప్రోత్సాహకాలకు ఎస్క్రో ఖాతాను ఆంధ్రప్రదేశ్ నిర్వహిస్తుందన్న చంద్రబాబు, దీనికి ప్రభుత్వ హామీ కూడా ఉంటుందని ప్రకటించారు. వచ్చే ఏడాది కూడా పెట్టబడుల సదస్సుకు మీరంతా హాజరు కావాలని ఆహ్వానం పలుకుతున్నానన్నారు. ఆంధ్రప్రదేశ్?లో తరచూ పర్యటించాలని పారిశ్రామిక వేత్తలందరినీ కోరారు. భాగస్వామ్య సదస్సుకు హాజరైన అతిథులకు ముఖ్యమంత్రి జ్ఞాపికలు అందించారు. వివిధ సంస్థలతో ఎంఓయూ కుదుర్చుకున్న ప్రభుత్వం : అంతకుముందు సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం ఏర్పాటుకు సీఎం చంద్రబాబు సమక్షంలో వరల్డ్ ఎకనామిక్ ఫోరం-ఏపీ ప్రభుత్వం ఎంఓయూ కుదుర్చుకున్నాయి. ఎనర్జీ సైబర్ రెజిలియన్స్ సెంటర్ ఎంఓయూ కార్యక్రమంలో మంత్రులు నారా లోకేశ్, గొట్టిపాటి రవికుమార్, ఫ్రాంటియర్ టెక్నాలజీస్ ఎండీ జెరెమీ జర్గెన్స్, సీఎస్ కె.విజయానంద్ పాల్గొన్నారు. ఏపీలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. అతితక్కువ వ్యయంతో విద్యుత్ ఉత్పత్తి సాధించి సరఫరా చేయాలనేది కూటమి ప్రభుత్వ ఆలోచన అని స్పష్టం చేశారు. ఇంధన రంగంలో అవసరమైన సైబర్ రక్షణ వ్యవస్థలను కూడా తయారు చేసుకోవాలని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సంస్కరణలు చేసి వినియోగాన్ని పెంచగలిగామని తెలిపారు. ఏఐ లాంటి టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యుత్ పంపిణీ నష్టాలు, సరఫరా వ్యయం తగ్గించాలని సీఎం చంద్రబాబు కోరారు. తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ : 6 గిగావాట్ల సామర్థ్యంతో డేటా సెంటర్ విశాఖకు తీసుకురావాలనే ఆలోచన సాకారం అయ్యిందని విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఆర్టీజీఎస్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్యుత్ తయారు చేయటం కూడా ముఖ్యమైన అంశమని అభిప్రాయపడ్డారు. అధిక ధరలకు విద్యుత్ ఉత్పత్తి చేసి డేటా సెంటర్లకు సరఫరా చేస్తే వ్యయం కాబట్టి ఆధునిక టెక్నాలజీలపై ఆలోచన చేశారని గుర్తుచేశారు. సెంటర్ ఫర్ ఎనర్జీ అండ్ సైబర్ రెజిలియన్స్ సెంటర్ అనేది విద్యుత్ వ్యవస్థల రక్షణకు పని చేస్తుందని లోకేశ్ వివరించారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పారిశ్రామికవేత్తలను కోరారు. ఈ కేంద్రం కేవలం టెక్నాలజీ కోసం మాత్రమే కాదు, ఇంధన వ్యవస్థల రక్షణ కోసం ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ వ్యవస్థల సెక్యూరిటీ చాలా ముఖ్యమని తెలిపారు. సెంటర్ ఫర్ ఎనర్జీ, సైబర్ రెజిలియన్స్ కేంద్రం ఏర్పాటు చేసుకుంటున్నామని వెల్లడించారు. ఏపీలో ఇంధన భద్రత, సైబర్ సెక్యూరిటీ అంశాల్లో జాగ్రత్తలు తీసుకోవటం అభినందనీయమని జెరెమీ జెర్గెన్స్ తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా స్వావలంబన సాధించాలంటే ఈ తరహా కేంద్రాలు అవసరం అవుతుందన్నారు. కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతో చంద్రబాబు భేటీ : అలాగే సీఐఐ భాగస్వామ్య సదస్సు లో కోర్డెలియా క్రూయిజెస్ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ తీర పర్యాటకాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యమని, ఇందుకు కోర్డెలియా క్రూయిజెస్ కలిసి రావాలని సీఎం కోరారు. విశాఖ కాకినాడభీమునిపట్నం పోర్టుల నుంచి క్రూయిజ్ టూరిజం సేవలు అందించడంపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేకంగా క్రూయిజ్ టెర్మినల్ సౌకర్యాలు, బీచ్ టూరిజం, వాటర్ అడ్వెంచర్ స్పోర్ట్స్‌పై కోర్డెలియా క్రూయిజెస్ ఆసక్తి కనబరిచింది. భేటీలో మంత్రి కందుల దుర్గేష్, అధికారులు పాల్గొన్నారు. విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఇఫ్కో ఛైర్మన్ దిలీప్ ననుభాయ్ సంఘానీతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. గ్రీన్ అమ్మోనియా, హైడ్రోజన్ ఆధారిత ఫెర్టిలైజర్ ప్లాంట్ల ఏర్పాటు, రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందించే అంశాలపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. బయో-ఫర్టిలైజర్, బయో-స్టిమ్యులెంట్ యూనిట్ల స్థాపనకు ఉన్న అవకాశాల పరిశీలించాలని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులకు మేలు చేకూరే విధంగా ఇఫ్కోతో కలిసి పనిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ : ఎల్జీ కెమ్ చీఫ్ సస్టైనబిలిటీ స్ట్రాటజీ ఆఫీసర్ యున్జోకోతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలోని కాకినాడ, మూలపేటల్లో నాఫ్తా క్రాకర్ కాంప్లెక్స్, పాలిమర్స్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ నెలకొల్పేందుకు



ముందుకు రావాలని ఎల్జీ కెమ్ సంస్థకు సీఎం ప్రతిపాదన చేశారు. జేఎస్‌డబ్ల్యూతో కలిసి ఎల్జీ కెమ్ ఏర్పాటు చేయదలిచిన కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్‌కు పూర్తి సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఏపీ సర్క్యులర్ ఎకానమీ పాలసీలో భాగంగా ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు వీలుందని సీఎం సూచించారు. డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్ ఇలా అన్ని రంగాల్లో ఏపీ ముందుకెళ్తోందని చెప్పారు. అబుదాబి తరహాలో రాష్ట్రంలో ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఇందులో భాగస్వామి కావాలని సీఎం యున్జోకోను కోరారు. రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి : గ్లోబల్ హాస్పిటాలిటీ రంగంలో ప్రముఖ సంస్థ అట్మాస్పియర్ కోర్ కంపెనీ ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ అయ్యారు. ఆ సంస్థ దక్షిణాసియా ఎండీ సౌవాగ్య మొహాపాత్ర, గ్రూప్ ఎండీ సలీల్ పాణిగ్రాహితో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చలు జరిపారు. రాష్ట్రంలో ఆధునిక పర్యాటక రంగ అభివృద్ధి, ప్రీమియం లగ్జరీ హొటళ్ల విస్తరణ వంటి అంశాలపై చర్చించారు. రాష్ట్రంలోని తిరుపతి, విశాఖపట్నం, అమరావతిలో అట్మాస్పియర్ కోర్ చేపట్టిన ప్రాజెక్టుల పురోగతి గురించి సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఈ మూడు ప్రాజెక్టులు వచ్చే మూడు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని అట్మాస్పియర్ కోర్ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గండికోటలో అడ్వెంచర్ రిసార్ట్స్, అరకు-అనంతగిరిలో హిల్ రిసార్ట్స్ ఏర్పాటుకు ఆలోచన చేయాలని సూచించారు. బొబ్బిలి-విజయనగరం ప్యాలెస్‌లను పరిశీలించి వాటిని పర్యాటకంగా ఎలా అభివృద్ధి చేయవచ్చనే దానిపై సూచనలివ్వాలని కోరారు. రిషికొండలో వరల్డ్ క్లాస్ రిసార్ట్స్ నిర్మించేందుకు అట్మాస్పియర్ కోర్ ప్రతినిధులు ఆసక్తి కనబరిచారని చంద్రబాబు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్, టూరిజం కార్పోరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, టూరిజం శాఖ ఉన్నతాధికారులు అజేయ్ జైన్, ఆమ్రపాలిలు పాల్గొన్నారు.

## వరల్డ్ ఎకనమిక్ ఫోరం ఎండీ జెరెమీ జుర్గెన్స్ తో మంత్రి లోకేశ్ భేటీ

మొదటి పేజి తరువాయి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, సైబర్‌సెక్యూరిటీ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం - డబ్ల్యూఈఎఫ్) సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. విశాఖపట్నంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, భవిష్యత్ ప్రణాళికలను ఆయన వివరించారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "2070 నాటికి కర్బన ఉద్గార రహిత దేశంగా మారాలన్న భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరాలు రెట్టింపు కానున్న నేపథ్యంలో, పునరుత్పాదక ఇంధన వనరులపై ఆధారపడటం అత్యవసరం. మేము మార్పు కోసం వేచి చూడటం లేదు, మార్పును ముందుండి నడిపిస్తున్నాం. రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం" అని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30 శాతం వాటాను ఏపీ నుంచే అందించాలని ధ్యేయంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు కావని, రాష్ట్ర విద్యుత్ భద్రతకు, ఆర్థిక ప్రగతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆయన వివరించారు.

సైబర్‌సెక్యూరిటీయే జాతీయ భద్రత

ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి లోకేశ్ అన్నారు. "అక్టోబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కాలంలోనే భారతదేశంలో 369 మిలియన్లకు పైగా సైబర్ దాడులు నమోదయ్యాయి. 2033 నాటికి ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడుల వల్ల కలిగే నష్టం 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఇది అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ దాడులు కీలక మౌలిక సదుపాయాలకు, ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పుగా మారతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వేగంగా ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ వంటి కీలక రంగాలకు పటిష్టమైన సైబర్ భద్రత కల్పించడం అత్యంత ప్రాధాన్యతాంశమని లోకేశ్ పేర్కొన్నారు. "ఈ సవాలును అధిగమించడానికి మాకు ఒక గొప్ప అవకాశం ఉంది. రాష్ట్రంలోని విద్యార్థుల్లో 70 శాతం మంది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ కోర్సుల్లోనే ఉన్నారు. ఈ మానవ వనరులను సద్వినియోగం చేసుకొని, స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారుచేస్తాం. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల సైబర్ నిపుణుల కొరతను తీర్చడంలో మా వంతు పాత్ర పోషిస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చమురు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్‌సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకరించాలని, ముఖ్యంగా డబ్ల్యూఈఎఫ్ అభివృద్ధి చేసిన 'స్ట్రాటజిక్ సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ ఫ్రేమ్‌వర్క్'ను ప్రయోగాత్మకంగా అమలు చేసి, నిపుణులైన మానవ వనరులను ప్రోత్సహించాలని కోరారు.

భాగస్వాములుగా చేరండి

సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవిల్యూషన్ ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, దీని విజయానికి భాగస్వాముల సహకారం అత్యంత కీలకమని లోకేశ్ అన్నారు. ఈ ప్రయాణంలో కేవలం ఆర్థికంగానే కాకుండా, మేధోపరంగా, కార్యనిర్వహణ పరంగా కూడా సంస్థాపక భాగస్వాములుగా చేరాలని జెరెమీని ఆహ్వానించారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తిపై జెరెమీ జుర్గెన్స్ సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో క్లీన్ ఎనర్జీ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తమ 'మొబిలైజింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫర్ క్లిన్ ఎనర్జీ ఇన్ ఇమర్జింగ్ ఎకానమీస్ ' కార్యక్రమం ద్వారా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, 'ఎనర్జీ లెర్నింగ్ ప్రోగ్రాం' ద్వారా యువతలో నైపుణ్యాలను పెంచుతామని తెలిపారు. సైబర్‌సెక్యూరిటీపై తమ సెంటర్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తుందని, ఏపీ ప్రభుత్వానికి అవసరమైన సహకారం అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు.

## పేదరికం మూలంగానే రాష్ట్రంలో నక్సలైట్లు! మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

మహిళలను కోటీశ్వరులను చేస్తాము అంటే కొంతమంది ఎద్దేవ చేస్తున్నారని మండిపడ్డారు. కానీ ఇప్పటికే చాలా మండల సమాఖ్యల్లో కోట్ల రూపాయల నిధులు ఉన్నాయని తెలిపారు. ప్రతి ఏడాది రూ. 20 వేల కోట్లు తగ్గకుండా మహిళా సంఘాలకు బ్యాంకింగ్ రుణాలు ఇప్పిస్తున్నామని తెలిపారు. మహిళా సంఘాలకు లోన్లు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకొస్తున్నాయన్నారు. ఎంతోమంది బడాబాబులు బ్యాంకులకు లోన్లు ఎగవేస్తుంటే.. మహిళా సంఘాలు 99 శాతం లోన్లు తిరిగి చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. వేల కోట్లు కొల్లగొట్టే లలిత్ మోడీల కన్నా.. తెలంగాణ ఆడబిడ్డలు నయం అని బ్యాంకులు భావిస్తున్నాయని సెటైర్లు వేశారు.

### వైజాగ్ టూ కరేబియన్.. పైరసీతో వందల కోట్లు.. విచారణలో బయటపడ్డ సంచలనాలు?

### ఇప్ప పువ్వు లడ్డూలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయికి

కోట్ల వ్యాపారాలను మహిళా సంఘాలు ఇచ్చేందుకు మా ప్రభుత్వ నిర్ణయం తీసుకుందన్నారు. పెట్రోల్ బంకుల ఏర్పాటుతో ప్రారంభమైన మహిళా సంఘాల ప్రయాణం.. ఇప్పుడు సోలార్ ప్లాంట్ల, రైస్ మిల్లు




లు, గోదాములు నిర్వహించే స్థాయికి ఎదిగాయని వివరించారు. ఆదిలాబాద్‌లో ఆదివాసి బిడ్డలు తయారు చేసిన ఇప్ప పువ్వు లడ్డూలు ఇప్పుడు అంతర్జాతీయ స్థాయికి ఎదిగాయన్నారు. ఇప్ప పువ్వు లో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయని, అందుకే మూలుగులో ఇప్ప చెట్లు పెంచుతున్నామని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

చట్టబద్ధమైన యాప్ అని తెలుసుకున్న తర్వాతే ప్రచారం చేశా : నటుడు రానా

### ఆడబిడ్డలం మేము.. అణగదొక్కాలని చూస్తే ఆదిశక్తులమవుతాం

హైటెక్ సిటీ లో గల ఇందిర మహిళా శక్తి బజార్ తరహాలో మరిన్ని బజార్‌లు హైదరాబాద్ నల్లుమూలల ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామీణ మహిళల ఉత్పత్తులకు అంతర్జాతీయ స్థాయిలో పట్టం కడుతున్నామన్నారు. లోకల్ ప్రోడక్స్‌కు గ్లోబల్ ప్రాముఖ్యతను కల్పిస్తున్నామని, మన ప్రొడక్టులకు మరింత ప్రమోషన్ కల్పిస్తామన్నారు. స్వయం సహాయక సంఘాలతోనే మహిళలకు గుర్తింపు.. ఆడ బిడ్డలం మేము.. అందర్నీ ఆదరిస్తాం.. అణగదొక్కాలని చూస్తే ఆదిశక్తులమవుతాము.. అని మంత్రి సీతక్క కీలక వ్యాఖ్యలు చేశారు.

# రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని కొత్లాపూర్ నుండి మర్పల్లి అరకు రోడ్డు గుంతలు పడి ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారనే ఆలోచనతో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లూరి సురేష్ సమక్షంలో గుంతలలో మట్టి పోశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వికారాబాద్ ఎమ్మెల్యే, శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆశీస్సులతో త్వరలో రోడ్డు నిర్మాణ పనులు చేపడతామని అన్నారు. తాత్కాలికంగా ప్రజలకు ఇబ్బందులు కలవద్దనే సదుద్దేశంతో గుంతలు పడిన స్థలాలలో మట్టిని వేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్నే సంగమేశ్వర్ ముదిరాజ్,రాయిరెడ్డి, బాలయ్య, కృష్ణ, హనుమంత్ రెడ్డి,మోహన్ ,మైపాల్, శ్రీకాంత్, గోపాల్, రాకేష్, శ్రీకాంత్ రెడ్డి, మహేష్, సిరాజ్, విక్రం రెడ్డి, నాగేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన తండాలో మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించిన ఆపద్బాంధవుడు!

## తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త.!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలోని భీమ్లా తండా గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండా లో కేతావత్ శంకర్ అనారోగ్యంతో మృతి చెందారు,మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కృష్ణారావు ద్వారా విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, సురేందర్ రెడ్డి, మంజ తార్య, మాంజ్యా, తార్య బాలునాయక్, జెల్ సింగ్, నర్సింగ్, గేమ్సింగ్ మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శివంపేటలో శిథిల బురుజు..

## తొలగిస్తే మేలు అంటున్న గ్రామ ప్రజలు!!



**అక్షర విజేత, శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో మండల అభివృద్ధి కార్యాలయం వెనకాల, శ్రీ భగలాముఖి శక్తిపీఠం దేవాలయం మరియు శ్రీ కోదండ రామస్వామి దేవాలయం, మరియు ఉమామహేశ్వర స్వామి దేవాలయం నకు వెళ్లే దారిలో చితలావస్థలో బురుజు ఉండడంతో ఎప్పుడు కూలిపోతుందో అన్న కాలనీవాసులు మరియు గ్రామస్తులు దేవాలయానికి వెళ్లే భక్తులు ఆందోళన చెందుతున్నారు. గత రెండు నెలల కింద భారీ వర్షాలతో బురుజు సగం కూలిపోయింది. మరో సగం ఎప్పుడు కూలిపోతుందో తెలియడం లేదు. బురుజు రాళ్లు వదులుగా ఉండి ప్రమాదకరంగా ఉంది. ప్రస్తుతం బాటసారులు కాలనీవాసులు, మరియు దేవాలయాలకు వచ్చే భక్తులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని నడుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఏ ప్రమాదం జరగకముందే బురుజు శిథిలాలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

# వికారాబాద్ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు స్వపరిపాలన దినోత్సవాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ ప్రత్యేక రోజున, విద్యార్థినులే అధ్యాపకులు గా ప్రధానోపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టి, పాఠశాల నిర్వహణ బోధన కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న పదవ తరగతి విద్యార్థినులు టీచర్లుగా మారి, జూనియర్ విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల పాఠాలను బోధించారు. ఈ అనుభవం వారికి అధికార బాధ్యత, క్రమశిక్షణ, సమయపాలన గురించి అవగాహన కల్పించింది. విద్యార్థిని జాహ్నవి ప్రధానోపాధ్యాయురాలిగా వ్యవహరించి, పాఠశాలలోని అన్ని కార్యకలాపాలను పర్యవేక్షించగా ఉపాధ్యాయురాలుగా మామిండ్ల శివాని, కీర్తన, నవనీత, సిరి, దివ్య , ఇంద్రజ, కీర్తి, భార్గవి, భవ్య శ్రీ, మల్లేశ్వరి, ఇందు, అప్స , మాధవి, దీక్ష తదితర విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీశైలం మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం భవిష్యత్తులో విద్యార్థినులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దడానికి, నాయకత్వ లక్షణాలు పెంపొందించడానికి ఈ దినోత్సవం ఎంతగానో దోహదపడుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థినుల నైపుణ్యాన్ని అభినందించారు. ఉపాధ్యాయురాలుగా పాఠాలు బోధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు, విద్యార్థినులు కూడా తమకు లభించిన ఈ అద్భుతమైన అనుభవంపై సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# ఆకు పచ్చని సిగలో చీకటి దందా ...!

## మైనింగ్, ఇటుక బట్టీల వంటి చీకటి వ్యాపారాలకు కుదేలవుతున్న మెదక్ జిల్లా





**అక్షర విజేత, నర్సాపూర్ :** మెదక్ అంటేనే మెతుకు సీమ అనే పేరు మీద ఏర్పడింది. ఓవైపు మంజీరా హెూరు, మరోవైపు హల్ది వాగు పరవళ్ళు, కావాల్సినంత అటవీ సంపద తో ఉండే మెదక్ జిల్లా ప్రస్తుతం చీకటి దందాలకు కేరాఫ్ అడ్రస్ గా మారుతూ తన సహజ సంపదను కోల్పోతుంది. అధికారుల అలసత్వమో, స్థానిక రాజకీయ నాయకుల అండదండలు తెలియదు కానీ చీకటి వ్యాపారులకు మెదక్ జిల్లా కేంద్ర బిందువుగా మారిందని చెప్పొచ్చు. అక్రమ మైనింగ్ లు క్రషర్లు, అడ్డగోలు ఇటుక బట్టీలు, రాత్రిపూట యదేచ్చగా మట్టి వ్యాపారం ఇక్కడ మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగుతుంది. దీంతోపాటు అక్రమ ఇసుక రవాణా కూడా యదేచ్చగా సాగుతుండటం ఇక్కడి అధికారుల, స్థానిక నేతల వైఖరి స్పష్టం అవుతుందని పలువురు పర్యావరణ ప్రేమికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మైనింగ్లు యదేచ్చగా సాగుతున్నాయి. ఇక అక్రమంగా ఇటుక బట్టిల వ్యాపారం అయితేఅడ్డగోలుగాకొనసాగుతుంది. దీంతోపాటు మట్టి, ఇసుక వ్యాపారం యదేచ్చగా సాగుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. ఒకప్పుడు మెదక్ జిల్లా అంటేనే పర్యావరణానికి, ఎంతో అందమైన పకృతిరమణీయతకు పెట్టింది పేరుగా ఉండేదని పలువురు పర్యావరణ ప్రేమికులు ఇప్పటికీ గుర్తు చేసుకుంటారు. అలాంటి మెదక్ జిల్లా ప్రస్తుతం ఇలా చీకటి దందాలకు నిలయంగా మారి మెదక్ జిల్లా విలవిలలాడుతుందని చెప్పొచ్చు. జియోగ్రాఫికల్ గా చూసినా ఇక్కడి రాయి అత్యంత పురాతనమైనది కావడం వల్ల గట్టితనం ఉండడంతో అక్రమ మైనింగ్ లకు పంట పండినట్లు అయింది. మంజీర నది, హల్ది వాగులతో పాటు జిల్లాలో వాగులు చెప్పుకోదగ్గ ఉండటంతో ఇసుక వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఇక మట్టి దందా విషయానికొస్తే స్థానిక నేతల,అధికారులఅండదండలతోనే కేవలం రాత్రిపూట మాత్రమే టిప్పర్లు, ట్రాక్టర్ల లో యదేచ్చగా అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇక ఇటుక బట్టీల విషయానికి వస్తే వ్యవసాయానికి అనుగుణంగా ఉన్న సాగు భూములను సైతం ఇటుక బట్టిలుగా మార్చి సొమ్ము చేసుకుంటున్నారు. ఇలాంటి చీకటి వ్యాపారాలు జిల్లాలో కొనసాగుతుండడంతో స్థానికులు కొల్చారం, కౌడిపల్లి, నర్సాపూర్ లాంటి ప్రాంతాల నుండి సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల, అన్నారం, బొల్లారం వంటిపారిశ్రామికవాడలకు దినసరి కూలీలుగా వెళ్తున్నారు. ఇకనైనాసంబంధితఉన్నతాధికారులు దృష్టి సారించి పర్యావరణానికి, సమృద్ధి కరమైన పంటలకు కేరాఫ్ అడ్రస్ గా ఉండే మెదక్ జిల్లాను ఈ చీకటి దందాల నుండి కాపాడాలని స్థానికులు, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ వారికి తగిన గుర్తింపు







## శాసన సభాపతిని మర్యాదపూర్వకంగా కలిసిన మార్కెట్ కమిటీ నూతన పాలకమండలి

## మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా నియమించినందుకు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ధన్యవాదాలు

## మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ పిలారం మల్లేశం

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా, వైస్ చైర్మన్ గా నియమించినందుకు గాను తెలంగాణ శాసనసభ సభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం. ప్రసాద్ కుమార్ ని వికారాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ ముదిరాజ్, వైస్ చైర్మన్ పి మల్లేశం శనివారం కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ కష్టపడ్డ కార్యకర్తలను గుర్తిస్తుందని ప్రసాద్ కుమార్ లాంటి గొప్ప మనసున్న నాయకులు చాలా అరుదుగా ఉంటారని తన కష్టాన్ని గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్ చేయడం చాలా సంతోషంగా ఉందని ఈ పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్క నాయకుడికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. తనకి ఇచ్చిన బాధ్యతను పదవికి వాణ్ణె తెచ్చేలా ముందుకు సాగుతానని మార్కెట్ అభివృద్ధికీ కృషి చేస్తానని రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తానని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్ధ. సుధాకర్ రెడ్డి ,చామల. రఘుపతి రెడ్డి, ఆర్టిఏ మెంబెర్ జాఫర్, కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ శివయ్య, కర్ణాకర్ రెడ్డి, ప్రవీణ్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రామకోటి సంస్థ ఆధ్వర్యంలో సాధన శూరులకు సన్మానం

## సాధనా శూరుల ఇంద్రజాలంను మించిన వారు లేరు

## నిరంతర సాధనే సాధన శూరుల విజయం

## భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు



**అక్షర విజేత గజ్వేల్ :** సాధనా శూరుల అద్భుత ఇంద్రజాల కళా ప్రదర్శన పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇలాంటి కళ అమోఘమని గుర్తించి సన్మానించింది సిద్దిపేట జిల్లా గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ. గాడిపల్లి భాస్కర్ వ్యవసాయ క్షేత్రంలో జరిగిన ఈ ఇంద్రజాల ప్రదర్శన. 8 మంది సాధన శూరుల కళాకారులను ఘనంగా సన్మానించి సీతారాముల చిత్ర పఠాలను అందజేశారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శూరత్వం అంటే కేవలం కండబలమే కాదు పాండిత్యం కలవారిని సూరి అని గౌరవిస్తారన్నారు.చదువు సంధ్యలు తక్కువైనా అపారమైన సాధన వలన సూరులైన వారు కొందరున్నారు.వారే సాధనా శూరులుగా పిలుస్తున్నామన్నారు. సాధన శూరులు వీరి ప్రదర్శనలు మంత్ర తంత్ర మాయ ఇంద్రజాల వంటి అద్భుతమైన విజ్ఞానం మాయా కళలతో ప్రజలను విస్మయానికి గురి చేస్తాయన్నారు. వీరి ప్రదర్శన నిరంతర సాధనా శ్రద్ధ ఎంతో అవసరం అన్నారు.గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ సాధన శూరుల కళా ప్రదర్శన అద్భుతం అని కొనియాడారు. ప్రతి కళా కారుణ్ణి ప్రోత్సాహించి సన్మానిస్తున్న రామకోటి సంస్థ లక్ష్యం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బొల్లిబోతుల దేవదాసు,ఉపాధ్యక్షులు కోట కిషోర్,ప్రధాన కార్యదర్శి గాడిపల్లి ఎల్లం రాజు,కోశాధికారి దేవసాని హనుమాన్ దాస్,సహాయ కార్యదర్శి పాశికంటి శ్రీనివాస్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు గాడిపల్లి అనూప్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ యువజన అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్, జిల్లా ప్రచార కార్యదర్శి గాడిపల్లి బలరాం తలకొక్కుల మధుసూదన్,హనుమాన్ల నాగరాజు,దేవసాని వాసుదేవు, సబ్బని చంద్రమౌళి,గుండు మల్లేశం,సాయి మహేష్,బత్తిని నరేష్,దావత్ సతీష్,కుల బాంధవులందరూ పాల్గొన్నారు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి, మోమిన్ పెట్ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులి గారి బాబు





**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** జూబ్లీహిల్స్ నియోజవర్గం ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నవీన్ యాదవ్ గెలుపు పట్ల జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వేమారెడ్డి మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు హర్షం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వేమారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు వేర్వేరు ప్రకటనలో మాట్లాడుతూ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నవీన్ యాదవ్ పైన సోషల్ మీడియా వేదిక గా అనేక దుష్ప్రచారాలు చేసిన కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి నవీన్ యాదవ్ ను 25 వేల మెజారిటీతో గెలిపించడం ఆనంద దాయకమని అన్నారు. ఉప ఎన్నికల్లో పాల్గొని కాంగ్రెస్ పార్టీ విజయానికి దోహద పడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, సహచర మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, వివేక్, తుమ్మల నాగేశ్వరరావు, కవులు, కళాకారులు, మేధావులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాబోయే 10 ఏండ్ల వరకు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని అశాభావం వ్యక్తం చేశారు.

# బాచుపల్లిలో ఘనంగా పెన్షనర్ల మహాసభ నిర్వహణ



**అక్షర విజేత, దుండిగల్ :-** తెలంగాణా ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ బాచుపల్లి మండల మహాసభ ప్రగతినగర్ సుందరయ్య భవనం హాలులో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సమావేశానికి జి. వెంకటరాజం అధ్యక్షత వహించారు. మహాసభకు సుమారు 50 మంది పెన్షనర్లు పాల్గొని. మహాసభలో రాష్ట్ర అధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ"పెన్షన్ పెరుగుదల కోసం మరింత చురుకైన పోరాటం అవసరం. సంఘాన్ని బలోపేతం చేయడానికి సభ్యత్వం విస్తరణ చాలా ముఖ్యం. ఐక్యంగా కదిలితేనే సమస్యలు పరిష్కారం పొందుతాయి" అని పిలుపునిచ్చారు.జిల్లా నాయకులంతా తమ అభిప్రాయాలు వ్యక్తపరిచి పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.బాచుపల్లి మండల నూతన కమిటీ ఎన్నికలు మహాసభ అనంతరం 15 మంది సభ్యులతో కొత్త కమిటీని ఎన్నుకున్నారు. కొత్త కమిటీ వివరాలు ఇలా ఉన్నాయి అధ్యక్షులు జి. వెంకటరాజం ప్రధాన కార్యదర్శి: అక్బర్ అలీ ఖాన్ కోశాధికారి: ఎన్. కృష్ణయ్య మొత్తం మీద, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి ఐక్యతే మార్గమని నేతలు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు. కొత్తగా ఏర్పడిన మండల కమిటీ పటిష్టంగా పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు పి. నారాయణరెడ్డి, జిల్లా అధ్యక్షులు చెన్న కేశవులు, ఉపాధ్యక్షులు విజయకుమార్, ప్రధాన కార్యదర్శి బాలగంగాధరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కె. శంకరరావు తదితరులు

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బెల్ట్ లు, బ్యాడ్జిలు పంపిణీ



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** యాచారం మండలం నక్కర్త - మేడిపల్లి ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల ద్వారా నిధులు సేకరించి విద్యార్థులకు బెల్టులు, బ్యాడ్జ్, పంపిణీ చేశారు. ప్రధాన ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ, ఉపాధ్యాలు శ్రీకాంత్, గిరిజారాణి, పి.ఆర్.జి ఫౌండేషన్ అధ్యక్షులు రవీందర్ గుప్త ద్వారా నిధులు సేకరించి విద్యార్థులకు బెల్టులు, బ్యాచ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు పి.ఆర్.జి ఫౌండేషన్ అధ్యక్షులు ప్రొద్దుటూరి రవీందర్ గుప్తా, పూర్వా విద్యార్థి బన్నె శ్రీశైలం ఉన్నారు.

# గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ స్వర్ణోత్సవాల







**అక్షర విజేత ఖమ్మం:-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచంలోనే గాంధీజీ ఎత్తైన విగ్రహం ఏర్పాటు లో చేస్తున్నకార్యక్రమానికి సంఘీభావంగా ఒక్క అడుగు గాంధీ విగ్రహాలను రాష్ట్రామంతటా సేకరించి హైదరాబాద్ నగరంలో లక్ష విగ్రహాల ప్రదర్శన చేసి ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలకు అలాగే విద్యాసంస్థలలో, లైబ్రరీలకు, పోలీస్ స్టేషన్లో పబ్లిక్ స్థలంలో వారి వారి కార్యాలయంలో టేబుల్ పైన విగ్రహం పెట్టుకునే విధంగా కార్యక్రమం చేస్తున్న తరుణంలో గాంధీ సిద్ధాంతాలను ప్రజలలోకి తీసుకువెళ్లాలని ఆఖంక్షాతో మొదటి ప్రోగ్రామ్ గా ఖమ్మం టౌన్ లో భక్త రామదాస్ కాలక్షేత్రం హాల్లో 1200 విగ్రహాలు అలాగే 150 చరకాలతో ప్రదర్శన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వివిధ స్కూల్స్ స్టూడెంట్స్ గాంధీ స్ఫూర్తికి అనుబంధంగా ఆటలు, పాటలు దేశభక్తి నృత్యాలు చేయడం జరిగింది, అలాగే వ్యాస రచన పోటీలు కూడా నిర్వహించడం జరిగింది తదుపరి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అలాగే ఉత్తమ ప్రతిభ వారికి షిలీడ్స్ ఇవ్వడం జరిగింది ఇట్టి కార్యక్రమంకు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ్ సహాయం రఘురామ్ రెడ్డి అలాగే తుమ్మల యుగేందర్ , కమీషనర్ ఆఫ్ పోలీస్ అలాగే ఎంపీ మాట్లాడుతూ స్టూడెంట్స్ కి గాంధీ సిద్ధాంతలను గుర్తు చేస్తూ పిల్లలు ఆ బాటలో నడవాలని కోరారు అలాగే డాక్టర్ ప్రకృతి వైద్యులు రాంచంద్ర గారు గాంధీ ఆశ్రమాల గురుంచి చెప్పారు కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు విజయాబాయ్ కూడా వారి సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమానికి గాంధీగ్లోబల్ ఫ్యామిలీ మరియు గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ సంస్థల చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి , వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి , కన్వీనర్ గాంధారి ప్రభాకర్ , వైస్ ప్రెసిడెంట్ నీరుడు దయాకర్ రెడ్డి , స్టేట్ ఆర్గనైజషన్ సెక్రటరీ మెరుగు మధు , సుభాష్ చంద్ర బోస్ గూడూరు మదన్ మోహన్ పాల్గొని వారి వారి సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమాని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ రాష్ట్ర యూత్ అధ్యక్షులు కాలసాని సంజయ్ రెడ్డి , మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవళిక , అలాగే యూత్ టీం సంతోష్ రెడ్డి, హేమంత్,ఖలీల్, శ్రీకాంత్, రాజ్ కుమార్,, సతీష్ ఎడమడ్ల సంతోష్, శ్రావణి రెడ్డి, బొమ్మ అమర్, క్రాంతి, కాలసాని వర్షా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# అగ్రిమెంట్ లేకుండా మొక్కజొన్న వేసుకోవద్దు.. ధనసరి పుల్లయ్య




**అక్షర విజేత ఎర్రుపాలెంః** యాసంగిసీజన్ కి గాను విత్తన మొక్కజొన్న పంట వేసి రైతులకి సీడ్స్ ఏజెంట్స్ దగ్గర తీసుకోవాల్సిన పలు జాగ్రత్తల గురించి జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య రైతులకు వివరించారు. శనివారం మండల కేంద్రంలోనీ మొక్కజొన్న కల్లాల దగ్గరికి వెళ్లి పరిశీలించి రైతులకు కొన్ని సూచనలు చేశారు. ఏజెంట్ తప్పకుండా లోకల్ వార బయటవారా ఎక్కడ ఉంటారో తెలుసుకోవాలని, లోకల్ వారైతే వారి ఇంటి అడ్రస్ సులభంగా తెలుస్తుందని తెలిపారు. విత్తనాలు వేసేటప్పుడు మీ కంపెనీ సిబ్బంది దగ్గరుండి విత్తనాలను వేయించాలని వారానికి ఒకసారి రైతు పొలం దగ్గరకు వెళ్లి సలహాలు సూచనలు ఇవ్వాలని అదేవిధంగా పొలంలో ఏమైనా సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి అంటే రైతుకి వెంటనే వివరించాలని చెప్పారు, విత్తన మొక్కజొన్న వేసే రైతులు తప్పకుండా ముదు జింకు ఎకరాకు 20 కేజీలు వేసుకోమని చెప్పాలన్నారు. విత్తన మొక్కజొన్నకు ఎక్కువ ఎరువులు వేస్తారు.జింకు లోపం ఉంటే వేసిన ఎరువులు సగం వృధా అవుతాయి కనుక మన పిఏసిఎస్ సొసైటీలో జింకు అందుబాటులో ఉంటుంది కనుక సద్వినియోగం చేసుకోవాలన్నారు. డి టా కాలింగ్ సమయానికి వేయించాలని లేకపోతే దిగుబడి సగానికి సగం తగ్గి రైతులు నష్టపోతారన్నారు. రైతులకు ఇచ్చే కలుపు మందులు,పురుగు మందులు తప్పకుండా లోకల్ ఉన్న పురుగుమందుల షాపులు వద్ద మాత్రమే తీసుకోవాలని లేదా మీరే పురుగు మందుల లైసెన్స్ తీసుకొని రైతులకు ఇవ్వవచ్చన్నారు.రైతు నుండి మీరు అగ్రిమెంట్ ఎలా తీసుకుంటున్నారో అలాగే రైతుకు కూడా తప్పకుండా అగ్రిమెంట్ ఇవ్వాలని చెప్పారు. వ్యవసాయ పట్టభద్రులను నియమించుకొని రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇవ్వాలన్నారు. రైతులు పంట కోత తరువాత ఎంత దిగుబడి వచ్చినది అన్న రసీదు ఇచ్చిన 10 రోజులలోపు రైతు ఖాతాలోకి డబ్బులు జమ చేయాలన్నారు. ఏజెంట్స్ రైతుకు నష్టం జరిగే పని ఏమి చేసినా చట్టపరంగా వారి మీద చర్యలు ఉంటాయని హెచ్చరించారు. పైన చెప్పిన విధంగా ఎవరు ఏజెంట్స్ చేస్తారో వారి విత్తనాలు వేసుకోవాలని తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి సాయి శివ రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఉప్పునీడు తాగి అనారోగ్యం కొని తెచ్చుకుంటున్న కేసిరెడ్డిపల్లి వాసులు

**మూగజీవాల సైతం తాగారా నీరు తాగి వ్యాధులు బారిన పడుతున్న కేసు రెడ్డి గ్రామ ప్రజలు**

**గత్యంతరం లేక ఫ్లోరైడ్ నీరు తాగుతున్న గర్భిణీ స్త్రీలు**


**మిషన్ భగీరథ పైప్ లైన్ మరమ్మత్తులు చేసే వరకు వాటర్ ట్యాంకుల ద్వారా త్రాగునీరు అందించాలి**

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు డిమాండ్**




**అక్షర విజేత ఎర్రుపాలెం :** తాగునీటి సమస్యతోఅనారోగ్యం పాలవుతున్న కేసిరెడ్డిపల్లి గ్రామ ప్రజల కష్టాలు తీర్చే నాథుడే లేడా అని వేడుకుంటున్న గ్రామస్తులు. ఎర్రుపాలెం మండల ఆంధ్ర సరిహద్దు ప్రాంతమైన కుగ్రామం కేశిరెడ్డి పల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి సర్వే నిర్వహించడంతో పలు ఆందోళనకరమైన సమస్యలు వెలుగు చూశాయి. ప్రజలనుంచి పలు సమస్యలు తెలుసుకున్న సిపిఎం పార్టీ నాయకులు ఆశ్చర్యానికి గురయ్యారు .సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు మాట్లాడుతూ గత ఏడాది కాలంగా మండల పరిధిలోని ఇనగాలి,రాజుల దేవరపాడు కట్టలేరు మధ్య మిషన్ భగిరథ పైప్లైన్ జాయింట్ ఊడి నీటి కష్టాలతో మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్న మరమ్మత్తులు చేయకుండా తాత్సారం చేస్తున్నారని దానివల్ల కేసిరెడ్డిపల్లి, కాచవరం, కొత్తపాలెం, కొత్త గోపవరం, రామాపురం,రేమిడిచర్ల, ఎర్రుపాలెం గ్రామ ప్రజలు త్రాగునీటి కష్టాలతో అల్లాడుతున్న అధికారులు పట్టించుకునే దుస్థితి లేదని ఆవేదన చెందారు. తక్షణ చర్యలో భాగంగా మండల ఉన్నతాధికారులు మిషన్ భగీరథ సంబంధించిన యంత్రాంగం మొత్తం నీటి సమస్యపై సమగ్ర సమావేశం ఏర్పాటు చేసి గ్రామాలను సందర్శించి నీటి సమస్య లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కొన్ని గ్రామల ప్రజలు త్రాగు నీరు లేక నాలుగైదు కిలోమీటర్లు వెళ్లి వ్యవసాయబోర్లు వద్ద క్యానులతో తెచ్చుకునే దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయని,ఇదే అదునుగా కొందరు త్రాగునీరు వ్యాపారస్తులు ఇష్టానుసారంగా డబ్బులు గుంజుతున్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు. మరి ముఖ్యంగా కేశిరెడ్డిపల్లి గ్రామవాసులు దుస్థితి మరీ దారుణంగా ఉందని మూగ జీవాలు సైతం తాగటానికి నోచుకోని ఉప్పునీరు, క్లోరైడ్ నీరు తాగి గర్భిణీలు,చిన్నపిల్లలు కీళ్ల నొప్పులతో ఆరోగ్యాలు క్షీణించడం వలన తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు.యుద్ధ ప్రాతిపదికన అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపులు మరమ్మత్తులు చేసి తాగునీటి కష్టాలను తక్షణం తీర్చాలని అప్పటివరకు వరకు వాటర్ ట్యాంకుల ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించాలని డిమాండ్ చేశారు.త్వరగా తిన చర్యలు చేపట్టకపోతే ప్రజలను సమీకరించి ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు దూదిగం బసవయ్య, నాగులవంచ వెంకట్రామయ్య, దివ్వెల వీరాంజనేయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# కమ్మ వనసమారాధనకు భారీ ఏర్పాట్లు



**అక్షర విజేత ఖమ్మం:-** ఖమ్మంలో ఆదివారం జరగనున్న కార్తీక మాస కమ్మ వనసమారాధనకు భారీ ఎత్తున ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈసారి కార్యక్రమం మరింత ఘనంగా, సమగ్రంగా నిర్వహించేందుకు కమ్మ మహాజన సంఘం ప్రత్యేక ప్రణాళికతో ముందుకొచ్చింది. వేదిక చుట్టుప్రక్కల 16 ఎకరాల్లో పూజా స్థలం, శివాలయం, సభావేదిక, సాంస్కృతిక కార్యక్రమాల వేదికలు, భోజనశాలలు, ఎన్టీఆర్ ఫోటో గ్యాలరీ, పిల్లలు%-%మహిళల కోసం ప్రత్యేక పోటీ ప్రాంగణాలు, కబడ్డీతో సహా పలు క్రీడల కోసం ప్రత్యేక మైదానాలు సిద్ధం చేశారు. వాహనాల రద్దీ దృష్ట్యా 45 ఎకరాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేశారు. వైరా రోడ్ నుంచి వచ్చే వాహనాలకు గొల్లగూడెం%-%కొత్తగూడెం రోడ్ ద్వారా ప్రత్యేక ఎంట్రీ మార్గం కల్పించారు. తోట ఎదురుగా కుడి వైపు పార్క్ చేసిన వాహనాలకు అశ్విని (ఆదిత్య) నర్సింగ్ స్కూల్ వెనుక నుంచి ఆర్టీసీ కాలనీ, మధురానగర్%-%1 మీదుగా గొల్లగూడెం రోడ్‌కు ఎగ్జిట్ మార్గం ఏర్పాటు చేశారు. తోట ఎడమవైపు పార్కింగ్ చేసిన వాహనాలు బృందావనం వెంచర్%-%ఎడ్గా వైపు నుంచి గొల్లగూడెం రోడ్‌కు వెళ్లేలా మార్గాలు ఏర్పాటు చేశారు. త్రీటౌన్, వన్‌టౌన్ ప్రాంతాలనుంచి వచ్చే వాహనాలకు అల్లిపురం రోడ్, చిన్న తోట ప్రాంతాల్లో ప్రత్యేక పార్కింగ్ కల్పించారు. ఈ వనసమారాధనలో భక్తి కార్యక్రమాలు, దేవతారాధనలు, పిల్లల గేమ్స్, మహిళల పోటీలు, వంటల పోటీలు, ఫ్యాన్సీ డ్రస్, సాంస్కృతిక ప్రదర్శనలు, తెలుగు సంప్రదాయ కళలను ప్రతిబింబించే వినోద కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. అదనంగా, సినీ కళాకారుల సంగీత విభావరి, కబడ్డీతో సహా పలు క్రీడా పోటీలు కూడా నిర్వహించనున్నారు. సమాజంలో ఏకతా భావం, బంధుత్వం, పరస్పర అవగాహన పెంపొందించే వేదికగా కమ్మ వనసమారాధన రూపుదిద్దుకుంటోంది. కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో సభ్యులు, యువత, మహిళలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ మహోత్సవానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, మేయర్ పునుకుల్ల నీరజ, వివిధ సంస్థల చైర్మన్లు, జిల్లా నాయకులు తదితరులు హాజరుకానున్నారు. కార్తీకమాస ఆధ్యాత్మికత, తెలుగు సంస్కృతి సారాన్ని ప్రతిబింబించేలా ఈ వనసమారాధన ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించేందుకు సంఘం ఏర్పాట్లు పూర్తి చేసింది.

# సంగోజు లక్ష్మయ్య కుటుంబానికి అండగా భూక్యా సురేష్ నాయక్





**అక్షర విజేత ఖమ్మం:-** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లో గల బారుగూడెం 18 వ వార్డు కి చెందిన సంగోజు లక్ష్మయ్య ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించారు.అట్టి విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టి కి తీసుకు రాగ ,వారు వారి స్వగృహానికి వెళ్లి వివరాలు తెలుసుకోగా, ఆ కుటుంబం లో అందరిని కోల్పోయి మిగిలిన లక్ష్మయ్య కోడలు సంగోజు విజయా మాత్రమే, ఇద్దరు పిల్లలు తో వుంది. అందరిని కోల్పోయిన మహిళకి తన కుటుంబానికి మనో ధైర్యం చెప్పి వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తన వంతు సహాయంగా 5000/- రూపాయలు మరియు బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మాజి సర్పంచ్ పల్లెర్ల. పాండు,స్థానిక కాంగ్రెస్ నాయకులు ఎన్నబోయిన. నాగరాజు,లింగయ్య, శేష్ రెడ్డి,సుంకర రమేష్, భద్ర చారి మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 19వ డివిజన్లో మంత్రి తుమ్మల పుట్టినరోజు కార్యక్రమాలు



**అక్షర విజేత ఖమ్మం:-** వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పుట్టినరోజు సందర్భంగా 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారాయణ డివిజన్లో కేక్ కటింగ్ చేయడం జరిగినది. ఆ భగవంతుని ఆశీర్వాదాల తో తుమ్మల నాగేశ్వరరావు ఎల్లవేళలా చల్లగా ఉండాలని డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, జవాన్ నాగరాజు, పాషా, నాగ దుర్గ, గోపాల్, గణేష్, శ్యామ్, లక్కీ, సాయి, రాధా క్రిష్ణ, రామ చారి, నర్సిరెడ్డి, భాస్కర్, బాల, శివరాం, శ్యామల, రాజు, వరికోటి భాస్కర్, విజయలక్ష్మి, కన్నెబోయిన ముత్తయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవనంలోకి రాయికల్ పురపాలక సంఘం





**అక్షరవిజేత, రాయికల్:** రాయికల్ పురపాలక సంఘంకార్యకలాపాలు సోమవారం నుండి (17నవంబర్ 2025) నూతన భవన కార్యాలయంలో యధావిధిగా నిర్వహిస్తామని రాయికల్ పురపాలక సంఘం కమిషనర్ టి. మనోహర్ గౌడ్ అన్నారు. రాయికల్ పురపాలక సంఘం నూతన భవన నిర్మాణం పూర్తి చేసుకొని జగిత్యాల రోడ్డులో అద్దె భవనంలో ఉన్న కార్యాలయమును తరలించుటకు శనివారం రోజున (15నవంబర్ 2025)శుభ ముహూర్తాన ప్రత్యేకపూజలునిర్వహించుకొని కార్యాలయమునుతరలించామని, రాయికల్ పట్టణ ప్రజలు పురపాలక సంఘం కార్యకలాపాలు సోమవారం నుండి పూర్తిస్థాయిలో నిర్వహిస్తూ ప్రజలకు సేవలు అందిస్తామని కమిషనర్ టి. మనోహర్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాయికల్ పట్టణ ప్రజలు, నాయకులు,మాజీ చైర్మన్,వార్డ్ కౌన్సిలర్లు,మున్సిపల్ మేనేజర్ బి. వెంకటి, కార్యాలయ సిబ్బంది మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాపార ఆలోచన లేకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలి

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.**



**అక్షర విజేత, ఇబ్రహీంపట్నం :-** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని రాగన్నగూడ పరిధిలో నూతనంగా నెలకొల్పిన ఏ.వి.ఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను శనివారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నం ప్రజలతో పాటు వివిధ జిల్లాల నుండి వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, ముత్యాల రాజశేఖర్ రెడ్డి, హాస్పటల్ నిర్వాహకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కరుణ నివాస్ వృద్ధులకు నవ శకం సభ్యులు దుప్పట్లు పంపిణీ



**అక్షర విజేత ఎర్రుపాలెం :** ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతుల మిన్న అన్న నానుడితో నవశకం ఆశ్చర్యం లో అ భాగ్యవృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. మండల కేంద్రమైన కరుణ నివాస్ వృద్ధాశ్రమంలో శనివారం నవశకం వ్యవస్థాపక అధ్యక్షులు మేకల రమేష్ వారి మిత్రబృందంతో కలసి అభాగ్య అనాథ వృద్ధులకు చలికాలాన్ని దృష్టిలో పెట్టుకొని చలి దుప్పట్లను అందజేసి తమ తాతృత్వాన్ని చాటుకున్నారు. సేవా గుణంతో ప్రతి ఒక్కరు ముందుకొచ్చి అనాథ వృద్ధాశ్రమంలో దిక్కు మొక్కు లేని వారిని ఆదుకొని మానవత్వం చాటుకోవాలని ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్నని రమేష్ పేర్కొన్నారు. సేవాగుణంతో ముందుకొచ్చి వృద్ధులకు తమతోచిన సహాయం అందజేసిన నవశకం సభ్యులకు వృద్ధాశ్రమం సిస్టర్ దైవాశీస్సులు మెండుగా ఉండాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో నవశకం ఎర్రుపాలెం మండలం ఇంచార్జి మారాభక్తుల మోహన్రావు, ప్రధాన కార్యదర్శి సగ్గుర్తి వెంకటేష్,ఉపాధ్యక్షులు కొర్లపాటి వెంకటేశ్వరరావు, కార్యనిర్వాహణ అధ్యక్షులు దేవరకొండ సుధాకర్, కోశాధికారి అక్కుల రావు, ట్రెజరర్ కూరపాటి రాజేష్, సలహాదారుడు బలుగూరి వెంకయ్య ,మరియు ఆశ్రమ సిబ్బంది పాల్గొన్నారు

# రెవెన్యూ శాఖ ఇంటింటి సర్వే గ్రామ సభలో తప్పులు-ఒప్పులు సరిదిద్దిన అధికారులు





**అక్షర విజేత,ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రం లోని దెగమా ముంపు గ్రామం, ముంపు ప్రభావిత దెగమా గ్రామంలో పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా రెవెన్యూ శాఖ అధికారులు ఈరోజు ఇంటింటి సర్వే నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని పరిశీలించి, పునర్వాసానికి సంబంధించిన వివరాలను సేకరించారు. అనంతరం గ్రామ సభను నిర్వహించి, సర్వే వివరాలను ప్రజలకు చదివి వినిపించారు. గ్రామ సభలో ఇళ్ల వివరాల్లో ఉన్న తప్పులు%-%ఒప్పులు ప్రజల ముందుంచి, అవసరమైన సవరణలపై ప్రజల అభిప్రాయాలను అధికారులు స్వీకరించారు. కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం ఈ కార్యక్రమాన్ని పునర్వస కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధ్యక్షుడు ఉయిక సుదర్శన్, ప్రధాన కార్యదర్శి పాముల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు బొంగురాల లక్ష్మణ్, కమిటీ సభ్యులు మొత్తం సర్వే పనులను పర్యవేక్షించారు. అధికారుల పాల్గొన్నారు సర్వే కార్యక్రమంలో ఆర్. ఐ మహేందర్, జి . పి.ఓ అనసూయ, కార్బరి కనిందే గంగాధర్, కమిటీ సభ్యులు, సురేష్, క్రిష్టయ్య, అనిల్ అలాగే గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామస్థుల స్పందన, సర్వే వివరాలను గ్రామ సభలో స్పష్టంగా ప్రకటించడంతో గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. తప్పులు ఉన్న చోట వెంటనే సరిచేయాలని అధికారులు హామీ ఇచ్చారు.

# బోధపురంలో ఘనంగా భగవాన్ బీర్సా ముండా. జయంతి.వేడుకలు



**అక్షర విజేత. వెంకటాపురం. నుగురు** ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని బోధపురం గ్రామంలో బీర్సా ముండా 150 జయంతి వేడుకలు గ్రామ పెద్దలు యువకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకను ఉద్దేశించి కంతి శేషారావు.మాట్లాడుతూ ఆనాడు ఆదివాసీల హక్కుల కోసం బ్రిటిష్ పరిపాలన వ్యతిరేకించి పోరాటం చేసినటువంటి బీర్సా ముండా అడుగుజాడల్లో ప్రతి ఆదివాసి బిడ్డ పోరాటపటిమని అందిపుచ్చుకోవాలని తమ హక్కుల కోసం నిరంతరం పోరాటం సాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంతి. చందర్రావు. పోడెం సత్తిబాబు. పొడెం నవజీవన్. సోడి సారయ్య. చింత సమ్మయ్య. కంతి. నేత్రానందు. తెల్లం ఆనంద్. లంగారి వెంకటేశ్వర్లు. పంచాయతీ సెక్రెటరీ. తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండగా శ్రీ గణేష్ ఫౌండేషన్ ఎస్ జీ ఎఫ్ చైర్మెన్ ముకుల్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** దేశ భవిష్యత్తు నిర్మాణం పిల్లల చేతుల్లో ఉందని శ్రీ గణేష్ ఫౌండేషన్ చైర్మన్ ముకుల్ తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గం కారా?నాలోని గన్ రాక్ కాలనీలోని గన్‌రాక్ ఎన్‌క్లేవ్ హై స్కూల్ ఏర్పాటుచేసిన బాలల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించగా గెలుపొందిన విజేతలకు బహుమ తులను అందజేశారు. విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని శ్రీ గణేష్ ఫౌండేషన్ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమ సమన్వయకర్తలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జమీల్ భాయ్, శ్రీ గణేష్ ఫౌండేషన్ సభ్యుడు పవన్, ఖాజా, షేక్ దావూద్, బాబా భాయ్, వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సతీష్ రెడ్డి, కరస్పాండెంట్ అర్చన రెడ్డి, హెచ్.ఎం,దేవ కృపా వెస్లీ,ఇంచార్జ్‌లు సలోమి పాల్, మొహమ్మద్ అబూబకర్, టీచర్లు జబీన్, అన్నపూర్ణ, అన్నీ, దుర్గా దేవి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి.

# ప్రచురణార్థం జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ









## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:-** మానవ జీవనశైలిలో స్వల్ప మార్పులతో మధుమేహం నియంత్రణ సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లో ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మధుమేహం - ఆరోగ్యకరమైన జీవన శైలిపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

మధుమేహం సైలెంట్ కిల్లర్ లాంటిదని, దీని నుంచి చిన్న, చిన్న జాగ్రత్తలు పాటించి మనల్ని, మన సన్నిహితులను కాపాడుకోవచ్చని అన్నారు. షుగర్ ను నిర్లక్ష్యం చేస్తే గుండె సంబంధిత వ్యాధులు, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి తీవ్రమైన సమస్యలు వస్తాయని, షుగర్ శరీరంలో అన్ని అవయవాలను పాడు చేస్తుందని అన్నారు. ప్రతిరోజు కనీసం అరగంట సమయం నడకకు కేటాయించాలని కలెక్టర్ సూచించారు. షుగర్ నియంత్రణకు వైట్ రైస్ స్వీకరణ తగ్గించాలని, మన ఆహారంలో ఫ్రై ఐటెమ్స్ లేకుండా చూసుకోవాలని, మన పూర్వీకులు తినే రాగులు, జొన్నలు, చిరు ధాన్యాలు ఆహారంలో భాగం చేసుకోవాలని అన్నారు. చిన్నపిల్లల్లో కూడా మధుమేహం వస్తుందని, పిల్లలు ఎక్కువగా ఫోన్ వాడకుండా ఔట్ డోర్ గేమ్స్ ఎక్కువ ఆడాలని అన్నారు.దైనందిన జీవితంలో మనం చేసే స్వల్ప మార్పులతో మన ఆరోగ్యం బాగు పడుతుందని, భవిష్యత్తులో డయాలసిస్, గుండె సంబంధిత చికిత్సలు చేసుకోవాల్సిన అవసరం ఉండదని అన్నారు. ప్రజలు రెగ్యులర్ గా షుగర్, బీపి చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

**కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ రామారావు మాట్లాడుతూ**

మధుమేహం వ్యాధి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఖమ్మం జిల్లాలో 55 వేల 829 మంది షుగర్ పేషెంట్ లను గుర్తించి మందులు ప్రతి నెలా పంపిణీ చేస్తున్నామని అన్నారు.

**డిప్యూటీ డీఎంహెచ్ఓ చందు నాయక్ మాట్లాడుతూ** మధుమేహం వచ్చిన 100 మందిలో 50 మంది నిర్ధారణ కాకపోవడం, తగిన జాగ్రత్తలు మందులు వాడకపోవడం వల్ల తీవ్రంగాఆరోగ్యందెబ్బతింటున్నారని అన్నారు. మన ఆహార అలవాట్లు మార్చుకొని షుగర్ వ్యాధి నియంత్రించే అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి మండలంలో మధుమేహం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజు ఉదయం కనీసం అరగంట సమయం వాకింగ్ చేయాలని, అన్నం తగ్గించాలని, చిరు ధాన్యాలు, కూరగాయలు ఎక్కువగా స్వీకరించాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ లో జిల్లా కలెక్టర్ వైద్య పరీక్షలు చేయించుకొని మహిళా మార్ట్ ద్వారా కలెక్టరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఆరోగ్యకరమైన సహజసిద్ధమైన ఉత్పత్తుల ప్రదర్శన స్టాల్ ను సందర్శించారు. అంతకుముందు ఎస్.ఆర్. గార్డెన్స్ నుండి కలెక్టరేట్ వరకు మధుమేహ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లు ప్రారంభించి ర్యాలీలో పాల్గొన్నారు. ఉదయం డయాబెటిస్ రోగులకు కలెక్టరేట్ లో వైద్య పరీక్షలు చేసి సంబంధిత డాక్టర్లచే మధుమేహం రాకుండా, వచ్చిన తర్వాత తీసుకోవాల్సిన నియంత్రణ జాగ్రత్తలపై పూర్తిగా అవగాహన కల్పించారు. సమాచార శాఖ సాంస్కృతిక సారధి కళాకారులచే మధుమేహం, ఆరోగ్యకరమైన జీవన శైలిపై ఆట, పాటల ద్వారా వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డి.సి.హెచ్.ఎస్. డాక్టర్ రాజశేఖర్, వైద్యాధికారులు డా. గణేష్, డా. సీతారాం, డా. వేణుగోపాల్, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఫ్యాకల్టీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు

ధాన్యం లారీకి ఎత్తిన తర్వాత రైతుకు సంబంధం ఉండదు.

మిల్లర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు.

కొనుగోలు కేంద్రాల వద్ద పూర్తిస్థాయి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి రైతుల ధాన్యాన్ని లారీల లోకి ఎత్తిన తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని ఏం సమస్యలున్నా కొనుగోలు కేంద్రంలోనే పరిష్కరించి ధాన్యాన్ని తీసుకోవాలని మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే చెప్పారు కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని ఆయన అన్నారు.మిల్లర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, మాజీ ఎంపిపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచ్ సిద్ధయ్య, ఎంపీడీవో , ఎమ్మార్వో , ఏ పిఎం , మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరకు పాల్గొన్నారులి

# ఆదివాసీ హక్కుల సాధనలో అగ్రగావి







ఆదివాసీల ఆరాధ్య దైవం బిర్సా భగవాన్.

మోదీ సర్కార్ చారిత్రక నిర్ణయమే జన్జాతీయ గౌరవ్ దివస్.

ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు.

బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు.

**అక్షర విజేత ఖమ్మం:-** గిరిజన యోధుడు, స్వాతంత్ర్య సమరయోధుడు భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన పోరాట స్ఫూర్తిని ఖమ్మం లో స్మరించుకుంది. ఆదివాసీ హక్కుల సాధనలో బిర్సా ముండా అగ్రగామిగా నిలిచారని, ఆయన జీవితం యావత్ దేశానికి ఆదర్శప్రాయమని బిజెపి జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో నిర్వహించిన 'జన్జాతీయ గౌరవ్ దివస్' వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న నెల్లూరి కోటేశ్వరరావు, భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బిర్సా ముండా 150వ జయంతిని పురస్కరించుకుని, దేశవ్యాప్తంగా ఆదివాసీల హక్కుల కోసం ఆయన చేసిన త్యాగాన్ని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నెల్లూరి అన్నారు. ఆయన ధైర్యం, ఆదర్శాలు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపాలని, సామాజిక న్యాయం కోసం ఆయన పోరాటాన్ని గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. బిర్సా ముండా 1875 నవంబర్ 15న నేటి జార?ండ్ రాష్ట్రంలోని ఉలిహతు గ్రామంలో జన్మించారు. ఆయన 19వ శతాబ్దపు చివరిలో బ్రిటిష్ పాలనలోని అటవీ చట్టాలు, వడ్డీ వ్యాపారుల దోపిడీకి వ్యతిరేకంగా చారిత్రకమైన 'ఉల్గులాన్' (మహోన్నత తిరుగుబాటు) ఉద్యమానికి నాయకత్వం వహించారని కోటేశ్వరరావు వివరించారు. ఈ ఉద్యమం అణచివేతకు వ్యతిరేకంగా గిరిజన సమాజం చేసిన చారిత్రక పోరాటంలో మైలురాయిగా నిలిచిందని పేర్కొన్నారు. ఆదివాసీల భూమి, భుక్తి, విముక్తి (జల్, జంగిల్, జమీన్) కోసం కేవలం 25 ఏళ్ల చిన్న వయసులోనే తన ప్రాణాలను అర్పించి, ప్రజల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన ధైర్యశాలి ఆయన. ఆయన అసాధారణ త్యాగం, తెగువ కారణంగా ఆదివాసీలు ఆయన్ని కేవలం నాయకుడిగా కాక బిర్సా భగవాన్ గా ఆరాధిస్తున్నారని తెలిపారు. ఉద్యమ చరిత్రలో బిర్సా ముండా పేరు స్ఫూర్తిదాయకమైన నాయకుడిగా చిరస్థాయిగా నిలిచిపోతుందని కొనియాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో గిరిజన యోధుల సహకారం, త్యాగాలు తరతరాలుగా చరిత్రలో సముచిత స్థానం దక్కక నిర్లక్ష్యానికి గురయ్యాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అన్యాయాన్ని సరిదిద్దుతూ, బిర్సా ముండా సేవలకు గుర్తింపుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం నవంబర్ 15ను 'జన్జాతీయ గౌరవ్ దివస్ గా ప్రకటించడం యావత్ దేశానికే, ముఖ్యంగా గిరిజన సమాజానికి గర్వకారణమని వివరించారు. బిజెపి ప్రభుత్వం గిరిజన సంస్కృతి, వారసత్వాన్ని పరిరక్షించడానికి, వారి అభ్యున్నతి కోసం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. పీఎం-జన్మన్ (ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) వంటి చారిత్రక పథకాలతో వేల కోట్ల రూపాయలు కేటాయించి, గిరిజన వర్గాల అభివృద్ధిని జాతీయ అభివృద్ధిలో అంతర్భాగం చేస్తోందని కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ విధంగా బిజెపి గిరిజన గౌరవాన్ని, సాధికారతను పెంచుతూ, నూతన శకానికి నాంది పలికిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నలగట్టు ప్రవీణ్ కుమార్, రవి రాథోడ్, దొడ్డ అరుణ, పమ్మి అనిత, అల్లిక అంజయ్య, జ్వాల నరసింహారావు,మంద సరస్వతి, చిన్న కృష్ణ,కందుల శ్రీకృష్ణ, మోహన్ రాథోడ్, రుద్ర గాని మాధవ్, బోయినపల్లి సురేష్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# కమిటీ హాల్ పూర్తి చేయండి, ఎమ్మెల్యే శ్రీ గణేష్ కు బిఆర్ ఎస్ నేతల సవాల్



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ నియోజకవర్గం రెండో వార్డు రసూల్‌పురా కృష్ణనగర్ కట్టమైసమ్మ కమిటీ హాల్‌ను త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రెండో వార్డ్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కుమార్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. దివంగత ఎమ్మెల్యే హయాంలోనే ఈ కమిటీ హాల్ నిర్మాణం కోసం 50 లక్షల నిధులు మంజూరు చేసినప్పటికీ నేటికీ పూర్తి కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 6000 కోట్ల రూపాయల తీసుకొచ్చామని చెబుతున్న ఎమ్మెల్యే ఈ కమిటీ హాల్ నిర్మాణం ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఈ నిర్మాణం పూర్తి అయితే చుట్టుపక్కల ఉన్న పేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు దేవళ్లపల్లి శ్రీనివాస్, శ్యాంరెడ్డి, కుమార్ గౌడ్, పోచమ్మ,ఎల్లమ్మ,శారద, బిఆర్ అంబేద్కర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ టిఎన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్యశాలలో పశువుల సంరక్షణకు సమర్థవంతమైన సేవలు అందించాలి

మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**అక్షరవిజేత,పాపన్నపేట :** పాడి రైతులకు అందుబాటులో ఉండి పశువుల సంరక్షణకు సమర్థవంతమైన వైద్యసేవలను అందించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామంలోని పశువైద్యశాలను శనివారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. వైద్య సేవలు, మందుల రికార్డులను పరిశీలించారు. పశు వైద్యశాలకు క్రమం తప్పకుండా విధులకు హాజరు కావాలని వైద్యులను ఆదేశించారు.హాస్పిటల్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని,ఎప్పుడు పాడి రైతులకు అందుబాటులో ఉండి పాడి పశు వుల సంరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించి వైద్య సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పశు వైద్య అధికారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ లో అవినీతి అక్రమాలపై కోతులకు వినతిపత్రం



**అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :-** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మౌలిక వసతుల కల్పనలో తీవ్ర వైఫల్యాలు, అవినీతి ఆరోపణలు,బంధుప్రీతి వర్గప్రీతి, పారిశుద్ధ్యం, డంపింగ్ యార్డ్ నిర్వహణ, సివిల్ వర్కుల్లో అక్రమాలు, టౌన్ ప్లానింగ్ లో నిర్లక్ష్యం, ఆర్థిక నిధుల దుర్వినియోగం, ప్రజల ఫిర్యాదులపై ఉదాసీనత వంటి పలు కీలక అంశాల్లో ప్రస్తుత గ్రేడ్%-%3 కమిషనర్ సాబీర్ అలీ వ్యవహరిస్తున్న తీరుపై స్థానికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నిజాంపేట్ కార్పొరేషన్ చైన్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో భారీగా ధర్నా నిర్వహించారు. అనంతరం కోతుల అధికారులకు వినతిపత్రం అందజేశారు. పట్టణ అభివృద్ధి పూర్తిగా స్థంభించిపోయిన నేపథ్యంలో అవినీతి రహిత పరిపాలన అవసరమైందని పేర్కొంటూ, ప్రస్తుత కమిషనర్‌ను వెంటనే బదిలీ చేసి, కార్పొరేషన్‌కు గ్రూప్%-%1 ఐఏఎస్ స్థాయి అధికారిని కమిషనర్‌గా నియమించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు అవసరమైన పార్కులు, రోడ్లు, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు, నిర్మాణ నియంత్రణ, పౌరసేవలు సక్రమంగా అందేలా చేయడంలో ప్రస్తుత కమిషనర్ పూర్తిగా విఫలమైందని కమిటీ నాయకులు తెలిపారు. నగర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ఈ మార్పు అత్యవసరమని వారు పేర్కొన్నారు.స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో ధర్నాను విజయవంతం చేశారు

# నారాయణ పాఠశాల విద్యార్థినికి రాష్ట్రస్థాయి చిత్రలేఖంలో ఎంపిక



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** కామారెడ్డిలోని నారాయణ ఈ-టెక్నో పాఠశాల విద్యార్థిని సహర్షిత రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికైనట్లు ఏజీఎం శివాజి పటేల్ తెలిపారు. నారాయణ ఈ-టెక్నో పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న విద్యార్థిని సహర్షిత ప్రభుత్వ రంగ సంస్థ మినిస్ట్రీ ఆఫ్ పవర్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న నేషనల్ పెయింటింగ్ కాంపిటీషన్ ఆన్ జవాబు పవర్ కన్జర్వేషన్ -2025 పోటీల్లో రాష్ట్రస్థాయి చిత్రలేఖనం పోటీలకు ఎంపికైందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని సహర్షితను ఏజీఎం శివాజి పటేల్, ప్రిన్సిపల్ కిషోర్ తో పాటు నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్ పొంగూరు రమాదేవి, ఆర్అండ్ హెడ్ అశోక్, కోఆర్డినేటర్ ఉపా ధ్యాయులు విద్యార్థినిని అభినందించారు.

# సాధన సంస్థ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ ఉత్సవాలు



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** అంతర్జాతీయ బాలోత్సవాల సందర్భంగా సాధన సంస్థ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలోని కుమార్ గల్లీ ప్రభుత్వ పాఠశాలలో సక్సెస్ టూ జస్టిస్ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సాధన సంస్థ నగర కోఆర్డినేటర్ మధుసూదన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బాల కార్మికులు లేని, బాల్యవివాహాలు లేని, బాలల అక్రమ రవాణా లేని నిజామాబాద్ జిల్లాగా రాష్ట్రంగా దేశంగా రూపుదిద్దుదామన్నారు. అనంతరం పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, సాధన సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురంలో సామూహిక సత్యనారాయణ వ్రతములు



**అక్షర విజేత ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా పేరు ప్రఖ్యాతలు గడించిన జమలాపురంశ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆదేశాలు మేరకు కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు దీపోత్సవములు విశేషంగా నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణాధికారి కొత్తూరు జగన్మోహన్రావు పర్యవేక్షణలో కార్తీక బహుళ ఏకాదశిని పురస్కరించుకొని శనివారం దేవాలయములో ఉచిత సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వ్రతములోగ్రామంలోని భక్తులతో పాటు దేవాలయ పరిసర ప్రాంత గ్రామాలనుండి 45 మంది జంటలు సత్యనారాయణ స్వామి వ్రతములో పాల్గొన్నారు. ఇట్టి వ్రతములో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదములతో పాటుగా సుమారు 300 మంది భక్తులకు అన్నదానం చేశారు. కార్తీక మాసంలోని ఆఖరి సోమవారం ఈనెల 17తో ముగుస్తుందని కావున భక్తులు గమనించగలరని సూచించారు. కార్యక్రమంలో ప్రధానార్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ, ఆలయ వేద పండితులు, ముఖ్య అర్చకులు ఎం రఘురామకృష్ణ, అర్చకులు కాసులనాటి రామకృష్ణ శాస్త్రి, దేవస్థానం అర్చకులు, సిబ్బంది, గ్రామస్తులు ,భక్తులు తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డిని సన్మానించిన టీఎన్జీవో



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల సలహాదారుగా నియమితులైన బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డిని జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో శాలువా,పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, జిల్లా సహాధ్యక్షులు చిట్టి నారాయణరెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్, సంయుక్త కార్యదర్శి జాఫర్ హుస్సేన్, అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రకాష్, స్వామి, శ్రీవేణి, టిఎన్జీవో సలహాదారులు వనమాల సుధాకర్, వివిధ శాఖల మహిళా ఉద్యోగ సోదరీమణులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# చిన్నారుల కన్నీళ్లను తుడిచిన సుమన్ టీవీ వీడియో

## బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి చేవెళ్ళ స్థానికులు, చేవెళ్ళ మీడియా ద్వారా చిన్నారులకు సహాయం



**అక్షర విజేత, చేవెళ్ల :** చేవెళ్ల బస్సు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయి ఒంటరిగా మిగిలిన ఇద్దరు చిన్నారుల కోసం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి ముందుకు వచ్చి ఉదారత చూపారు. వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన బందప్ప, లక్ష్మీ దంపతులు అమానుష ప్రమాదంలో మృతిచెందడంతో వారి కుమార్తెలైన భవానీ, శివలీల అనాథలయ్యారు. ఈ ఘటన వివరాలు చేవెళ్ల న్యూస్ వాట్సాప్ గ్రూపులో సుమన్ టీవీ వీడియో చూసి చర్చకు రావడంతో చిన్నారుల పరిస్థితి అందరినీ కలిచివేసింది. పరిస్థితిని తెలుసుకున్న కార్తీక్ రెడ్డి పిల్లల భవిష్యత్తు, చదువు, సంరక్షణ కోసం రూ.2లక్షల ఆర్థిక సహాయం అందించారు. అలాగే చేవెళ్ల ప్రజలందరూ కూడా మీడియా రిపోర్టర్లు ముందుకు వచ్చి మీ సేవా కార్యక్రమం చేశారు. గ్రూప్ సభ్యులతో పాటు స్థానిక ప్రజల ప్రశంసలను పొందుతోంది. ఇలాంటి మానవీయ స్పందన సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. చిన్నారుల భవిష్యత్తుకై మరింత మంది ముందుకు రావాలని చేవెళ్ల న్యూస్ గ్రూప్ తరఫున పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపునిచ్చారు. అదే సమయంలో వారి తరఫున కార్తీక్ రెడ్డి కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# షాద్ నగర్ కోర్టు కాంప్లెక్స్ లో ముగిసిన స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమం

## స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో పలు కేసులు రాజీ
## కేసుల పరిష్కారంలో పోలీసులు మరియు న్యాయవాదులు
## సహకరించిన ప్రతి ఒక్కరిని అభినందించిన అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు మండలం న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి..



**అక్షర విజేత షాద్నగర్ :** వివిధ కేసుల పరిష్కారం దిశగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమం అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి మరియు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ స్వాతి రెడ్డి ఆదేశాలతో ప్రారంభమై ఈరోజు సాయంత్రం ముగిసింది. స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి తో పాటు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కొత్త రవి, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పట్టణ న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. రాజీమార్గమే రాజమార్గంగా సాగిన స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో కక్షిదారులు పాల్గొని వివిధ క్రిమినల్ కేసులలో రాజీ కుదుర్చుకున్నారు. ప్రత్యేకంగా సాగిన లోక్ అదాలత్ కార్యక్రమంలో నేరం ఒప్పుకున్న కేసులకు గాను 92 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా, 71 క్రిమినల్ కేసులలో కక్షిదారులు రాజీ కుదుర్చుకుని కేసులను పరిష్కరించుకోగా మొత్తం 163 క్రిమినల్ కేసులు పరిష్కరించబడ్డాయి.. స్పెషల్ లోక్ అదాలత్ కార్యక్రమం సందర్భంగా కేసుల పరిష్కారానికి చొరవ చూపిన న్యాయవాదులను మరియు పోలీసులను, కోర్టు సిబ్బందిని అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ఎస్ స్వాతి రెడ్డి అభినందించారు.

# చేవెళ్ల మండలంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ 'చేతన' కార్యక్రమం







**అక్షర విజేత,చేవెళ్ల బీ** చేవెళ్ల మండలం ప్రభుత్వ పాఠశాలలో లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ తెలంగాణ, చేతన పేరుతో రూపొందించిన సమగ్ర బాలల రక్షణ మరియు లైఫ్ స్కిల్స్ కార్యక్రమాన్ని ఈ రోజు చేవెళ్ల మండలంలోని టీ.జీ.ఎం.ఎస్, జడ్.పీ.ఎచ్.ఎస్ బాయ్స్, జడ్.పీ.ఎచ్.ఎస్ గర్ల్స్, కేజీబీవీ మరియు జడ్.పీ.ఎచ్.ఎస్ దేవుని ఎర్రవల్లి పాఠశాలల్లో చేవెళ్ల మండల విద్యాధికారి పురందాస్ ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. చేతన కార్యక్రమం, ఈరోజుల్లో పిల్లలు ఎదుర్కొనే సవాళ్లను సురక్షితంగా మరియు బాధ్యతగా ఎదుర్కొనేందుకు అవసరమైన జ్ఞానం, స్పష్టత, ఆత్మవిశ్వాసం మరియు జీవన నైపుణ్యాలను అందించడం కోసం రూపొందించబడిందని, వారిని భవిష్యత్తులో ధైర్యవంతమైన, బాధ్యత మరియు సామాజిక చైతన్యం కల పౌరులుగా ఎదగడానికి కూడా సహాయపడుతుందని తెలిపారు. కార్యక్రమంలోమండల విద్యాధికారి పురందాస్,మాట్లాడుతూ పాఠశాలల్లో చేతన వంటి సమగ్ర విద్యను బోధించడం ఎంత ముఖ్యమో వివరించి, ఈ కార్యక్రమాన్ని చేవెళ్ల మండలానికి తీసుకువచ్చినందుకు ఎల్.ఎస్.ఎఫ్ కు అభినందనలు తెలిపారు. టీ.జీ.ఎం.ఎస్ ప్రిన్సిపాల్ ఆర్. చిన్నెపు రెడ్డి, "తెలుసుకోవాలి, మాట్లాడాలి, 'కాదు' అని చెప్పగలగాలి" అనే విషయాలను పిల్లలకు నేర్పడం అత్యంత అవసరం అని పేర్కొని, చేవెళ్లలో చేతన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎల్.ఎస్.ఎఫ్ కు ధన్యవాదాలు తెలిపారు.ఎల్ఎస్ఎఫ్ ఫౌండర్ శ్రీమతి కౌముది మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి విశ్వాసం, గౌరవం మరియు సరైన సమాచారంతో ఎదగడానికి హక్కు ఉందని, విద్యార్థుల సంక్షేమం కోసం పాఠశాలలతో కలిసి నిరంతరం పనిచేస్తున్నామని చెప్పారు. ఇప్పటి వరకు లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్, బాలల మరియు మహిళల భద్రత, సాధికారత, ఋతు పరిశుభ్రత, విద్య, లింగ సమానత్వం, మరియు మానసిక ఆరోగ్యం వంటి రంగాల్లో 72,000 మందికి పైగా పిల్లలు, 41,000 మంది పెద్దలతో పని చేసింది. చేతన కార్యక్రమం ద్వారా ఈ ప్రభావాన్ని మరింతగా విస్తరించి, సురక్షితమైన, అవగాహనతో, సామర్థ్యంతో మరియు సహానుభూతితో వ్యవహరించే సమాజాన్ని నిర్మించడం ఎల్ఎస్ఎఫ్ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ఇతర పాఠశాలల సిబ్బంది, లెర్నింగ్ స్పేస్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు సిఈఓ శ్రీమతి కౌముది, డైరెక్టర్ శ్రీమతి హర్ష చావ్లా, ఫౌండేషన్ ఇతర ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భారత గడ్డపై సిపిఐ పార్టీకి 100 ఏళ్ళు

## భారత కమ్యూనిస్టు పార్టీ బస్సు జాతను విజయవంతం చేయండి
## ఈనెల 18వ తేదీన మొయినాబాద్ మండలానికి రాక
## సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కే రామస్వామి




**అక్షర విజేత, చేవెళ్ల :** శనివారం మొయినాబాద్ మండల కేంద్రంలో మండల పార్టీ కార్యదర్శి కే శ్రీనివాస్ అధ్యక్షతన ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే రామస్వామి హాజరైనారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ భారత గడ్డ పై 1925 డిసెంబర్ 26వ తేదీన ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ పట్టణంలో ఏర్పడిందని భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించి ఎంతోమంది బలి అయినారని ఎంతోమంది జైలు జీవితం గడిపారని ఎంతోమంది ప్రాణాలు అర్పించారని ఎన్నో త్యాగాలు చేశారని కార్మికుల కోసం కర్షకుల కోసం రైతుల కోసం పేద ప్రజల కోసం ఎండిన డొక్కల కోసం సమసమాజ స్థాపన కోసం ఏర్పడిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని భారత గడ్డపై 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా డిసెంబర్ 26 2025 న కంభం పట్టణంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరుగుతుందని ఈ 100 వసంతాల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మూడు బస్సు జాతలు ఈనెల 15వ తేదీ నుండి ప్రారంభం అవుతున్నాయని దీనిలో భాగంగా ఒక బస్ జత సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ ఆధ్వర్యంలో18వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు బస్సు జాత మొయినాబాద్ మండల కేంద్రానికి చేరుకుంటుందని కావున పార్టీ శ్రేణులు శ్రేయోభిలాషులు రైతులు కార్మికులు కర్షకులు ప్రజలు ఈ బస్సు జాతకు ఘనంగా స్వాగతం పలకాలని మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహము నుండి ఇంద్రారెడ్డి విగ్రహం వరకు ర్యాలీ ఉంటుందని ఇంద్రారెడ్డి విగ్రహం దగ్గర కార్నల్ మీటింగ్ నిర్వహిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం ప్రభు లింగం జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు వడ్ల మంజుల తదితరులు పాల్గొన్నారు

# మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరికీ 20,000/- రూపాయల జరిమానా




**అక్షర విజేత గజ్వేల్ :** గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్ క్యాసారం ఎక్స్ రోడ్ తూప్రాన్ రోడ్ ముట్రాజ్ పల్లి రోడ్డు సంగాపూర్ రోడ్ ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శనివారం రోజు గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతి గౌడ్ ముందు హాజరుపరచగా విచారణ చేసి 20,000 రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూమద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు బాలు నెట్ అందజేత



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండలం లో బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య క్రీడకుసంబంధించిన నెట్టును బాలును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర నాయకులు దుప్పటి భద్రయ్య, మహేష్ మండల నాయకులు మిట్ట కుమారస్వామి, ఐయిత నరేష్,కుక్కముడి రమేష్, మాదాసుమొగిలి, భూక్యహరిలాల్ తదితరులు పాల్గొన్నారు. గణపురం లోని బాల్ బ్యాట్మెంటన్ క్రీడాకారులు రవీందర్,సతీష్,అంజద్ , సదయ్య,చందర్ గౌడ్,సాగర్,తిరుపతి,మల్లేష్ యాదవ్, దుర్గయ్య,రాజకుమార్, శివ, బడికి స్వామి, నామల కుమార్,ఆర్కే వెన్నెల శంకర్, బి రవి,నరసయ్య టీచర్, కోచ్ మామిడి చెట్టు రవీందర్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మంటపవేదిక నిర్మాణానికి భూమి పూజ



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గంగాదేవి ఉద్యానవనంలో శనివారం రోజున మంటపవేదిక నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలోని గంగాదేవి ఉద్యానవనంలో అదే గ్రామానికి చెందిన సోమరాజరెడ్డి తన భార్య కీర్తిశేషులు సోమరాధ జ్ఞాపకార్థం తన కుటుంబసభ్యులతో కలిసి శనివారం రోజున మండప వేదిక నిర్మాణానికి ప్రత్యేకపూజలతో భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగాదేవి ఉద్యానవనం(పార్కు)పక్కనే వాగు, చక్కని ఆహ్లాదకరమైన వాతావరణంలో వేదిక నిర్మాణానికి పూనుకున్నామని, ఈ వేదిక గ్రామ,మండల ప్రజల శుభకార్యాలకు చక్కగా ఉపయోగపడుతుందన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో ఇటిక్యాల గ్రామప్రజలు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మాలవత్ పూర్ణ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సిరికొండ మండలంలోని పాకాల గ్రామానికి చెందిన ఎవరెస్ట్ అధిరోహిణి మాలవత్ పూర్ణ తండ్రి మాలవత్ దేవదాస్ నాయక్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి శనివారం పూర్ణ కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. మాలవత్ దేవదాస్ నాయక్ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే పూర్ణతో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని, పూర్ణ కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చేలా కృషి చేస్తానని, అలాగే దేవదాస్ నాయక్ ఆసుపత్రి చికిత్సకు సంబంధించిన ఖర్చులు ప్రభుత్వం ద్వారా పొందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గొల్ల ఎర్రన్న,భాస్కర్ రెడ్డి, ఉమ్మాజీ నరేష్, మండల అధ్యక్షుడు బాకారం రవి,శివాజీ నాయక్, ప్రవీణ్, దేగాం సాయిలు, మహేందర్, బాకారం సంతోష్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# తూంపల్లి ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** సిరికొండ మండలంలోని తూంపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే యూకేజీ పిల్లలను గ్రామస్తులు కట్టుబడి చేసి గవర్నమెంట్ పాఠశాలకు పంపాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రాథమిక పాఠశాలలో సరైన గదులు లేకపోవడంతో విద్యార్థులు నెలపైన కూర్చుంటాన్నారని జిల్లా విద్యాశాఖ అధికారితో రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఫోన్ లో మాట్లాడారు. వెంటనే తగు చర్యలు తీసుకొని విద్యార్థులకు తరగతి గదిని కేటాయించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట సిరికొండ మండల అధ్యక్షులు బాకారం రవి, డిసిసి కార్యదర్శి భాస్కర్ రెడ్డి, నాయకుడు ఎర్రన్న, నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# మెడికల్ ఆఫీసర్ పోస్టుల నియామకాలు

డాక్టర్ కే లలితాదేవి వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి

మహ్మద్ షఫీయుద్ధిన్,రంగారెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్



**అక్షర విజేత, చేవెళ్ల :** నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్కీం ద్వారా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఎనిమిది మెడికల్ ఆఫీసర్ పోస్టులను శనివారం జరిగిన వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు చేపట్టినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి తెలిపారు.వారందరికీ శివరాం పల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మహ్మద్ షఫీయుద్ధిన్ తో కలిసి నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగిఅంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాభావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజాల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పేదలకు సరైన వైద్యం అందించాలని వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిపిఓ (ఎన్‌ఏచ్‌ఎం )అక్రమ్, ఆఫీస్ సూపరెండెంట్ ఈశ్వర్, పాల్గొన్నారు


# మెడికల్ ఆఫీసర్ పోస్టుల నియామకాలు

డాక్టర్ కే లలితాదేవి వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి

మహ్మద్ షఫీయుద్ధిన్,రంగారెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్





**అక్షర విజేత, చేవెళ్ల :** నేషనల్ అర్బన్ హెల్త్ మిషన్ స్కీం ద్వారా పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో ఎనిమిది మెడికల్ ఆఫీసర్ పోస్టులను శనివారం జరిగిన వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహించి నియామకాలు చేపట్టినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి తెలిపారు.వారందరికీ శివరాం పల్లి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో రంగారెడ్డి జిల్లా అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ మహ్మద్ షఫీయుద్ధిన్ తో కలిసి నియామక ఉత్తర్వులు అందజేయడం జరిగిఅంది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాభావంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ప్రజాల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పేదలకు సరైన వైద్యం అందించాలని వారికి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిపిఓ (ఎన్‌ఏచ్‌ఎం )అక్రమ్, ఆఫీస్ సూపరెండెంట్ ఈశ్వర్, పాల్గొన్నారు


# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం (1998-1999)

**అక్షర విజేత,కంగ్టి :** మండల కేంద్రమైన కంగ్టి ప్రభుత్వ హైస్కూల్‌లో 1998%-%1999 విద్యాసంవత్సరంలో టెన్త్ క్లాస్‌లో చదువుకున్న పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాల తర్వాత శనివారం స్నేహభావంతో ఒక్కచోట చేరారు. బసవ ప్రదీప్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం హర్షాతిరేకంగా సాగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, విద్యార్థి దశలో కలిసి గడిపిన జ్ఞాపకాలను స్మరించుకున్నారు. 25 ఏళ్ల విరామం తర్వాత తిరిగి కలుసుకున్న సందర్భం ఎంతో ప్రత్యేకంగా మారిందని వారు అభిప్రాయపడ్డారు. పాఠశాల కాలంలో జరిగిన సంఘటనలు, ఆటపాటలు, పరీక్షల జ్ఞాపకాలు, ఉపాధ్యాయుల సూచనలు, స్నేహితులతో గడిపిన రోజులు అన్నీ ఈ వేడుకలో మరోసారి అందరిని సందడి చేశాయి. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. గురువుల ఆశీస్సులు తమ జీవితాలను నిలబెట్టాయన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల పురోగతిని, సాధించిన విజయాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులు సమాజంలో మంచి సేవ చేయాలని, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. సమ్మేళనంలో పలు వినోద కార్యక్రమాలు, స్మృతులు పంచుకునే సెషన్లు జరిగాయి. భవిష్యత్తులో ఇలాంటి సమావేశాలను ప్రతీ ఏటా నిర్వహించాలని నిర్ణయించారు. తరువాత అన్నదానం కార్యక్రమంతో సభ ముగిసింది.



# ప్రముఖ సీనియర్ ఫోటో గ్రాఫర్ ఎస్.కే. షరీఫ్ కి సంతాపం

ఫోటోగ్రఫీ రంగానికి తీరని లోటు వెంకటాపురం మండల యూనియన్



**అక్షర విజేత. వెంకటాపురం. నూగురు:** వెంకటాపురం మండల కేంద్రంలో స్పందన ఫోటో %ు% వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సంతాపం సభ ఏర్పాట్లు నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఫోటోగ్రఫీ వర్గాలు, కళా ప్రేమికులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన స్మృతికి నివాళులు అర్పించారు. దశాబ్దాలపాటు ఫోటోగ్రఫీ ప్రపంచంలో అనేక కళాత్మక క్షణాలను సృష్టించిన ఆయనను అందరూ గౌరవంతో గుర్తుంచుకుంటున్నారు. అని అనికేవలం కెమెరా నిపుణుడు మాత్రమే కాదు, ఫోటోకు ప్రాణం పోసే కళాకారుడిగా, ప్రతి ఫ్రేమ్‌లో భావాన్ని సజీవం చేసే నైపుణ్యం ఆయన ప్రత్యేకత. పెళ్లిళ్లు, శుభకార్యాలు, పండుగలు లేదా సామాజిక కార్యక్రమాలు ౧ ఏ సందర్భమైనా, షరీఫ్ క్లిక్‌లో పట్టబడిన ప్రతి ఫోటో ఒక కథ చెబుతుందని అభిమానులు పేర్కొంటారు. అన్నారు. కొత్తగా ఫోటోగ్రఫీ నేర్చుకునే యువతకు ఆయన గొప్ప గురువుగా నిలిచారు. కెమెరా టెక్నిక్స్ గానీ, ఫ్రేమ్ సెట్టింగ్స్ గానీ, తన అనుభవాన్ని ఎవరితోనైనా సందేహం లేకుండా పంచుకునే ఓ మహానుభావుడు. పేద కుటుంబాలకు ఉచితంగా సేవలందించడం, అవసరమైన వారికి కెమెరాలు ఇవ్వడం, ప్రోత్సాహక మాటలతో వారిని నిలబెట్టడం ఆయన మానవత్వానికి నిదర్శనం. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీరాముల సధశివరావు, రాగం సాంబ, చెన్నం రాజు, వంకాయల రాము, వేల్పుల కిశోర్, చిట్యాల రవీందర్, బంధ రవి తదితరులు పాల్గొని షరీఫ్ సేవలను స్మరించారు. ఆయన కెమెరా క్లిక్స్ ఇక వినిపించకపోయినా, ఆయన పట్టిన వేలాది భావోద్వేగ క్షణాలు ఎప్పటికీ ఆయనను గుర్తు చేస్తూనే ఉంటాయి. అని స్పందన యూనియన్ తరఫున కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించింది.

# శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాలు

పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.




**అక్షర విజేత షాద్నగర్ :** మహేశ్వరం లోని అమీర్ పేట గ్రామంలోని వెంకటేశ్వర ఆలయంలో శ్రీశ్రీశ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వార్ల బ్రహ్మోత్సవాల కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి,ఎమ్మెల్సి నవీన్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అందరికి మంచి జరగాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# గ్రామీణ పిల్లల రక్షణ కమిటీ తగు సూచన

**అక్షర విజేత, చిన్నంబా :** చిన్నంబావి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామీణ పిల్లల రక్షణ కమిటీ సమావేశం కు ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్, తాసిల్దార్ శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆసియా బేగం, ఏపిఎం మద్దిలేటి ,ఏపీవో ధనుంజయ రాజ్ ,కమిటీ సభ్యులుగా ఉండి బాలల హక్కులకు భంగం కలిగించకుండా ఉండడానికి తగు సూచనలు, సలహాలు , వారి హక్కుల గురించి క్షేత్రస్థాయి అధికారులకు వివరించారు. వారి యొక్క హక్కులకు భంగం కలిగించకుండా , శారీరకంగా, మానసికంగా, ఇబ్బందులు కలిగించకుండా ఉండాలని, డ్రాప్ అవుట్ లు తగ్గించడం కొరకు అనుసరించవలసిన విధానాలు, బాల్య వివాహాలు చేసుకునే వారిపై, వారి తల్లిదండ్రులపై, సహకరించిన పెద్దలపై, పూజారులపై, మతపెద్దలపై, చర్చిలలో జరిగితే పాస్టర్ల వంటి వారిపై పోక్సో చట్టం, బాల కార్మిక నిరోధక చట్టం వంటి మొదలైన చట్టాల కింద కేసు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ నాగరాజు తెలియజేశారు. బాల్యవివాహాలు, బాల కార్మికులు గా ఎవరైతే పనిలో పెట్టుకుంటారో



వారిని పిల్లల తల్లిదండ్రులకు ఈ చట్టాలు వర్తిస్తాయని తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆదర్శ్ గౌడ్ క్షుణ్ణంగా వివరించారు . బాలల హక్కులను సంరక్షిస్తూ వారి సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేయవలసిందిగా తెలియపరచారు. అదే విధంగా ప్రభుత్వం కల్పించిన



విద్య హక్కు చట్టం ద్వారా నిరుపేదలైనటువంటి ప్రతి పాఠశాలలో విద్యార్థులకు 25 శాతం సీట్లు ప్రైవేట్ స్కూళ్లలో విద్యాహక్కు చట్టం ద్వారా విద్యను బాలలకు ఉచితంగా అందించాలని వివరించారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సీసీలు, హాజరయ్యారు.

# డాక్టర్ బాలకృష్ణయ్య మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం..!!!

డాక్టర్ బాలకృష్ణయ్య 50 ఏళ్ల నిస్వార్థ వైద్య సేవలు...!!!

స్వాతంత్ర్య సమరయోధుడు – సంఘ సంస్కర్త డాక్టర్ బాలకృష్ణయ్య...!!!



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ప్రజా వైద్యుడు, ప్రజల మనిషి : డా.బాలకృష్ణయ్య కొన్ని జీవితాలు కాలరేఖపై చెరగని ముద్ర వేస్తాయి. డాక్టర్ బాలకృష్ణయ్య అలాంటి మహోన్నత వ్యక్తిత్వానికి నిదర్శనం. ఆయన కేవలం వైద్యుడిగా మాత్రమే కాదు, స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, అలుపెరుగని ప్రజా నాయకుడిగా, సుదీర్ఘ కాలం పాటు నిస్వార్థ సేవ చేసి వనపర్తి చరిత్రను 'డాక్టర్ బాలకృష్ణయ్య శకం'గా మార్చి, అపారమైన ప్రజాభిమానాన్ని చూరగొన్నారు.వనపర్తి తాలూకాలో తొలి ఎమ్బిబిఎస్ డాక్టర్ బాలకృష్ణయ్య 1924 నవంబర్ 15న వనపర్తి పట్టణంలో శ్రీ మహాదేవయ్య, శ్రీమతి సంజమ్మ దంపతులకు జన్మించారు. వారి ప్రాథమిక విద్యాభ్యాసం వనపర్తిలోనే సాగింది. ఉన్నత చదువులకై హైదరాబాద్‌కు వెళ్లి, సిటీ కాలేజీలో ఎఫ్ఎ పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి 1955లో ఎమ్బిబిఎస్ పట్టా పొందారు. వనపర్తి తాలూకాలో మొట్టమొదటి ఎమ్బిబిఎస్ డాక్టర్‌గా ఆయన పేరు చరిత్రలో నిలిచింది. విద్యార్థి దశ నుంచే సమాజంపై, ముఖ్యంగా పేద వర్గాలపై విద్య ప్రభావం ఎంతటిదో గుర్తించి, తన సాటి బీద విద్యార్థులకు సాయంకాలం పాఠాలు చెప్పేవారు. స్వాతంత్ర్య సమరయోధుడు – సంఘ సంస్కర్త నిజాం నిరంకుశ పాలన, ఫ్యూడల్ వ్యవస్థ కొనసాగుతున్న రోజుల్లోనే బాలకృష్ణయ్య ని మాడపాటి హనుమంతరావు, సురవరం ప్రతాపరెడ్డి వంటి ప్రముఖుల స్ఫూర్తి ప్రభావితం చేసింది. దీంతో ఆయన స్వాతంత్ర్య ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొన్నారు. నిజాం నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని మొదలుపెట్టి, వనపర్తి కమాన్ వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు. 1947 ఆగస్టు 15న వనపర్తిలోని వేణుగోపాలస్వామి ఆలయ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేసినందుకు నాలుగు నెలల జైలు శిక్ష అనుభవించారు. సంఘ సంస్కర్తగా ఆయన సేవలు అనిర్వచనీయం. ఆయన సోషలిస్టు భావజాలాన్ని నమ్మి, అన్ని వర్గాల ప్రజల్లో ఐక్యమత్యాన్ని పెంపొందించడానికి సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. కులమతాలకు అతీతంగా, హరిజనులకు ఆలయ ప్రవేశం కల్పించిన గొప్ప సంస్కర్తగా చరిత్రలో నిలిచారు. పైసా ఫీజు తీసుకోకుండా వైద్య సేవలు ప్రారంభించారు. కేవలం వనపర్తికే పరిమితం కాకుండా, యావత్ పాలమూరు జిల్లా వ్యాప్తంగా ఉచిత వైద్యం అందించారు. ఎలాంటి పరీక్షలు లేకుండా, తన అనుభవం, "హస్తవాసి"తోనే ఎంతటి తీవ్రమైన రోగానైనా నయం చేయగల నైపుణ్యం ఆయన సొంతం. ఎందరో డాక్టర్లు నయం చేయలేని రోగాలను తన వైద్యంతో నయం చేసి, కొన్ని లక్షల మందికి ప్రాణభిక్ష పెట్టిన అపర ధన్వంతరిగా ఆయన కీర్తి పొందారు. వైద్య వృత్తిలో ఆయన ఆచరించిన కొత్త పద్ధతి నేటికీ ఆదర్శప్రాయమే: "రోగి వైద్యుని వద్దకు కాకుండా, వైద్యుడు రోగి వద్దకే వెళ్ళాలి." ఈ నినాదాన్ని ఆచరిస్తూ, రోగులు ఆసుపత్రిలో వేచి ఉండటం అనే పద్ధతికి స్వస్తి పలికి, వైద్యుడై తానే స్వయంగా రోగుల ఇళ్లకు వెళ్లి సేవ చేశారు. శస్త్ర చికిత్స అవసరమైన నిరుపేద రోగులను స్వయంగా హైదరాబాద్‌కు తీసుకెళ్లి చికిత్స చేయించారు.ఆపదలో ఉన్నప్పుడు, తనను చంపడానికి కుట్ర పన్నిన ప్రత్యర్థి కుటుంబ సభ్యులకు సైతం వైద్యం చేసి, వృత్తి ధర్మాన్ని, మానవతా విలువలను చాటిచెప్పారు. మున్సిపల్ చైర్మన్‌గా వనపర్తి పట్టణాభివృద్ధికి సారథి డాక్టర్ బాలకృష్ణయ్య 1957లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించి, రాచరికపు పెత్తనాన్ని ఎదుర్కొన్నారు. 1962లో "పట్టణాభివృద్ధి సమితి"ని స్థాపించి, పంచాయతీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి పట్టణాభివృద్ధికి శ్రీకారం చుట్టారు. మొత్తం 15 వార్డుల్లో విజయం సాధించడం, రాచరిక వ్యవస్థపై సాధించిన తొలి చారిత్రక విజయంగా నమోదైంది.పట్టణాభివృద్ధి సమితి తరపున మున్సిపల్ చైర్మన్ గా , గ్రామ సర్పంచ్ గా రెండు దశబ్దాల పాటు కొనసాగి ఆయన వనపర్తి పట్టణాభివృద్ధికి ఎంతో కృషి చేశారు: వనపర్తి పట్టణానికి విద్యుత్ సౌకర్యాన్ని కల్పించడానికి పలు ఉద్యమాలను, నిరాహారదీక్షలను చేపట్టి ప్రభుత్వంపై వత్తిడి తెస్తూ 1966 నాటికి పట్టణానికి విద్యుత్ వెలుగులు తీసుకొచ్చారు. మహిళల నీటి కష్టాలను గమనించి, మంచినీటిని పైప్‌లైన్ ద్వారా సరఫరా చేయడానికి పథకాన్ని రూపొందించి, అమలు చేయించారు. ఈ చర్యలు వనపర్తి ప్రజల జీవన ప్రమాణాలను గణనీయంగా పెంచాయి.ఎమ్మెల్యేగా విద్యాపర్తి రూపశిల్పి 1982లో ఎన్టీఆర్ ఆహ్వానంతో తెలుగుదేశం పార్టీలో చేరిన ఆయన, 1983, 1985లో వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై ప్రజా సేవలో శిఖరాన్ని చేరుకున్నారు. ఆయన చేసిన అతిపెద్ద అభివృద్ధి పని, ప్రైవేట్ యాజమాన్యం నుండి ఆర్.ఎల్.డి. డిగ్రీ కళాశాలను 1984లో ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడం.విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలల ను హైస్కూల్ స్థాయికి పెంచారు. మండల వ్యవస్థ ఏర్పడిన తరువాత, మండలానికొకటి చొప్పున జూనియర్ కళాశాలలలతో పాటు మహిళా డిగ్రీ కళాశాలసాధించి మహిళా విద్యా వ్యాప్తికి కృషి చేసారు. "అంజ్‌మన్ తర్‌ఖీ"కి అధ్యక్షులుగా కొనసాగుతూ ఉర్దూ మీడియం పాఠశాలలను ఏర్పాటు చేసారు. నెలకొల్పారు. ఈ సుదీర్ఘ కృషి ఫలితంగానే నేడు వనపర్తికి 'విద్యాపర్తి' గా విశిష్ట గుర్తింపు లభించింది.డా.బాలకృష్ణయ్య ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సమయంలో బీసీ కార్పొరేషన్ చైర్మన్ గా, ఆర్టీసీ డివిజన్ చైర్మన్ గా, శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యుని గా పదవులు నిర్వహించి కొన్ని వేల మంది నిరుపేద నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించారు.సాహితీ పోషణ – అంతర్జాతీయ దృష్టి డాక్టర్ బాలకృష్ణయ్య ప్రియుడు. ముఖ్యంగా మహాకవి శ్రీశ్రీ సాహిత్యం అంటే ఆయనకు ఎంతో ఇష్టం. 1974లో శ్రీశ్రీతో పాటు ప్రముఖ కవులైన వరవరరావు, జ్వాలాముఖి వంటి విప్లవ కవులతో వనపర్తిలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. 1982లో శ్రీశ్రీ ఇల్లు వేలంపాటకు గురవుతుండగా తెలుసుకుని, దాదాపు పదివేల మందితో సన్మాన కార్యక్రమం నిర్వహించి విరాళాలు సేకరించి రూ.25 వేల చెక్కును అందజేసి, మహాకవిని ఆదుకున్నారు. కష్టకాలంలో వనపర్తి ప్రజలు చూపిన ఈ సహృదయ సన్మానం 'నోబుల్ బహుమతికన్నా గొప్పది' అని శ్రీశ్రీ ఆనాడు పేర్కొన్నారు. అంతర్జాతీయ సంబంధాల పట్ల ఆసక్తితో భారత–చైనా మిత్ర మండలిలో రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై, 1982లో చైనా పర్యటన చేసారు. ఈ పర్యాటన సమానతా సమాజం పట్ల ఆయన నిబద్ధతను మరింత పెంచింది.అరుదైన గౌరవం వైద్య వృత్తిని ఒక వ్యాపారంగా కాక, గొప్ప సేవా మార్గంగా పరిగణించిన డాక్టర్ బాలకృష్ణయ్య ప్రజా వైద్యునిగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారు. ఆయన వారసత్వానికి అత్యున్నత నివాళిగా, ఆయన కుటుంబ సభ్యులు మరియు వనపర్తి ప్రజల ఆకాంక్ష మేరకు, వనపర్తిలో నిర్మాణంలో ఉన్న 501 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి డాక్టర్ బాలకృష్ణయ్య పేరును పెట్టాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షించదగిన విషయం. ఇది ఆ మహనీయుడికి అత్యున్నత నివాళి మాత్రమే కాదు, ఆయన ఆశయాలు భవిష్యత్ తరాలకు వైద్య సేవల్లో స్ఫూర్తిగా నిలవడానికి గుర్తుగా ఉంటుంది...

# ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కార్ కే బీహార్ ప్రజల ఆశీర్వాదం

అభివృద్ధి ఫలాలను ఆస్వాదిస్తున్నరు కాబట్టే సంపూర్ణ మద్దతు.

బీహార్ గెలుపు స్ఫూర్తితో తెలంగాణలో అధికారం దిశగా పనిచేద్దాం.

బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి.




**అక్షర విజేత షాద్నగర్ :** బీహార్ ఎన్నికల గెలుపు స్ఫూర్తితో తెలంగాణలో అధికారం కోసం సమిష్టిగా పని చేద్దామని బిజెపి సీనియర్ నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈరోజు బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఉద్దేశించి తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు బీహార్ ప్రజలను ఎంతో ఆకర్షించాయని, డబుల్ ఇంజన్ సర్కార్ ద్వారానే బీహార్ అభివృద్ధి సాధ్యమని భావించిన ప్రజలు ఎన్డీఏ కూటమికి 190 కి పైగా స్థానాలను గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు. నరేంద్ర మోడీ పనితీరు, నితీష్ కుమార్ పట్ల విశ్వాసం బీహార్ ప్రజలు తమ సంపూర్ణ మద్దతును తెలిపారని అన్నారు. అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో ఒకే తరహా ప్రభుత్వం ఉన్నట్లయితే అభివృద్ధి సాధ్యమని, రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా నాయకులు, కార్యకర్తల సమష్టి కృషిచేత డబుల్ ఇంజన్ సర్కార్ తెచ్చుకుని తెలంగాణను అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ సింగ్, ఇస్నాతి శ్రీనివాస్, మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, అత్తాపూర్ మహేందర్ రెడ్డి, గణేష్ నాయక్, రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు....

# పలువురిని పరమార్శించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్.







**అక్షర విజేత షాద్నగర్ :** షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం,ఇన్ముల్ నార్వ గ్రామానికి చెందిన లిబ్య,సల్లా బిక్షపతి,కమ్మరి అనసూయ మరియు శ్రీనివాసచారిలు ఇటీవల కాలంలో కాలం చేసిన కారణంగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధర్యం కల్పించారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్.ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ యువనాయకులు తదితరులు పరామర్శించారు.

# యువత ఉపాధి భవిష్యత్ మార్గాలకు పునాది

వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి.



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ఉన్నత విద్యను అభ్యసించిన యువత ఉద్యోగ అన్వేషణతో పాటు స్వయం ఉపాధి పై దృష్టి సారిస్తే భవిష్యత్ బాగుంటుందని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో దిండు ధర్మేందర్ , శ్రీరాములు అనే యువకులు ఏర్పాటు చేసుకున్న పేపర్ ప్లేట్ తయారీ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.గ్రాడ్యుయేషన్ పూర్తిచేసుకుని ఉద్యోగాల అన్వేషణ చేస్తూనే ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసుకున్న యువకులు ఇద్దరినీ ఎమ్మెల్యే అభినందించారు.చేస్తున్న వృత్తిని దైవంగా భావిస్తే ఆర్థిక పురోభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన సూచించారు.కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ వెంకటస్వామి, మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, బాల చంద్రయ్య, వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారులిబి

# సాయి జ్ఞానేశ్వర్ గౌడ్‌కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు





**అక్షర విజేత మెదక్ :** సాయి జ్ఞానేశ్వర్ గౌడ్ కు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ,స్నేహితులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్టింగ్ జరిపి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సాయి జ్ఞానేశ్వర్ గౌడ్‌కు భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానాలు, ఆరోగ్యం, ఆయురారోగ్యాలు చేకూరాలని పలువురు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారికి నిర్వాహకులు ప్రత్యేక విందు వడ్డించారు. శుభాకాంక్షల కోసం విచ్చేసిన ప్రతిఒక్కరికీ సాయి జ్ఞానేశ్వర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆతిథ్య సత్కారం, ఆప్యాయతలతో సాగిన ఈ వేడుక చిరస్మరణీయంగా నిలిచింది.

# రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు

**ధాన్యం లారీకి ఎత్తిన తర్వాత రైతుకు సంబంధం ఉండదు.**

**మిల్లర్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు ఆదేశాలు.**

**కొనుగోలు కేంద్రాల వద్ద పూర్తిస్థాయి మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి**

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** వరి ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నుంచి రైతుల ధాన్యాన్ని లారీల లోకి ఎత్తిన తర్వాత రైతులకు ఎలాంటి సంబంధం ఉండదని ఏం సమస్యలున్నా కొనుగోలు కేంద్రంలోనే పరిష్కరించి ధాన్యాన్ని తీసుకోవాలని మిల్లర్లతో రైతులకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే చెప్పారు కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులదేనని ఆయన అన్నారు. మిల్లర్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు రమేష్ గౌడ్, మాజీ ఎంపీపీ రఘు ప్రసాద్, మాజీ సర్పంచ్ సిద్దయ్య, ఎంపీడీవో , ఎమ్మార్వో , ఏ పిఎం , మహిళా సంఘం అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరకు పాల్గొన్నారు

# బిజెపి విజయోత్సవ సంబరాలు



**అక్షరవిజేత,రాయికల్:** బీహార్ రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలలో బిజెపి మరియు మిత్రపక్ష ం (ఎన్డిఏ )కూటమి అఖండ విజయం సాధించిన సందర్భంగా భారతీయజనతాపార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారంనాడు స్థానిక అంగడి బజార్లో పార్టీ శ్రేణులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచి విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ కార్యదర్శి కునారపు భూమేష్, సంజీవ్ ఉపాధ్యక్షులు నరసయ్య శ్రీనివాస్ సీనియర్ నాయకులు మచ్చనారాయణ, శ్రీకాంత్,సతీష్, గంగాధర్,రవి,శంకర్,సాయిరాం సుమన్,కిషోర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ వారోత్సవాల రెండో రోజు పోటీలు





**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం 67వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు "పుస్తకాల పేర్లు మరియు రచయితలు" అనే అంశంపై స్టాఫ్, విద్యార్థుల కోసం పోటీలు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టాఫ్,నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎమ్ఎస్. కె. శ్రీదేవి, గ్రంథాలయ విభాగాధిపతి తూడూరు దత్తాత్రేయ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శివాజీ గోనెకాపురెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవం



**అక్షరవిజేత,రాయికల్:** రాయికల్ పట్టణంలో శనివారం రోజున జరిగిన శివాజీ గోనెకాపురెడ్డి సంఘ సర్వసభ్య సమావేశంలో (2025- 26) 1సంవత్సర కాలానికి నూతన కార్యవర్గమును సంఘ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ అధ్యక్షులుగా కుంబాలశ్రీనివాస్ రెడ్డి, ప్రధానకార్యదర్శిగా జిల్లాల పెద్దమల్లారెడ్డి, కోశాధికారిగా కడపటి రాజేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రాజేందర్ రెడ్డి, గంగారెడ్డి,రాజారెడ్డి లు ఎన్నికైనారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 8 మందికి జైలు శిక్ష



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** మద్యం తాగి వాహనాలు నడిపిన 40 మందిలో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ 8 మందికి జైలు శిక్ష, 32 మందికి జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ ప్రసాద్ తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన 40 మందికి ట్రాఫిక్ ఏసీపీ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పబ్బ ప్రసాద్ కౌన్సిలింగ్ నిర్వహించి సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచగా వారిలో 8 దికి వారం రోజుల జైలు శిక్ష,32 మందికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున రూ.3,20,000 జరిమానా విధించినట్లు తెలిపారు.

# జె యం జె పాఠశాల విద్యార్థినిల క్రీడల ప్రతిభ



**అక్షర విజేత మాసాయిపేట :** ప్రజ్ఞాపూర్ లో జరిగిన యస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లాల నెట్ బాల్ ఎలక్షన్లో మనోహరాబాద్ మండలంలోని జె యం జె పాఠశాలకు చెందిన విద్యార్థినిలు అండర్ 14 విభాగంలో మొక్ష శ్రీ మరియు అండర్ 17 విభాగంలో ఏ చైత్ర రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ కే అనిత సిస్టర్ తెలిపారు.విద్యార్థుల ఎంపికపై మండల ఎంఈఓ మల్లేశం గుప్తా ప్రత్యేక అభినందనలు తెలిపారు. క్రీడల పట్ల మంచి ప్రోత్సాహం అందిస్తున్న ప్రిన్సిపాల్ కి, పి ఈ టి మహేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . వీరి ఎంపిక పై పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

# టిఆర్పీ సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులను సన్మానించిన తీన్మార్ మల్లన్న వట్టే జానయ్య యాదవ్



**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట తెలంగాణ రాజ్యాధికార పార్టీ సూర్యపేట జిల్లా అధ్యక్షుడిగా మామిడి అంజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా మీర్ అక్బర్ ఇటీవల నూతనంగా ఎన్నికైన సందర్భంగా టిఆర్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్ లో శనివారం తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను మర్యాదపూర్వకంగా కలవడంతో నూతన కమిటీని సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన తీన్మార్ మల్లన్న, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్పీని బలోపేతం చేసేలా జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బహుజనులు తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరి శంకర్ గౌడ్, జిల్లా నాయకులు ఆవుల అంజయ్య యాదవ్, యాదవ్ బొల్లె సైదులు, తగుళ్ల జనార్ధన్,బూర కిరణ్ గౌడ్,మామిడి ఉదయ్, ఎర్పుల రాజు, బంగారి అనిల్, తదితరులు పాల్గొన్నారు


# జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని శివశంకర్ గౌడ్



**అక్షర విజేత ,గణపురం :** గణపురం మండల కేంద్రానికి చెందిన బత్తిని శివశంకర్ గౌడ్ ని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కిష్టయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో బత్తిని శివశంకర్ గౌడ్ ను జయశంకర్ భూపాలపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించడం జరిగింది. గతంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం గణపురం మండల అధ్యక్షులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేయడం జరిగిందని, కల్లుగీత కార్మిక సంగం జయశంకర్ జిల్లా అధ్యక్షులుగా పనిచేసి బిసి ఉద్యమం బలోపేతానికి కృషి చేసినందుకుగాను ఈ పదవిలో నియమించడం జరిగిందని తెలిపారు.

# ధాన్యం డబ్బులు చెల్లింపులో మరింత వేగం పెంచాలి

**కలెక్టర్ రాహుల్ రాజ్**







**అక్షరవిజేత,పాపన్నపేట :** మెదక్ జిల్లాలో ఇప్పటి వరకు 1,14,077.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి, రూ. 102.84 కోట్ల చెల్లింపులు జరిపినట్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ధాన్యం కొనుగోళ్లల్లో, డబ్బుల చెల్లింపులలో ఇంకా వేగం పెంచాలని,ట్యాగ్ చేసిన మిల్లులకే ధాన్యం తరలించాలన్నారు. కొనుగోళ్ల పర్యవేక్షణ కై పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. పాపన్నపేట మండల కేంద్రంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసిల్దార్ తో కలిసి పరిశీలించారు. ముందుగా కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం ఎంత, అందులో ఎంత మేరకు కొనుగోలు చేసారు. ఇంకా తేమ శాతం రావాల్సిన ధాన్యం ఎంత ఉంది, కొనుగోలు పూర్తి అయిన ధాన్యం వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసారా లేదా, అలాగే కొనుగోలు అయిన ధాన్యం ట్యాగ్ చేసిన మిల్లులకి తరలిస్తున్నారా లేదా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ కి సంబందించి ధాన్యం డబ్బుల చెల్లింపులలో మరింత వేగం పెంచి ముందుకు పోవాలని సూచించారు. గత సంవత్సరం ఇదే నెలలో 10,185 మంది రైతుల నుంచి 61,231.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 4.71 కోట్ల రూపాయలను చెల్లించగా, ప్రస్తుత సీజన్ కి ఇప్పటివరకు 27,252 మంది రైతుల నుండి 1,14,077.960 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ. 102.84 కోట్ల చెల్లింపులు జరిగాయన్నారు. తేమ శాతం వచ్చి కొనుగోలు కి సిద్ధంగా ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం గా జరగాలన్నారు. అదే విధంగా కొనుగోలు కి సంబందించిన రిజిస్టర్ లన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా స్పెషల్ ఇన్స్ పేక్షన్ టీం ను నియమించి పర్యవేక్షణ చేసేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్ కుమార్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితునికి సెల్ ఫోన్ అప్పగింత



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్ పట్టణానికి చెందిన బోమనపల్లి నరసయ్య అనే వ్యక్తి తన మొబైల్ ఫోన్ పోగోట్టుకున్నట్లు కాగజ్ నగర్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సీఐ ప్రేమ్ కుమార్ సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఆ ఫోనును ట్రేస్ చేసి, ఎస్ఐ లక్ష్మణ్ ద్వారా బాధితుడికి అందజేశారు. మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సీఈఐఆర్ పోర్టల్ లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు.

# వైరస్ తెగులు వచ్చిన పంట పొలాలను పరిశీలించిన

**కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి**



**అక్షర విజేత,చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పర్యటించారు. అయ్యవారిపల్లి, వెల్టూరు, చిన్నమారు, పెద్దమరూర్, కొప్పునూరు గ్రామాల, వర్షాల ప్రభావం వల్ల, మరియు బ్లాస్టింగ్ వైరస్ తెగులు వచ్చిన వరి,ఉల్లి, మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడడం జరిగింది. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అపార నష్టం జరిగిన రైతులను గుర్తించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా వారితో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి మండలాల ఇంచార్జ్ గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఆనందు యాదవ్, మాజీ ఎంపీటీసీ తగరం లక్ష్మీ కుర్మయ్య, సీనియర్ నాయకులు వడ్డేమాన్ రామకృష్ణ, ఆటో కుర్మయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పగుళ్లతో మండల పరిషత్ కార్యాలయ భవనం



**అక్షర విజేత బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ భవనం పగుళ్లతో దర్శనమిస్తుంది. చాలా సంవత్సరాల కిందట నిర్మించిన భవనం చాలావరకు పగుళ్లతోనే నిండి ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. నిత్యం జనసంచారం చేసే భవనం ఇలా పగుళ్లతో నిండి ఉండడం వలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు, కార్యాలయ సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి మండల పరిషత్ కార్యాలయ భవనాన్ని మరమ్మత్తులు చేయించాలని వారు కోరుతున్నారు.

# శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని కరపత్రాల విడుదల



**అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 22న చలో కలెక్టరేట్ ముట్టడికి పిలుపునిచ్చారు. అక్టోబర్ 18న హత్యకు గురైన తలాండి శ్రావణి కుటుంబానికి న్యాయం చేయాలని, దోషులకు కఠిన శిక్షలు, ఫాస్ట్ ట్రాక్ కోర్టులో విచారణ, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, 25 లక్షల ఎక్స్గ్రేషియా, ఐదు ఎకరాల భూమి ఇవ్వాలని జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్తమంలో మహిళలు, ఆదివాసి నాయకులు పాల్గొన్నారు.

# పీజి తక్షణ ప్రవేశాలకు ఆహ్వానం



**అక్షర విజేత :** కామారెడ్డి జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) బిచ్కుందలో పిజి కోర్సులు ఎంఎ తెలుగు, ఎంఎ ఇంగ్లీష్, ఎ%శీ%.కం కోర్సులలో తక్షణ అడ్మిషన్లకు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీలో కనీస 50% మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులని కళాశాల పీజి కోఆర్డినేటర్ టి.సంతోష్ తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు తమ ఓర్జినల్ సర్టిఫికెట్లతో పాటు 2100 ప్రాసెసింగ్ ఫీజుకు రాగలరు. చివరి తేదీ 18-11-2025 ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు.

# కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గా బైరీ నవీన్ గౌడ్ నియామకం

బి ఎల్ ఆర్ చేతుల మీదుగా నియమత పత్రాన్ని అందుకున్న బైరి నవీన్ గౌడ్..



**అక్షర విజేత, మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం లోఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమక్షం లో కాప్రా డివిజన్ కార్యకర్తలు నాయకుల అందరి అభిప్రాయం మేరకు కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గా బైరీ నవీన్ గౌడ్ ని శనివారం రోజున ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షం లో కాప్రా డివిజన్ అధ్యక్షుడు గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుంది. అని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువ నాయకులు బైరీ నవీన్ గౌడ్ ను అభినందిస్తూ ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ నుండీ ప్రారంభమైన రాజకీయ ప్రస్థానం బి ఎల్ ఆర్ ట్రస్ట్ ఇంచార్జీ గా సేవలను అందిస్తూ ఎల్లారెడ్డి గూడా గ్రామ సేవా సంఘం అధ్యక్షులు గా విశిష్టమైన సేవలను అందించి, రాజకీయ రంగం లో అనుభవం ఉన్న కుటుంబం నుండి వచ్చిన వ్యక్తి నవీన్ గౌడ్ అని బి ఆర్ ఎస్ పార్టీ కాప్రా డివిజన్ అధ్యక్షులు గా పార్టీ బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన అశాభావం ను వ్యక్తం చేస్తూ నవీన్ గౌడ్ కి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. బైరీ నవీన్ గౌడ్ మాట్లాడుతూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తనపై నమ్మకం ఉంచి కాప్రా డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడుగా నియమించిన సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలుపుతూ బి ఆర్ ఎస్ పార్టీ పటిష్టత కోసం అహర్నిశలు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని కార్యకర్తలను సమన్వయ పరచుకుంటూ పార్టీ నీ బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# మిక్కిలినేని నరేందర్ కుటుంబానికి ఎంపీ రఘురాం రెడ్డి పరామర్శ



**అక్షర విజేత ఖమ్మం:-** కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేందర్ మాతృమూర్తి ప్రమీలారాణి శుక్రవారం మృతి చెందగా.. విషయం తెలుసుకొని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శనివారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల - నరేంద్ర దంపతులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎండి తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన కేఎల్ఆర్

మహేశ్వరం మండల్ మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు అంగోత్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో భూమి పూజ





**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని ఎండి తండా గ్రామపంచాయతీ నూతన భవనానికి శంకుస్థాపన చేసిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, తో పాటు ఈ యొక్క కార్యక్రమంలో మండల మాజీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఆంగోత్ గోపాల్ నాయ,క్ అధ్యక్షతన ఈ యొక్క కార్యక్రమం నిర్వహించరు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏనుగు జంగారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు దసరా నాయక్,గ్రంథాలయ డైరెక్టర్ సేవియా నాయక్, బూత్ అధ్యక్షుడు హరి సింగ్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ నాగేందర్ రవి, వర్తుల రఘుపతి,మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షుడు బంగారిగళ్ళ లాజర్, శివగంగా చైర్మన్ అల్లే కుమార్, మాజీ ఎంపీపీ సునీత అంధ్యానాయక్ ఏఎంసి డైరెక్టర్ అల్లే బిక్షపతి, మండల్ యూత్ అధ్యక్షుడు రాజు,మాజీ సర్పంచ్ రాజు నాయక్, అంగోత్ వినోద్ నాయక్,నేనావత్ గోవింద్ నాయక్, సురేందర్, హనుమంతు, ప్రభువు, రామవత్ మోహన్, రామవాత్ గోపాల్, భాగ్య,చేన్య, మధు, దేవేందర్, జగన్,రామావత్ రవి, ఆంగోత్ హరిసింగ్, అంగోత్ గోపాల్, మేఘ వత్తు హరి, గణేష్,తేజ, అంజి, గోపి, శీను, బన్సీ భాస్కర్, రమేష్, రామ్లా, శివ, ఆర్,శీను, కె, రాములు, కే,మైసయ్య,పి,చందు, ఏ, రాకేష్, జి,రాకేష్, ఏ, అరుణ్,తదితరులు పాల్గొనరు,

# భూమికోసం భుక్తి కోసం ఆదివాసి విముక్తి కోసం బిర్సా పోరాటం చిక్కిరి శ్రీకాంత్

ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండాకి ఘన నివాళి



**అక్షర విజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలో సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ.. ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి వేడుకల సందర్భంగా జార?ండ్ రాష్ట్రంలో జన్మించిన బిర్సా ముండా నవంబర్ 15 1875 తేదీన జన్మించారు అరాచకమైన పాలన బ్రిటిష్ పాలన నడుస్తున్నటువంటి తరుణంలో బ్రిటిష్ వారిని అడవుల్లో ఉన్నటువంటి ఆదివాసుల పైన అనేక అఘైత్యాలు చేసిన సందర్భంలో శిస్తు పేరిట ఆదివాసి మహిళపై అరాచకాలను సృష్టిస్తున్న అన్ని పరిమాణాలకు వ్యతిరేకంగా నాడు బిర్సా ముండా ఆదివాసుల గౌరవం కోసం ఆదివాసుల హక్కు కోసం బ్రిటిష్ వారిని వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించారు భారతదేశంలో బ్రిటిష్ వారికి మొట్టమొదటిగా వ్యతిరేక పోరాటాన్ని ప్రారంభించిన వారిలో బిట్స్ ఆ ముండా యొక్క స్ఫూర్తి అందరూ ఆదర్శప్రాయంగా తీసుకుంటారని తెలియజేస్తూ అతని ఆశయాల సాధన కోసం ఆదివాసులంతా ఏకమై ఆదివాసుల హక్కులను అడవి సంపదను ఈ పకృతిని సంరక్షించేందుకు బాధ్యత మనదని సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్, తెలిపారు,

# అసమానతలు లేని సమాజం కోసం పోరాటం

ఎమ్మెల్సీ సత్యం.

**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి :** ఆర్థిక అసమానతలు అంతరాలు లేని సమాజం కోసం సిపిఐ పోరాడుతోందని సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ అన్నారు. ఖమ్మం లో డిసెంబర్ 26న జరగనున్న సిపిఐ వందేళ్ళ ముగింపు ఉత్సవాల ప్రచార జాత వనపర్తికి చేరుకొంది. సిపిఐ వనపర్తి పట్టణ కమిటీ,ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలోసిపిఐ కార్యాలయం నుంచి పాలిటెక్నిక్ వరకు ఎర్ర బోనాల ప్రదర్శన నిర్వహించి బస్సు జాతకు ఘనస్వాగతం పలికారు. అనంతరం రాజీవ్ చౌక్ లో జిల్లా కార్యదర్శి విజయరాములు అధ్యక్షతన సభ నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. బిజెపి దేశ సంపదను ఆదాని అంబానీలకు కట్టబెడుతూ సమాజంలో ఆర్థిక సమాన తలను మరింత పెంచుతుందన్నారు. మత విద్వేషాలను రెచ్చగొట్టి ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లిస్తుందన్నారు. మతపరమైన చీలిక తెచ్చి రాజకీయ లబ్ధి పొందుతుందని దీనికి వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. సమాజంలో అంతరాలు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుందన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బాల నరసింహ మాట్లాడుతూ. కమ్యూనిస్టు పార్టీ ఏమిచ్చిందని కొందరు ప్రశ్నిస్తుంటారని ప్రజలకు ప్రశ్నించటం, పోరాడటం పరిష్కారం సాధించటం నేర్పింది కమ్యూనిస్టు పార్టీ యే అన్నారు. ఎవరికి కష్టం వచ్చినా, అన్యాయం జరిగిన వారి పక్షాన నిలబడి సిపిఐ పోరాడుతుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ ని బలోపేతం చేయాలన్నారు. ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే వందేళ్ళ ముగింపు ఉత్సవాల్లో పార్టీ శ్రేణులు ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయరాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, జె. చంద్రయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, రైతు సంఘం జిల్లా నేత పృథ్వీనాదం, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ పట్టణ కన్వీనర్ జయమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి కుతుబ్, సిపిఐ పట్టణ మాజీ సహాయ కార్యదర్శి కురుమయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నరేష్, డివిజన్ కార్యదర్శి వంశి, మహిళా నేతలు శిరీష, వెంకటమ్మ, జ్యోతి, అంజనమ్మ, శంకరమ్మ తదితరులు పాల్గొన్నారు. ఆకట్టుకున్న సిపిఐ ఎర్ర బోనాల ప్రదర్శన. సిపిఐ జాత సందర్భంగా ఎర్ర బోనాల ప్రదర్శన వనపర్తి పట్టణ ప్రజలను ఆకట్టుకుంది. కుండలను ఎరుపు రంగుతో అలంకరించి సుత్తె కొడవలి గుర్తులతో సింగారించి, ఎర్ర చీరలు, జెండాలు, కండువాలు ధరించిన మహిళలు సిపిఐ ఎర్ర బోనాలను నెత్తికెత్తుకొని పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. సిపిఐ ఆఫీస్ నుంచి అంబేద్కర్ చౌక్ రాజీవ్ చౌక్ మీదుగా పాలిటెక్నిక్ వరకు ప్రదర్శన సాగింది. పట్టణ ప్రజలు ఎర్ర బోనాలను ఆసక్తిగా తిలకించారు.



# గుర్తుతెలియని అనుమానాస్పద మృతదేహం లభ్యం

ఘటన స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ నరసింహ .

మృతదేహం సమాచారం సేకరించడానికి స్పెషల్ పోలీస్ టీమ్స్ ఏర్పాటు.





**అక్షర విజేత సూర్యాపేట ప్రతినిధి :** సూర్యాపేట రూరల్ పరిధి టేకుమట్ల నుండి ఖమ్మం వెళ్లే జాతీయ రహదారిపై పిల్లలమర్రి శివారులో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం శనివారం సూర్యాపేట రూరల్ పోలీసులు గుర్తించడం జరిగినది, ఈ సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహ తో పాటు సంబంధిత పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు, ఈ మృతదేహానికి సంభందించి సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు, మృతిదేహం యొక్క సమాచారాన్ని తెలుసుకోవడానికి స్పెషల్ పోలీస్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సంఘట స్థలాన్ని క్లూస్ టీం సిబ్బంది, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పరిశీలించి ఆధారాలు సేకరించారు. ఈ మృతిదేహాన్ని ఇక్కడ ఎవరైనా పడేశారా అనే కోణంలో వ్యక్తి యొక్క వివరాలు దర్యాప్తు చేస్తున్నామని త్వరలోనే వివరాలు గుర్తిస్తాము అని ఎస్పీ తెలిపారు.సూర్యాపేట డిఎస్పి, సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో ప్రత్యేక టీమ్స్ పనిచేస్తున్నాయని వివరించారు.

**మృతిదేహం ఆనవాళ్లు**

పురుషుని వయస్సు సుమారు 55 సంవత్సరాలు ఉంటుంది తెల్లని గలచొక్కా బ్లూ జీన్స్ వేసుకుని ఉన్నాడు, ఇలాంటి అనవాళ్లు ఉన్న వ్యక్తి కనిపించకుండా పోయి ఉన్నట్లయితే, ఈ వ్యక్తి యొక్క సమాచారం తెలిసి ఉన్నట్లయితే సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ సెల్: 8712686006 కు సంప్రదించాలని ఎస్పీ తెలిపినారు. ఎస్పీ వెంట సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, సూర్యాపేట రూరల్ ఎస్సై బాలు నాయక్, క్లూస్ టీమ్ సిబ్బంది ఉన్నారు.

# కుటుంబం సమాజానికి మూల స్తంభం



సప్త శక్తి సంఘం కార్యక్రమంమహిళలతో ఘనంగా నిర్వహించిన

ముఖ్య అతిథులు రాజేంద్రనగర్ డివిజన్ కార్పోరేటర్ పొడవు అర్చన జయప్రకాష్

పొదుపు సంఘ మహిళా అధ్యక్షురాలు మంజుల

శ్రీ సరస్వతి విద్యాపీఠం రిటైర్డ్ ఆచార్యులు ఆదిమూలం పద్మా రాణి





**అక్షర విజేత రాజేంద్రనగర్ :** సమాజంలో కుటుంబం మూల స్తంభం అని శ్రీ సరస్వతి విద్యాపీఠం రిటైర్డ్ ఆచార్యులు ఆదిమూలం పద్మా రాణి అన్నారు.శ్రీ సరస్వతి శిశు మందిర్ శివరాంపల్లి పాఠశాల యందు సప్త శక్తి సంఘం కార్యక్రమం మహిళలతో ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాజేంద్రనగర్ డివిజన్ కార్పోరేటర్ పొడవు అర్చన జయప్రకాష్ , పొదుపు సంఘ మహిళా అధ్యక్షురాలు మంజుల శ్రీ సరస్వతి విద్యాపీఠం రిటైర్డ్ ఆచార్యులు ఆదిమూలం పద్మా రాణి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా ఆర్. అనురాధ గవర్నమెంట్ రిటైర్డ్ హెడ్ మాస్టర్ కె. విజయలక్ష్మి ఆర్.ఎస్.ఎస్. సేవికాసమితి సభ్యులు కుటుంబ ప్రబోధన్ గురించి పర్యావరణ పరిరక్షణ అంశాలపై విస్తృతంగా ప్రసంగించారు. కుటుంబం సమాజానికి మూల స్తంభం అని మంచి కుటుంబం విలువలతో పెరిగిన వ్యక్తులే సమాజాభివృద్ధికి పునాది వేస్తారని, పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యతగా స్వీకరించు చిన్నచిన్న చర్యల ద్వారా పెద్ద మార్పు సాధ్యమవుతుందని మహిళలకు ప్రేరణ ఇచ్చారు అదేవిధంగా సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర పై ప్రసంగించారు. కుటుంబంలో స్త్రీ యొక్క పాత్ర క్షమా ,మాతృ, ధైర్య ,వివేకం ఉండాలి. అని ప్రస్తావన చేశారు. ఒక కుటుంబంలోని ఆడ మగ పిల్లల మధ్య వ్యత్యాసం లేకుండా చూడాలని బాగా చదివించి ప్రయోజకులను చేయాలని. మరియు పిల్లల ప్రవర్తన తోటి వారికి సహాయం తదితర అంశాలపై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు కె .శ్రీనివాస్, కమిటీ సభ్యులు శ్రీ పెండ్యాల చంద్రమోహన్ ,సదాల చెంద్రారెడ్డి , గొట్టి అనిల్ , కందాడ జంగారెడ్డి,గుమ్మడి మోహన్ రెడ్డి, ఆచార్యుల బృందం పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం







రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రతి ఒక్కరు పాటుపడాలి.

ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ లో చేప పిల్లలను విడుదల చేసిన మంత్రి తుమ్మల.

**అక్షర విజేత ఖమ్మం:-** పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం మెరుగుగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి, శనివారం ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని లకారం ట్యాంక్ బండ్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి చేప పిల్లలను విడుదల చేసారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో అంతర్గతంగా పారిశుద్ధ్య నిర్వహణ మరింత మెరుగ్గా ఉండాల్సిన అవసరం ఉందని, పారిశుద్ధ్య నిర్వహణలో స్థానిక ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో భాగస్వామ్యం కావాలని అన్నారు. గోల్లపాడు ఛానల్, లకారం చెరువు, డంపు యార్డ్, కలెక్టరేట్, బస్టాండ్ పరిస్థితులను అప్పటి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి అవసరమైన నిధులు మంజూరు చేసుకుని బాగు చేయడం జరిగిందని అన్నారు. రోడ్ల విస్తరణకు ప్రజలు సహకరించాలని, రోడ్ల విస్తరణతో అభివృద్ధి వేగంగా జరుగుతుందని, వ్యాపారాలు బాగుపడతాయని అన్నారు. లకారం చెరువు బాగు చేస్తే ఖమ్మం నగర ప్రజలకు సాయంత్రం సమయంలో ఆహ్లాదంగా గడిపేందుకు ఒక వేదిక దొరికిందని అన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను సైతం అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్లాస్టిక్, చెత్త మురికి కాలువలో వేయడం ద్వారా దోమలు వ్యాప్తి చెంది, మన పిల్లలకే డెంగ్యూ వంటి రోగాలు వస్తున్నాయని, మన సంపాదన మొత్తం ఆస్పత్రుల పాలు అవుతున్నదని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి తెలిపారు. మన పిల్లలను బాగా చదివించుకోవాలని, ఇక్కడ మంచి రెసిడెన్షియల్ పాఠశాలలు, వైద్య, ఇంజనీరింగ్ కళాశాలలు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఖమ్మం ఖిల్లాకు రోప్ వే నిర్మాణం చేస్తున్నామని అన్నారు. ధంసలాపురంకు మురుగునీరు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ లకారం ట్యాంక్ బండ్ లో మంత్రి చేతుల మీదుగా చేప పిల్లలు విడుదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు. మత్సకారులకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వం 100 శాతం సబ్సిడీతో చేప పిల్లలు విడుదల చేస్తుందని అన్నారు. లకారం లో 82500 చేప పిల్లలను విడుదల చేసినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా 3.5 కోట్ల చేప పిల్లలను నీటి వనరుల్లో 224 మత్స్యకార సహకార సంఘాల ఆధ్వర్యంలో విడుదల చేస్తున్నామని తెలిపారు. చెరువులో విడుదల చేసే చేప పిల్లలకు సరైన సమయంలో ఫీడ్ అందే విధంగా చూడాలని, నీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు పాటించాలని, ఖమ్మం నియోజక వర్గం పరిధిలో 17 లక్షల చేప పిల్లలను ఉచితంగా విడుదల చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. చేప పిల్లల విడుదల కార్యక్రమం ద్వారా మార్కెట్లో చేపల లభ్యత పెరుగుతుందని, ప్రజలకు మంచి ప్రోటీన్ ఫుడ్ అందుతుందని, దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకుంటూ మత్స్యకార సహకార సంఘాలు ఎదగాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ప్రమాదాల్లో మృతిచెందిన మత్స్య కార్మికులు కొత్తగూడెం, ధాంసలాపురం కు చెందిన కనకయ్య, రఘునాధపాలెం కు చెందిన మంగయ్య కుటుంబాలకు గ్రూప్ యాక్సిడెంట్ ఇన్సూరెన్ క్రింద రూ. 5 లక్షల చొప్పున భీమా చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జ్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ డా. పి. శ్రీజ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, స్థానిక కార్పొరేటర్ కృష్ణ, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, జిల్లా నీటిపారుదల అధికారి వెంకట్రామ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఇర్రిగేషన్ ఇఇ అనన్య, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# భవిత భవనాల పనులను వెంటనే మొదలు పెట్టాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** నూతనంగా మంజూరు అయిన భవిత భవనాల పనులను వెంటనే మొదలుపెట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ నుండి పాఠశాల భవనాల మరమ్మత్తులు, యూనిఫాం, డ్రాప్ బాక్స్, విద్యుత్తు, టాయిలెట్స్ తదితర అంశాలపై ఎంపిడిఓ, పంచాయతీ రాజ్ , ఇడబ్ల్యుఐడిసి ఏఇ లు, ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్ లు, కేజీబీవి ప్రత్యేక అధికారులు, ప్రధానోపాధ్యాయులతో జూమ్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,నూతనంగా మంజూరు అయిన పెద్దేముల్, తాండూర్, చౌడాపూర్ మండలాల్లో భవిత కేంద్రాలకు వెంటనే పనులు మొదలు పెట్టి పూర్తి చేయాలన్నారు. పాఠశాల భవనాలపై నీరు నిలవకుండా, చెత్త చెదారం లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులకు అనుగుణంగా టాయిలెట్లు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పదవ తరగతి లో మంచి ఫలితాలు వచ్చే విధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ముఖ హాజరు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. మండల విద్యాధికారులు పాఠశాలలను ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహాలకు, పాఠశాలకు నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని పౌరస అధికారాలకు జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డిఇఓ రేణుకా దేవి, పంచాయతీ రాజ్ ఇ.ఇ.ఉమేష్, ఎంఇఓ లు పాల్గొన్నారు.

# సహకార సంఘాలు బలంగా ఉంటేనే రైతులు ఆనందంగా ఉంటారు ఎమ్మెల్యే రేవూరి....





**అక్షర విజేత: హణమకొండ/ఆత్మకూర్ :** సహకార సంఘాలు బలంగా ఉంటేనే రైతులు ఆనందంగా ఉంటారని,ప్రభుత్వ సహకార సంఘాలు బలోపేతం చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆత్మకూరు మండలం పెంచికలపేట పిఎసిఎస్ ఆధ్వర్యంలో నీరుకుల్ల గ్రామంలోని కందిబండ వద్ద ధాన్యం సేకరణ డ్రై షెడ్ కు భూమి పూజ,ఫర్టిలైజర్ గోదాం డ్రై షెడ్ కార్యాలయమునకు భూమి పూజ చేశారు. అలాగే పిఎసిఎస్ చైర్మన్ కంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పెంచికలపేట గ్రామంలో మరియు 72వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా పిఎసిఎస్ పెంచికల పేట నూతన భవనం ప్రారంభోత్సవం (నీరుకుళ్ళ లో) టీ క్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావుతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన 72వ అఖిల భారత సహకార వారోత్సవాల సందర్భంగా జెండాను ఆవిష్కరించి, ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మనకు మనం అభివృద్ధి చేసుకునే వ్యవస్థ సహకార వ్యవస్థ అని, వ్యవసాయ రంగానికి సహకార వ్యవస్థ చాలా అవసరం అన్నారు. దేశ ఆర్థిక పరిస్థితి వ్యవసాయంపై ఆధారపడి ఉందని, సహకార వ్యవస్థ ద్వారానే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, బ్యాంకింగ్, తదితర సేవలు అందిస్తున్నారన్నారు. ఇదే పూర్తిగా తీసుకొని డ్వాక్రా గ్రూపులను చేయించి ప్రోత్సహించి, మహిళా బ్యాంకులు, మహిళా సాధికార లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. మహిళల ఆర్థిక వ్యవస్థ పరకాల మహిళా డైరీ ఏర్పాటుకు కృషి చేస్తుందని, రైతు కుటుంబాలు గౌరవంగా ఉండాలంటే, సహకార సంఘాలు బలోపేతం కావలసి ఉందన్నారు. ఆధునిక వ్యవసాయ యంత్రాలను అందించడం, రైతులకు సాగు విధానం, ఆధునిక వ్యవసాయం, తదితరా అంశాలకు సహకార సంఘాలు తోడ్పడతాయన్నారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకోవాలని, సకాలంలో పెంచికలపేట పిఎసిఎస్ భవనాన్ని పూర్తిచేసి, రైతులకు ఉపయోగపడేలా కృషి చేసినందుకు పాలకవర్గాన్ని అభినందించారు. అభివృద్ధిలో రాజకీయాల్లో వద్దు అని, పనిచేసే వారికి రాజకీయాలకతీతంగా ప్రోత్సహిస్తాను అన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చేస్తున్న ప్రతి పనికి అధికారుల సహకారం ఉండడం వలనే ముందుకు పోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి సి ఓ సంజీవరెడ్డి, నాబార్డ్ డిడిఎం చంద్రశేఖర్, డీసీసీబీ సీఈవో వజీర్ సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం నియోజకవర్గంలో కె.ఎల్.ఆర్ సుడిగాలి పర్యటన










### ఉత్సాహంగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు

### జూబ్లీహిల్స్ నవీన్ యాదవ్ విజయంపై ఆనందోత్సవాలు

**అక్షర విజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ప్రజాసమస్యలు, పార్టీ సంస్థగత ఎన్నికలు, జూబ్లీహిల్స్ విజయంపై హస్తం నేతలతో చర్చించారు. నవీన్ యాదవ్ గెలుపు కోసం కృషి చేసిన నాయకులను అభినందించారు. అనంతరం మహేశ్వరం మండలం ఎండి తండాలో గ్రామపంచాయతీ బిల్డింగ్ కు భూమి పూజ చేశారు. అమీర్ పేటలో కొలువై ఉన్న విశిష్ట దేవాలయం శ్రీ వేంకటేశ్వర స్వామి 17వ బ్రహ్మోత్సవాల్లో పాల్గొని దేవాధీదేవుడికి పూజలు చేశారు. ఇమామ్ గూడ ఫంక్షన్ హాల్ లో జరిగిన పార్టీ కార్యకర్త వివాహానికి హాజరయ్యారు. సాగర్ హైవే రాగన్నగూడలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవీఎస్ హాస్పటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. గుర్రంగూడలో కాంగ్రెస్ సీనియర్ నేత గుర్రం లక్ష్మారెడ్డి,గుండెపోటుతో మరణించటంతో నివాళి అర్పించారు. కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తర్వాత అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుని... కార్యాలయానికి చేరుకుని త్వరలో జరగనున్న సర్పంచ్ ఎన్నికలపై నేతలతో సుధీర్ఘంగా చర్చించారు. కెఎల్ఆర్ వెంట కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రమాయణం

# అమ్మగార్లు.. అయ్యగార్లు



మొదట్లో మా ఇంట్లో వంటకు అయ్యగారు ఉండేవారు. అయితే, మేము మిడిల్ స్కూల్‌కు వచ్చేసరికి అమ్మే వంట చేసేది. ఏరోజూ ఏడెనిమిది మందికి తక్కువ కాకుండా తను వండాల్సి ఉండేది. అయినా.. కొన్ని ప్రత్యేక సందర్భాల్లో వంటల కోసం అయ్యగార్లు, అమ్మగార్లూ వచ్చేవారు. 'ఆడ ఇక మా నాన్న తన అమ్మమ్మకూ, తాతయ్యకూ దత్తపుత్రుడు కనుక వాళ్లిద్దరికీ తద్దినాలు పెట్టేవాడు. అది చాలా ఖర్చు, శ్రమతో కూడిందైనా, నాన్న తన ఎనభై మూడో ఏట చనిపోయేదాకా.. సుమారు తన పద్నాలుగో ఏట నుంచీ.. అంటే డబ్బై ఏళ్లపాటు ఎంతో శ్రద్ధగా ఆబ్దికాలు పెట్టేవాడు. "ఎందుకు నానా ఈ తద్దినం పెట్టడం?!" అని ఓసారి అడిగాను. దానికి నాన్న ఎంతో ఓపిగ్గా.. "మనం రోజూ అన్నం తింటం గద! మరి పై లోకానికి పోయినోళ్లకు ఎవరు పెడతరు?! మనకు ఒక సంవత్సరం అయితె వాండ్లకు ఒకరోజు అన్నట్టు. అందుకోసం వాండ్లకు ఏడాదికొక్కసారి పిండాలు పెట్టాలె. దాన్ని కాకులకో, పక్షులకో పెడుతం. వాండ్లు పక్షుల రూపంల ఒచ్చి తినిపోతరని, అట్ల వాండ్ల దీవెనలు ఉంటయని పెద్దవాండ్ల నమ్మకం!" అని చెప్పాడు. అట్లాగే ఇంకోమాట కూడా చెప్పాడు.. "పెద్దవాండ్ల విశ్వాసం కోసం అది చెయ్యాలె. ఆ పేరుతోటి ఆరోజు ఒక పదిమంది ఆకలితోటి ఉన్నవాండ్లకు భోజనం పెడితే బాగుంటదని నాకనిపిస్తది".. ఆ మాట నాకు ఇప్పటికీ గుర్తుంది. వారం ముందే ఓ జీతగాడిని వెంటపెట్టుకుని వెళ్లి కిరాణా సామాను తెచ్చేవాడు నాన్న. అప్పుడే కాదు.. నాన్న ఎప్పుడు ఇంట్లోకి సామాను తెచ్చినా నాకూ, అక్కకూ చెరో బిస్కట్ ప్యాకెట్ తెచ్చి ఇచ్చేవాడు. మేము వాటికోసమే ఎంతో ఆత్రంగా ఎదురు చూసేవాళ్లం. అదే మాకు చాలా గొప్ప ఔట్ సైడ్ ఫుడ్. అదికూడా తరచుగా ఉండేది కాదు. ఏదైనా ఇంట్లో చేసింది తినడమే! తద్దినం రోజు ఏడింటికల్లా మా పక్కఊరు చాగల్లు నుంచి సింహయ్యగారు, ఆయన కొడుకు కేశవయ్యగారు వచ్చేవారు. ఆరోజు వీలైనంత వరకూ నేను బడి ఎగ్గొట్టడం తప్పనిసరి అని వేరే చెప్పక్కర్లేదుగా! వాళ్లు వస్తూనే మడిపంచెలు కట్టుకుని వంటింట్లో దూరేవారు. అమ్మకు ఒక్క వంట తప్పేది కానీ, మిగతా అన్ని పనులూ పెరిగేవి. ఓ పది రకాల వంటకాల కోసం బోలెడు కూరగాయలు కోసి, మిగతా వంట సామానంతా సిద్ధం చేసి ఉంచేది. వాళ్లు పిలిస్తే చాలు.. "ఏం గావాలె అయ్యగారూ!" అంటూ సిద్ధంగా ఉండేది. దగ్గరి మూడు కుటుంబాల బంధువులు భోజనాలకు వచ్చేవారు. ఇంకా పదిమంది దాకా పనివాళ్లకు, ఆరోజున ఎందరొస్తే అందరు బిచ్చగాళ్లకు భోజనాలు పెట్టడం అమ్మవంతే అయ్యేది. మేము కాస్త పెద్దయిం తరువాత వడ్డనలు చేసేవాళ్లం. అప్పుడు గ్రైండర్లు, మిక్సర్లు లేవు గనుక.. అయ్యగార్లు పెద్దరోటి ముందు కూచుని పప్పు రుబ్బేవారు. వాళ్లు చేసే గారెలు భలే రుచిగా ఉండేవి. మమ్మల్ని వంట చేసేటప్పుడు ఆ దరిదాపులక్కూడా రానిచ్చేవారు కాదు. మాకేమో మగవాళ్లు ఎలా వండుతారో చూద్దామని కుతూహలం. "ఇటు దిక్కు రావొద్దు.. మడి!" అనేవారు. ఇంకొక బ్యాచ్ బ్రాహ్మలు వచ్చి ఏవో మంత్రాలు చదివి నాన్నచేత తద్దినం పెట్టించేవారు. తరువాత అందరం వరుసగా కింద చిన్న చాపల మీద కూచొని.. ముందు విస్తర్లు పరుచుకుని ఉంటే, వాళ్లే వడ్డన చేసేవారు. సింహయ్య గారు అప్పటికే చాలా పెద్దాయన. ఆయనకు వంగడం వచ్చేది కాదు. అన్నిటినీ నిలబడే అంతెత్తునుంచి తపుక్కున విస్తట్లో వేసేవాడు. అయినా మేము భయంతో ఏమీ అనేవాళ్లం కాదు. ఆ తరువాత చాలా ఏళ్లపాటు కేశవయ్యగారు కూడా వచ్చేవాడు. నాన్న చనిపోయాక ఇక మా పుట్టింట్లో తద్దినాలు పెట్టడం ఆగిపోయింది. కొన్నాళ్లకు కేశవయ్యగారు మంచాన పడ్డాడని తెలిసి వెళ్లి చూసొచ్చాను. ఆయన పోయినా ఇప్పటికీ ఆ కుటుంబంతో టచ్‌లోనే ఉన్నాం. మా చిన్నప్పుడు కూనూరు నుంచి లక్ష్మయ్యగారు, వాళ్లన్నయ్య మత్స్యయ్యగారు మా ఇంటికి వచ్చి పోతుండేవారు. "గీ మత్స్యయ్య ఏం పేరు? గీయిన మనిషే గద.. చేప పేరు పెట్టుకున్నడేంది?!" అని అమ్మను అడిగాను. "నీకు కోతి మాటలు బాగ ఎక్కువయినయ్! శ్రీ మహావిష్ణువు దశావతారాలల్ల మొదటిది ఏంది?!" అన్నది అమ్మ. నాకు ఠక్కున గుర్తొచ్చింది. "తిరుపతి, యాదగిరి, సింహాచలం.. అని దేవుని గుళ్లుండే ఊరి పేర్లు పెట్టుకున్నట్టే.. మత్స్యగిరి, వరాహగిరి, కూర్మనాథం అని కూడా పెట్టుకుంటరు" అన్నది అమ్మ. అప్పుడర్థమైంది. ఇంతకూ ఈ మత్స్యయ్యగారి గురించి చెప్పొచ్చేదేంటంటే.. ఈయన ఎప్పుడూ మా అక్కాచెల్లెళ్లిద్దరి మధ్యలో ఏదోఒక గొడవో, పోటీనో పెట్టి తమాషా చూద్దామనుకునేవాడు. మేమేం తక్కువా?! ఆదర్శ అక్కాచెల్లెళ్లం మరి! మాకు పెద్దగా కొట్లాటలే వచ్చేవి కావు. ఆయన మా పుట్టినరోజులు గుర్తు పెట్టుకుని ఒకరోజు ముందుగానే వచ్చేవాడు. పుట్టినరోజంటే పెద్దగా కేక్ కట్‌చేయడం, స్నేహితుల్ని పిలవడం, సెలెబ్రేట్ చేయడం లాంటివి మాకు తెలియదు. ఆరోజు తలంటు పోసుకోవడం, ఉన్నంతలో కొత్త బట్టలు వేసుకోవడం చేసేవాళ్లం. అమ్మ ఏదైనా స్వీట్ చేసేది. ఈ మత్స్యయ్యగారు రాగానే.. "పోయినేడు మీ చెల్లె పుట్టినరోజుకు లడ్డూలు చేయించింది అమ్మ. మరి నీ పుట్టినరోజుకు ఏం చెయ్యాలె చెప్పు?! మీ అమ్మను అడుగు" అంటూ అక్కను రెచ్చగొట్టేవాడు. ఇక అక్క లడ్డూలు చేయించమని అమ్మ వెంటపడేది. ఆ తరువాత వచ్చే నా పుట్టినరోజు కూడా అంతే! "మీ అక్క పుట్టినరోజుకు లడ్డూలు చేసిన్రు. నీకు గూడ గవ్వే అయితె ఏం బావుంటది?! మంచిగ మైసూర్ పాక్ చేయించుకో.. అమ్మ తోటి చెప్పుపో!"

# ఉమామహేశ్వరి దేవాలయంలో కార్తీక సందడి!

### పి.రమాదేవి తిరుపతి రెడ్డి పుణ్య దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, కార్తీక దీపాలు!!





**అక్షర విజేత ,శివంపేట :** శివంపేట మండల కేంద్రంలో కొలువైన పురాతన ఉమామహేశ్వర స్వామి ఆలయంలో వేద పండితులు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో రుద్రాభిషేకం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పట్లోళ్ల రమాదేవి తిరుపతిరెడ్డి పుణ్య దంపతుల సహకారంతో లక్షదీపార్చన నిర్వహించారు. లక్ష కార్తీకదీప లు వెలిగించడంతో ఆలయ పరిసరాలు దీపాల కాంతులతో వెలిగి పోతూ అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఉమామహేశ్వర స్వామి దేవాలయమునకు వచ్చిన భక్తులకు పబ్బ స్వరూపారాణి రమేష్ గుప్త పుణ్య దంపతులు, మరియు పట్లోళ్లరమాదేవి తిరుపతి రెడ్డి పుణ్య దంపతులు. దర్శనమునకు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల అన్నపూర్ణాదేవి, గోవిందరాజ్ గుప్తా పుణ్య దంపతులు మరియు పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు, శివంపేట గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జాయ సేనాపతి

### చారిత్రక కాల్పనిక నవల



నీలాంబ ఉరివేసుకుని చనిపోయిన మరునాడే.. కళామందిరానికి వచ్చింది లలితాంబ. వెళ్లి దూరంగా కొందరు మహిళా కవయిత్రుల మధ్య కూర్చుంది. ఎక్కడో ఇద్దరి చూపులూ కలుసుకున్నాయి.. విడిపోయాయి. ఇద్దరి మధ్య పూర్తి నిశ్శబ్దం! అదొక నృత్త విన్యాసం.. దాని అర్థం ఆ పరమేష్టికే తెలియాలి!! జీవితం.. కనీసపు శారీరకతృష్ణ కూడా తీరని ఓ ఎండిన మోడుగానే బతుకు ముగిసిపోతుందా!? నీలాంబక్కను తల్పంపై అలా చూసేసరికి ఆరోజు లలితాంబ చేతిని తన గుండెకు తాకించడం తప్పయిందా?.. అప్పటికే తమమధ్య ఆమె కోరుకున్న భోగినీ పండుగ జరిగినట్లు భావించి ఆ సంతోషంలో.. శారీరక బాధల నుంచి విముక్తి కోరుకుని ఉరి వేసుకుందా!? అది కూడా ఖర్మకొద్దీ ఆ రోజునే.. ప్చ్! నీలాంబ మరణం కలిగించిన లోలోన ఘర్షణను మర్చిపోవడానికి అన్నట్లు ఈ పెళ్లిపనులు మీదికెత్తుకున్నాడు జాయచోడుడు. రాత్రింబవళ్లు మరో ఆలోచన రాకుండా అన్నీ తానై నిర్వహిస్తున్నాడు. కాకతీయ సామంత రాజ్యాలన్నీ కూడా గణపాంబ వివాహం తెచ్చిన ఉత్సవ వాతావరణంతో సంబరాలను జరుపుకొంటున్నాయి. సంబరాలతో పులకించిపోతోంది అనుమకొండ మహానగరం. నగరమంతా చలువ తాటాకులతో పెళ్లిపందిరులు వేస్తున్నారు. ఇక కాకతీయకోట, అందులో ఉన్న నియోగాలు, భవనాలు, రాజప్రాసాదాలు, రాజనగరి అన్నిటా సంతోష సందడులే. రాజనగరి మరీమరీ వెలిగిపోతోంది. రాజ్యమంతటా ఆనందసంద్రాలు పొంగి పొరలుతున్నాయి. పెళ్లి బరువు బాధ్యతల నడుమ కాబోయే కాకతీయ వారసులపై ఓ కన్నేసి ఉంచాడు జాయచోడుడు. ముఖ్యంగా పెద్ద మేనల్లుడు రుద్రమదేవుడు, రెండవ మేనల్లుడు మురారిదేవుడు.. వాళ్లిద్దరి కదలికలు, ఉత్సాహ ఉద్వేగాలు.. పెళ్లి సంబరాల్లో వాళ్ల ఆటపాటలు.. అన్నీ పరిశీలిస్తున్నాడు. హరిహరుడు, మురారి విసురునాడులోని గురుకులంలో యుద్ధవిద్యలు అభ్యసిస్తుండగా.. హరిహరుడు కాలధర్మం చెందాడు. మురారి అక్కడే చదువు కొనసాగిస్తున్నాడు. గణపాంబ పూర్తిగా రాజప్రాసాదంలోనే రాజగురువుల వద్ద చదువుకుంటుండగా.. రుద్రమదేవుడు త్రిపురాంతకం గోళకిమఠంలోని విద్యాకేంద్రంలో చదువుతున్నాడు. చదువుతోపాటు యుద్ధవిద్యల్లో కూడా నిష్ణాతుడని విన్నాడు. జాయచోడుని నాజూకు శరీరం రాలేదు గానీ.. అందంలో మేనమామకు తీసిపోడు మురారి. చుట్టూ పదిమంది మిత్రులను వెంటేసుకుని ఎప్పుడూ ఘొల్లుఘొల్లున నవ్వుతూ కేరింతలలో కనిపిస్తున్నాడు మురారి. రుద్రమదేవుడి పక్కన కూడా ఉన్నారు మిత్రులు.. కాదుకాదు అంతా మిత్రురాళ్లు! ఆశ్చర్యపోయాడు. రుద్రమదేవుడు.. గణపతి %-% సోమల దంపతుల ద్వితీయ సంతానం. చూపులకు ఏదో వింత శరీరుడిలా తోచాడు జాయచోడునికి. కాకతీయవంశానికి కాబోయే వారసుడు.. అతని ఆహార్యం వింతగా ఉంది. కంచుకంపై బంగారపు కవచం ధరించాడేమిటి? పరీక్షగా చూస్తే.. అది వక్షస్థలాన్ని నొక్కిపెడుతున్నట్లు! మరింత పరీక్షగా చూస్తే.. చూడకూడని యుక్తవయస్కురాలి యువ సమున్నతాలను దాచడానికి ప్రయత్నం చేస్తున్నట్లుగా తోచింది. సాధారణంగా యుద్ధవీరులైన మహిళలు అలాంటి కవచాలను ధరిస్తారు. కానీ యువ రారాజు, యుద్ధరంగంలో ఉన్నట్లు అక్క పెళ్లిసంబరాలలో దుస్తులపై కవచం ధరించడం ఏమిటి?! రుద్రమదేవుని జనన సమయంలో రాజ్యంలో చెలరేగిన వాద ప్రతివాదాలు గుర్తొచ్చాయి జాయచోడునికి. చతుష్పథం వద్ద మిత్రుల చర్చలు కళ్లముందు కదలాడాయి. ఇతనికోసమా అప్పట్లో రాజ్యమంతా అట్టుడికిపోయింది?! ఇతనా కాబోయే చక్రవర్తి? ఇతనా పరిణత రాజకీయవేత్త, రణరంగ నిపుణుడు, ఆయన కలలోకి వచ్చినా శత్రువు గుండె ఆగి మరణిస్తాడని కవులు కీర్తించే గణపతిదేవుని వారసుడు? అతణ్ని ఎగాదిగా చూసి జాయచోడుని ఆనందం ఆవిరైపోయింది. అప్పుడే రుద్రమదేవుడు కూడా జాయచోడుణ్ని పరిశీలనగా చూస్తున్నాడు. తననే చూస్తున్న రుద్రమదేవుణ్ని చూసి పలకరింపుగా నవ్వాడు జాయచోడుడు. అతను తిరస్కారంగా చూసి మూతి తిప్పుకొని వెళ్లిపోయాడు.

**దిమ్మెరపోయాడు జాయచోడుడు. వీరయువకుడు అలా మూతి తిప్పడం!??**

అభినయాలు ఎన్నిరకాలో, ప్రతి శరీరభాగ కదలికలు ఎలా ఉండాలో సప్రమాణంగా చెప్పగల మహానాట్యకారుడు జాయచోడుడు విభ్రాంతి చెందాడు. ఆ మూతి తిప్పడం?? ఎటువెళ్లినా.. ఏమి చేస్తున్నా.. ఆ మూతి తిప్పుడు దృశ్యమే మరీమరీ జాయచోడుని కళ్లముందు కదలాడుతోంది. అతనిపై దృష్టిపెట్టాడు జాయచోడుడు. అతడు ఎవ్వరితో కలవడంలేదు. పక్కన ఇద్దరు పరిచారికలు అన్నీ సమకూరుస్తూ అతని వెన్నంటి ఉన్నారు. 'వెన్నంటి ఉన్నారు' అనే కంటే.. ఎవ్వరినీ కలవకుండా కాపలా కాస్తున్నారు అనొచ్చు. వెలనాడు కార్యాలయంలోనే పనిచేస్తూ జాయచోడుడు అనుమకొండ వచ్చిన నాటినుంచి తిరిగి ఆయన ఆంతరంగిక వార్తాహరుడుగా వ్యవహరిస్తున్న వృద్ధుడైన అంకమరట్టని పిలిచి రుద్రమదేవుని కదలికలు పరిశీలించమన్నాడు. మరునాడు అంకమరట్ట చెప్పాడు చెవిలో.. "యువరాజుగారిలో అబ్బాయి కంటే అమ్మాయి లక్షణాలు ఎక్కువగా ఉన్నాయని యువకులే నవ్వుకుంటున్నారు. పైగా యువరాజుగారు యువకుల చెయ్యి తగిలినా చిరాకు పడిపోతున్నారట మహారాజా! ఇక భుజంపై చెయ్యి వేస్తే యుద్ధమేనట!". చలువపందిళ్లు వేస్తున్నచోట ఉన్నాడు రుద్రమదేవుడు. యువకులంతా కబుర్లు చెప్పుకొంటూ పనిచేస్తుంటే.. అతను మాత్రం ఇద్దరు చెలికత్తెల మధ్య చెంపకు చెయ్యి ఆన్చి విస్ఫారిత నేత్రాలతో చూస్తున్నాడు. చెలికత్తెలు ఏదో చెప్తున్నారు. ముగ్ధ మనోహరంగా అచ్చమైన తెలుగింటి ఆడపిల్లలా నవ్వుతున్నాడు. నవ్వుతున్నప్పుడు ఆ బుగ్గలపై బుజ్జిబుజ్జి చొట్టలు చూడముచ్చటగా కనిపించీ కనిపించకుండా వచ్చి పోతున్నాయి. జాయచోడుని మనసంతా విచారం అలుముకుంది. రుద్రమదేవుడు కేవలం స్త్రీ అయితే ఎంత కన్నులపండువగా ఉంటుంది! తల్లిలా ఛాయ తక్కువైనా.. అందానికి తిరుగులేదు!!

**భగవంతుడా.. బావగారికి ఎంత పెద్ద పరీక్ష పెట్టావయ్యా!!**

ప్చ్.. బావగారితో వీడి గురించి చర్చించాలి అనుకుంటూ గణపాంబ ఉన్న మందిరంలోకి ప్రవేశించాడు. ఎదురుగా గణపాంబను అలంకరిస్తున్నారు సైరంధ్రులు, పుష్పలావికలు. సహకరిస్తూ హాస్యమాడుతున్న మిత్రురాళ్లు, బంధువుల్లోని యువతులు. అదొక యువ యవ్వన కెరటాలు ఎగసిపడుతున్న సంద్రం. ఆ మందిరమంతా విరిసిన నవ్వుల నవ సుమపరిమళంతో పల్లవించి ప్రవహిస్తోంది. 'తను ఆ యవ్వనప్రాయపు సవ్వడులను దాటిపోయాడేమో..' పలకరింపుగా నవ్వి వెనుదిరిగాడు. "మామా.." పిలిచింది గణపాంబ. ఆగి వెనుదిరిగి చూశాడు. గణపాంబ ఆత్మీయంగా పరిగెత్తుకు వచ్చింది. "వీడు.. నా తమ్ముడు. రుద్రమదేవుడు!". "ఆరోజు తండ్రిగారు పరిచయం చేశారుగా పెద్దతల్లి. కానీ, మాట్లాడలేదు" అన్నాడు రుద్రమదేవుణ్ని ఎగాదిగా చూస్తూ. "రుద్రా.. జాయచోడదేవుడు మామ. వినే ఉంటావు. దైవం ప్రసాదించిన మామ. ఎవరికోగానీ, ఇలాంటి మామ దొరుకడు. మహాయోధులు, మహానాట్యకారులు కూడా. అంతేకాదు తండ్రిగారికి అత్యంత నమ్మకస్తులు.." గొప్పగా చెప్పింది గణపాంబ. "విన్నాను. విన్నాను. పిఠాపుర యుద్ధంలో తండ్రిగారికి ఆయుధం అందించిన తీరు తండ్రిగారు ఎప్పుడూ చెబుతుంటారు. త్రిపురాంతకంలో మా యుద్ధగురువులు కూడా మామ ప్రతిభను పాఠాల వేళ ప్రస్తావిస్తుంటారు. ఇప్పుడు దగ్గరగా చూస్తున్నాను'' అన్నాడు రుద్రమదేవుడు తిప్పుకొంటూ. అతని గొంతు.. హతవిధీ! ఎంత అన్యాయం చేశాడు దేవుడు. గొంతుకూడా స్త్రీలాలిత్యంతో ఎంత శ్రావ్యంగా ఉంది! రాత్రి ఆంతరంగిక మందిరంలో గణపతిదేవుడితో అన్నాడు జాయచోడుడు. "రుద్రమదేవుడి అంశంలో.. దేవుడు అన్యాయం చేశాడు బావగారు!". పెళ్లి ఏర్పాట్లలో చాలా అలసిపోయినట్లు ముఖం పెట్టాడు గణపతిదేవుడు. "వాడు.. అక్కడే ఇంకా బాగాచదివి ప్రవర్ధిష్ణువు కావాలి. కానీ, అక్కపెళ్లి చూడాల్సిందేనని పట్టుబట్టి మరీ వచ్చాడు. ప్చ్! నిద్ర వస్తోంది జాయా.."

## ఎముకల నుంచి టక్ టక్‌మని శబ్దం వస్తుందా.. ఇదే కారణం.. ఈ ఫుడ్స్ మానేయకుంటే డేంజరే!



కూర్చున్నా, లేచినా కాస్త కదిలినా ఒంట్లోని ఎముకల నుంచి టక్ టక్ మనే క్రాక్ అవుతున్న శబ్ధం వస్తుంటుంది. చాలా మంది దీన్ని లైట్ తీసుకుంటుంటారు. కానీ ఇది త్వరలోనే మీరు అనారోగ్యం బారిన పడబోతున్నారని తెలిపే సంకేతం. ఒంట్లో వాతం ఎక్కువైతే ఎముకల నుంచి ఇలాంటి శబ్ధం వస్తుంటుంది. అంతేకాదు అధిక వాతం వల్ల కలిగే సమస్యలు, అవి కీళ్ళ నొప్పులు, ఎముకల రాపిడి వంటివి, రోజువారీ జీవితాన్ని ఇబ్బందికరం చేస్తాయి. ఇలాంటి సమస్యలున్న వారు రాత్రి భోజనాన్ని త్వరగా పూర్తి చేయడం జీర్ణవ్యవస్థ ఆరోగ్యానికి ఎంతగానో దోహదపడుతుంది. ఈ అలవాటు శరీరానికి ఆహారాన్ని సరిగా జీర్ణం చేసుకునేందుకు తగిన సమయాన్ని అందిస్తుంది. వాతం ఉన్నవారు రాత్రి భోజనాన్ని ముందుగానే చేయడం మంచిది. ఇది జీర్ణవ్యవస్థకు ఆహారాన్ని సమర్థవంతంగా జీర్ణం చేసేందుకు తగిన సమయాన్ని ఇస్తుంది. కడుపులో ఆహారం చేరడం, జీర్ణం కావడం, పోషకాలను శోషించడం వంటి ప్రక్రియలను సులభతరం చేస్తుంది. అలాగే, రాత్రి భోజనం తర్వాత మరుసటి రోజు ఉదయం అల్పాహారం వరకు ఎక్కువ సమయం లభించడం వల్ల జీర్ణవ్యవస్థ స్వీయ-మరమ్మత్తు చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. దీనివల్ల జీర్ణ సమస్యలు తగ్గి, శరీరం ఆరోగ్యంగా ఉంటుంది.

### నిద్ర నాణ్యతలో మెరుగుదల

రాత్రి త్వరగా భోజనం చేయడం నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. భోజనం, నిద్ర మధ్య కనీసం మూడు గంటల వ్యవధి ఉండటం వల్ల శరీరం ఆహారాన్ని జీర్ణం చేసుకుని విశ్రాంతి స్థితిలోకి వెళ్తుంది. ఆలస్యంగా భోజనం చేస్తే, జీర్ణ ప్రక్రియ నిద్రను భంగం చేసి, నిద్రలేమి సమస్యను తెచ్చిపెడుతుంది. కాబట్టి, గాఢ నిద్ర కోసం రాత్రి భోజనాన్ని సాయంత్రం 7 లేదా 8 గంటలలోపు పూర్తి చేయడం మంచిది.

### వాత సమస్యలు

శరీరంలో వాతం అధికంగా ఉన్నప్పుడు కీళ్ళ నొప్పులు, ఎముకల నుండి శబ్దాలు, మోకాళ్ళలో జిగురు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ సమస్యలు ఎముకల రాపిడికి దారితీసి తీవ్ర నొప్పిని కలిగిస్తాయి. అధిక వాతం వల్ల కలిగే అసౌకర్యాన్ని తగ్గించడానికి సహజమైన చిట్కా ఒకటి ఉంది, దీనిని 15 రోజుల పాటు క్రమం తప్పకుండా అనుసరిస్తే గణనీయమైన ఉపశమనం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు.

### కడుపు ఉబ్బరం

వాతం జీర్ణవ్యవస్థలో చిక్కుకోవడం వల్ల కడుపు ఉబ్బరం ఏర్పడుతుంది. ఇది కడుపులో బరువుగా, ఉబ్బిన భావనను కలిగిస్తుంది. కొన్ని సందర్భాల్లో, కడుపు పరిమాణం పెరిగినట్లు కనిపిస్తుంది, దీనిని డిస్టెన్షన్ అంటారు. ఇది ఇరిటబుల్ బౌల్ సిండ్రోమ్ (%×దీూ%) వంటి జీర్ణ సమస్యల వల్ల తీవ్రమవుతుంది.

### వాత నొప్పులకు సహజ చిట్కా

సొంఠి 50 గ్రాములు, మెంతులు 50 గ్రాములు, వాము 50 గ్రాములు తీసుకుని, వీటిని కలిపి మెత్తని పొడిగా చేయాలి. ఈ పొడిని రోజూ ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక టీస్పూన్ కలిపి తాగాలి. రుచి కోసం కొద్దిగా తేనె లేదా బెల్లం పొడి జోడించవచ్చు. డయాబెటిస్ ఉన్నవారు బెల్లం జోడించకుండా, తేనెను మితంగా ఉపయోగించడం లేదా సాదా పొడిని తీసుకోవడం మంచిది. ఈ చిట్కా కీళ్ళ నొప్పులు, వాత సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది.

### వాతం పెంచే ఆహారాలు

### అధిక ఫైబర్ ఆహారాలు

బీన్స్, బ్రోకలీ, క్యాబేజీ, కాలీఫ్లవర్, ఆస్పరాగస్, బ్రస్సెల్స్ స్ప్రౌట్స్ వంటి అధిక ఫైబర్ ఆహారాలు వాతాన్ని పెంచుతాయి. ఇవి రాఫినోస్ అనే కాంప్లెక్స్ షుగర్‌ను కలిగి ఉంటాయి, ఇది చిన్న ప్రేగులలో జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో బ్యాక్టీరియా ద్వారా విచ్ఛిన్నమవుతుంది, ఫలితంగా హైడ్రోజన్, కార్బన్ డయాక్సైడ్, మీథేన్ వాయువులు ఏర్పడతాయి.

### లాక్టోస్ కలిగిన ఆహారాలు

పాలు, జున్ను, ఐస్‌క్రీమ్ వంటి డైరీ ఉత్పత్తులలో లాక్టోస్ ఉంటుంది. లాక్టేస్ ఎంజైమ్ లోపం ఉన్నవారిలో (లాక్టోస్ అసహనం) ఈ ఆహారాలు వాతాన్ని పెంచుతాయి. లాక్టోస్ జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో బ్యాక్టీరియా ద్వారా ఫెర్మెంట్ అవుతుంది, దీనివల్ల వాతం ఏర్పడుతుంది.

### ఫ్రక్టోస్, సార్బిటాల్ కలిగిన ఆహారాలు

ఆపిల్, పీచ్, బనానా, రైసిన్స్ వంటి పండ్లలో ఫ్రక్టోస్, సార్బిటాల్ అనే సహజ చక్కెరలు ఉంటాయి, ఇవి కొందరిలో జీర్ణం కాక వాతాన్ని పెంచుతాయి. సార్బిటాల్ చక్కెర రహిత గమ్, క్యాండీలలో కూడా ఉంటుంది, ఇది పెద్ద ప్రేగులలో ఫెర్మెంట్ అవుతుంది.

### కార్బోనేటెడ్ పానీయాలు

సోడా, బీర్, స్పార్క్లింగ్ వాటర్ వంటి కార్బోనేటెడ్ పానీయాలు గాలిని జీర్ణవ్యవస్థలోకి పంపుతాయి, దీనివల్ల త్రేన్పులు, ఉబ్బరం పెరుగుతాయి. ఈ పానీయాలు అధిక గాలిని మింగడానికి కూడా కారణమవుతాయి.

### గ్లూటెన్ కలిగిన ఆహారాలు

గోధుమలు, బార్లీ, రై వంటి గ్లూటెన్ కలిగిన ధాన్యాలు సెలియాక్ వ్యాధి లేదా గ్లూటెన్ సెన్సిటివిటీ ఉన్నవారిలో వాతాన్ని పెంచుతాయి. ఈ ఆహారాలు జీర్ణం కాకుండా పెద్ద ప్రేగులలో ఫెర్మెంట్ అవుతాయి.


## కంటి ఆరోగ్యం కోసం ఖచ్చితంగా ఈ పండ్లు తినాల్సిందే

కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుంది. కొన్ని ప్రత్యేకమైన పండ్లు జుట్టు, చర్మం వంటి వాటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరమైన పోషకాలను అందించడంతో పాటు కంటి చూపును కూడా మెరుగుపరుస్తాయి. కంటి సమస్యలను తగ్గించుకోవడానికి సహాయపడే పండ్లను తీసుకోవడం ద్వారా మీరు మీ కంటి ఆరోగ్యాన్ని పెంపొందించవచ్చు. అలాంటి కొన్ని పండ్ల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. మామిడి పండ్లలో ఉండే బీటా కెరోటిన్ వల్ల అది శరీరంలో విటమిన్ ఏగా మారుతుంది. విటమిన్ ఏ కంటి ఆరోగ్యానికి ఎంతో అవసరం. దీని వల్ల కంటి వెలుగు మెరుగుపడుతుంది. మామిడి పండ్లు తింటే రేచీకటి సమస్యలు, కంటి కురులు తగ్గిపోతాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని పెంచేందుకు సహాయపడతాయి. బొప్పాయిలో పుష్కలంగా ఉండే విటమిన్ సి, విటమిన్ ఇ, బీటా కెరోటిన్ కంటి ఆరోగ్యానికి బాగా ఉపయోగపడతాయి. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడే ప్రక్రియలను ప్రోత్సహిస్తాయి. బొప్పాయి తినడం వల్ల కంటి సంబంధిత వ్యాధులు తగ్గుతాయి. అలాగే కంటి వెలుగును పెంచడంలో కూడా సహాయపడతాయి. కివీలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఈ విటమిన్ కంటిలోని రక్తనాళాలను ఆరోగ్యంగా ఉంచుతుంది. కివీ పండ్లు కంటిలోని రక్త ప్రసరణను పెంచి.. కంటి సమస్యలు దూరం చేయడంలో సహాయపడతాయి. కివీ తినడం ద్వారా కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నేరేడు పండ్లలో బీటా కెరోటిన్ అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ ఎగా మారి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఈ పండ్లు కంటి సంబంధిత సమస్యలను తగ్గించడంలో, దృష్టి సమస్యలను నివారించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలు అధికంగా నీటిని కలిగి ఉంటాయి. ఈ పండ్లు కంటిని హైడ్రేటెడ్‌గా ఉంచటంలో కీలకమైనవి. పుచ్చకాయలు తింటే కంటి సమస్యలు తగ్గిపోతాయి. ఇవి పొడి కన్నుల సమస్యను తగ్గించడంలో కూడా సహాయపడతాయి. అరటి పండ్లలో విటమిన్ ఏ, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది.



అరటి పండ్లు కంటి న్యూట్రియంట్స్‌ని పునరుద్ధరించడంలో సహాయపడతాయి. ఇవి కంటి సంబంధిత సమస్యలను కూడా తగ్గిస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ రుచికరమైన పండు.. ఇది విటమిన్ సి పుష్కలంగా కలిగి ఉంటుంది. ఈ పండులోని పోషకాలు కంటి ఆరోగ్యాన్ని పటిష్టం చేస్తాయి. డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల కంటి వెలుగు పెరిగి కంటి సమస్యలు తగ్గిపోతాయి. సీతాఫలం ఎంతో రుచికరమైన పండు. ఇందులో విటమిన్ బి, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. వీటి వల్ల కంటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. సీతాఫలం కంటి ఆరోగ్యాన్ని పరిరక్షించే పోషకాలను అందిస్తుంది. సిట్రస్ పండ్లు కూడా కంటి ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరమైనవి. నారింజ, నిమ్మ, జామ, ద్రాక్ష వంటి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఈ పండ్లు కంటి కీళ్లను కాపాడటంలో, దృష్టి సమస్యలు తగ్గించడంలో సహాయపడతాయి. సిట్రస్ పండ్లలోని యాంటీఆక్సిడెంట్లు కంటిని ఆరోగ్యంగా ఉంచుతాయి. కంటి ఆరోగ్యం నిరంతరం కాపాడుకోవాలి. అందుకు సరైన ఆహారం, ముఖ్యంగా పండ్లు తీసుకోవడం చాలా అవసరం. మామిడి, బొప్పాయి, కివీ, నేరేడు, పుచ్చకాయలు వంటి పండ్లను ఆహారంలో చేర్చుకుంటే కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చు. ఈ పండ్లను ప్రతిరోజూ తీసుకోవడం ద్వారా కంటి సంబంధిత సమస్యలు తగ్గిపోతాయి.

## జుట్టు సమస్యలతో ఇబ్బంది పడుతున్నారా..? ఇలా చేయండి.. మంచి రిజల్ట్ ఉంటుంది..!



ప్రతి ఒక్కరికీ మంచిగా, ఒత్తుగా జుట్టు ఉండాలని ఉంటుంది. కానీ ఇప్పుడున్న లైఫ్‌స్టైల్, సరైన తిండి తినకపోవడం, టెన్షన్ల వల్ల చాలా మందికి జుట్టు సమస్యలు వస్తున్నాయి. కొందరికైతే చిన్న వయసులోనే జుట్టు ఊడటం, తెల్లబడటం జరుగుతోంది. దీనికి మంచి పరిష్కారం మందార పువ్వు. ఇది జుట్టు ఆరోగ్యాన్ని పెంచుతుంది. చిన్న వయసులోనే జుట్టు నెరిసిపోవడం, తెల్లగా మారడం, బలహీనంగా ఉండటం వంటి సమస్యలు వస్తాయి. మందార పువ్వులో ఉండే విటమిన్లు, అమైనో ఆమ్లాలు, పోషకాలు జుట్టును బలంగా చేయడానికి, పెరగడానికి సహాయపడతాయి. మందార పువ్వు జుట్టు మొదళ్లను గట్టిగా చేసి వాటికి రక్షణ ఇస్తుంది. దీనిలో ఉండే పోషకాలు జుట్టుకు కావలసిన ప్రోటీన్ ను అందించి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మందార పువ్వు చుండ్రును తగ్గించడంలో కూడా బాగా పని చేస్తుంది. చుండ్రు వల్ల తల దురదగా ఉండటం, జుట్టు పాడవడం జరుగుతుంది. మందార పువ్వు ఈ సమస్యను తగ్గించి తలని శుభ్రంగా ఉంచుతుంది. ఇది జుట్టుకు చాలా మంచిది. కొన్ని మందార పువ్వులు తీసుకొని మెత్తగా రుబ్బి రసం తీయాలి. ఈ రసంలో కొంచెం పెరుగు, కొద్దిగా కాఫీ పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 45 నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. ఇలా చేస్తే జుట్టు బలంగా మారుతుంది.. తెల్ల జుట్టు కూడా నల్లగా మారే అవకాశం ఉంది. మందార పువ్వులు, ఆకులు నీటిలో వేసి మరిగించాలి. ఆ నీరు చల్లారిన తర్వాత జుట్టు కడగడానికి ఉపయోగించాలి. ఇలా చేస్తే జుట్టు శుభ్రంగా ఉంటుంది, చుండ్రు సమస్యలు తగ్గుతాయి. మందార పువ్వులో ఉండే పోషకాలు, ముఖ్యంగా విటమిన్ సి, అమైనో ఆమ్లాలు జుట్టు బాగా పెరగడానికి సహాయపడతాయి. ఇవి జుట్టును బలంగా చేసి దాని కుదుళ్లను గట్టిపరుస్తాయి. జుట్టు లోపలి నుండి ఆరోగ్యంగా ఉండటానికి మందార పువ్వులోని పోషకాలు చాలా ముఖ్యం. జుట్టు సమస్యలు వచ్చినప్పుడు మందార పువ్వు ఒక మంచి, సహజమైన పరిష్కారం. ఇది జుట్టును బలంగా చేయడమే కాకుండా చుండ్రును కూడా తగ్గిస్తుంది. జుట్టు పెరగడానికి, ఆరోగ్యంగా ఉండటానికి మందార పువ్వు ఒక అద్భుతమైన సహజ చిట్కా. మందార పువ్వు జుట్టు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైన సహజమైన మందు. మంచి ఆహారం తీసుకుంటూ మందార పువ్వును వాడితే జుట్టు బలంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఇది జుట్టు పెరగడానికి, చుండ్రు తగ్గడానికి, జుట్టు శుభ్రంగా ఉండటానికి బాగా సహాయపడుతుంది. మందార పువ్వు జుట్టుకు చాలా మంచిదైనా.. మొదటిసారి వాడేటప్పుడు కొంచెం జాగ్రత్తగా ఉండాలి. కొందరికి ఇది పడకపోవచ్చు, దురదలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి జుట్టు మొత్తానికి పెట్టే ముందు కొంచెం చర్మం మీద రాసి చూడాలి. ఏ ఇబ్బంది లేకపోతేనే వాడాలి.

## పాలబువ్వ మీకూ ఇష్టమా..? ఇకపై తినే ముందు ఈ విషయం గుర్తుంచుకోండి..



మిల్క్ రైస్ మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. కాబట్టి దీని ప్రయోజనాలు ఏమిటో? దీనిని ఎందుకు తినాలో? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిదో ఇక్కడ తెలుసుకుందాం.. ఆరోగ్యం బాగోలేనప్పుడు మాత్రమే చాలా మందికి పాలు తాగే అలవాటు ఉంటుంది. కానీ మీరు తెలుసుకోవాల్సిన ముఖ్య విషయం ఏమంటే.. మరిదేనిలోనూ లభించనంత పోషకాలు పాలల్లో మాత్రమే లభిస్తాయి. మిల్క్ రైస్ మీరెప్పుడైనా తిన్నారా? దీన్ని తయారు చేయడం కూడా చాలా సులభం. అందువల్ల రోజుకు కనీసం ఒక్కసారైనా పాలు తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందొచ్చు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ పాలు, అన్నం మిక్స్ చేసి తినవచ్చు. కాబట్టి దీని ప్రయోజనాలు ఏమిటో? దీనిని ఎందుకు తినాలో? ఇది ఎలాంటి ఆరోగ్య సమస్యలకు మంచిదో ఇక్కడ తెలుసుకుందాం.. పాలు, అన్నం మిక్స్ చేసిన ఆహారం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. ఎందుకంటే పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12 ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలు, కండరాలు, నరాలను బలపరుస్తాయి. ఇది ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. బియ్యంలో కార్బోహైడ్రేట్లు కూడా ఉంటాయి. ఇవి శక్తికి మూలం. ఈ రెండింటినీ కలిపి తింటే, అవి మన శరీరానికి అవసరమైన అన్ని పోషకాలను అందిస్తాయి.

### పాలు, అన్నం కలిగి తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇవే..

సాధారణంగా పాలు, అన్నం శరీరానికి త్వరిత శక్తిని అందిస్తాయి. ముఖ్యంగా ఉదయం పూట వీటిని తీసుకోవడం వల్ల రోజంతటికి అవసరమైన శక్తి లభిస్తుంది. అదనంగా పాలు, అన్నం సులభంగా జీర్ణమవుతాయి. పాలు తీసుకోవడం వల్ల ఎలాంటి సమస్యలు లేకపోతే రోజూ తీసుకోవచ్చు. పాలు, అన్నం కలిపి తీసుకోవడం వల్ల ఎక్కువసేపు కడుపు నిండినట్లు అనిపిస్తుంది. ఇది అతిగా తినే ధోరణిని కూడా తగ్గిస్తుంది.

### కొత్త బాస్ ఎవరో తెలుసా..?

### ఎవరికి మంచిది కాదు?

పాలు తాగేటప్పుడు జీర్ణ సమస్యలు ఎదుర్కొనే వారు భోజనంలో పాలు, అన్నం కలిపి తినకూడదు. ఒకవేళ తినాల్సి వస్తే ముందుగా వైద్యుడిని సంప్రదించడం మంచిది. పాలు, అన్నం.. అధిక కేలరీలు కలిగిన ఆహారాలు. ఇవి బరువు పెరగడానికి కారణమవుతాయి. క్రమం తప్పకుండా తీసుకుంటే బరువు పెరిగే అవకాశం ఉంది. కాబట్టి దీన్ని తినేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అన్నింటికంటే ముఖ్యంగా పాల్ కలిపిన అన్నం తీసుకునే ముందు మీ శారీరక స్థితి, ఆహారాన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. అవసరమైతే వైద్య సలహా తీసుకోవాలి.

**గమనిక:** ఈ కంటెంట్ సాధారణ సమాచారాన్ని మాత్రమే అందిస్తుంది. మరింత సమాచారం కోసం వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## ఉదయం పరగడుపున ఈ నీళ్లు తాగితే బరువు తొందరగా తగ్గుతారు..!



నిమ్మరసంలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చాలా ఉన్నాయి. ఇవి శరీరంలో ఉన్న కొవ్వు, విష పదార్థాలను త్వరగా కరిగించడంలో సహాయపడతాయి. మరోవైపు తేనె తాగితే శరీరం వెంటనే శక్తివంతం అవుతుంది. ఈ రెండు పదార్థాలు కలిపి తాగడం వల్ల జీవక్రియలు వేగంగా జరిగి శరీరంలోని వాడిన కేలరీలను తగ్గిస్తాయి. బరువు తగ్గాలనుకునే వారు ప్రతి రోజు ఉదయం ఖాళీ కడుపుతో నిమ్మరసం, తేనె కలిపి తాగడం ప్రారంభిస్తే.. వారు త్వరగా ఫలితాలు గమనిస్తారు. ఇది రక్తంలో ఉండే కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో, శరీరంలో చెడు కొవ్వును తొలగించడంలో సహాయపడుతుంది. ఉదయం ఈ నీరు తీసుకుంటే.. శరీరంలో ఉన్న అన్ని విష పదార్థాలు బయటకు వెళ్ళిపోతాయి. దీని వల్ల శరీరం శుభ్రంగా ఉంటూ.. ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. బరువు తగ్గడానికి వేడి నీటిలో నిమ్మరసం, తేనె కలిపి తాగడం కూడా చాలా ప్రయోజనకరమైనది. వేడి నీటిలో ఈ రెండు పదార్థాలను కలిపి తాగడం వల్ల జీవక్రియ వేగంగా పెరుగుతుంది. ఇది శరీరంలో శక్తిని పెంచుతుంది. అలాగే వేడి నీటిలో కలిపి తాగడం వల్ల డీటాక్స్ విధానం మరింత బాగా పనిచేస్తుంది. ఇది శరీరంలోని విష పదార్థాలను తొలగించి.. శరీరాన్ని శుభ్రంగా ఉంచుతుంది. నిమ్మ తేనె నీటిని ఏ సమయమైనా తాగవచ్చు. అయితే ఉదయం ఖాళీ కడుపుతో తాగడం మంచిది. ఉదయం తీసుకున్నప్పుడు శరీరంలో డిటాక్స్ విధానం మరింత ప్రభావవంతంగా పనిచేస్తుంది. అలాగే ఈ నీరు మధ్యాహ్నం లేదా రాత్రి కూడా తాగవచ్చు. ఇది శరీరానికి శక్తినిస్తుంది.. రాత్రిపూట ఎలాంటి ఇబ్బంది లేకుండా మంచి నిద్ర పట్టేలా చేస్తుంది. నిమ్మ తేనె నీరు ఆరోగ్యానికి చాలా ఉపయోగకరమైనది అయినప్పటికీ.. దాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల కడుపులో యాసిడ్ సమస్యలు ఏర్పడవచ్చు. కాబట్టి దీనిని తక్కువ మోతాదులో తీసుకోవడం మంచిది. రోజులో ఒకటి లేదా రెండు సార్లు మాత్రమే ఈ నీరు తాగడం సరిపోతుంది.

## ఫ్రిజ్ లో నిల్వ చేసిన మాంసాన్ని తింటున్నారా అయితే ఇది మీ కోసమే



ఫ్రిజ్ నుండి తీసిన మాంసాన్ని సరైన ఉష్ణోగ్రతలో ఉంచకపోతే.. అందులోని బ్యాక్టీరియా అనుకూల పరిస్థితుల్లో వేగంగా పెరుగుతుంది. చూడటానికి మాంసం తాజాగా అనిపించినప్పటికీ అది విషపూరితమయ్యే అవకాశం ఉంది. దీనిని నివారించడానికి మాంసాన్ని తరచుగా వేడిగా లేదా చల్లగా ఉంచడం చాలా ముఖ్యం. ఫ్రిజ్ నుండి మాంసాన్ని బయటకు తీసినప్పుడు, దాని పైభాగం త్వరగా చల్లదనాన్ని కోల్పోతుంది.. అయితే లోపలి భాగం ఎక్కువసేపు చల్లగా ఉంటుంది. ఇది వండే సమయంలో రుచిలో మార్పులకు దారితీయవచ్చు. దీనివల్ల కొన్ని భాగాలు బాగా ఉడికి మరికొన్ని భాగాలు సరిగా ఉడకకపోవచ్చు. ఫ్రిజ్‌లో ఉంచిన మాంసాన్ని వండేటప్పుడు ఒకేసారి అధిక వేడితో కాకుండా.. అన్ని భాగాలు పూర్తిగా ఉడికేలా చూడాలి. మాంసం సరిగ్గా ఉడకడానికి ముందుగా ఉష్ణోగ్రతను క్రమంగా పెంచాలి. ఫ్రిజ్‌లో మాంసం నిర్దిష్ట ఉష్ణోగ్రత వద్ద ఉండాలి. సాధారణంగా 4 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువ ఉష్ణోగ్రతలో ఉంచడం ఉత్తమం. ఈ ఉష్ణోగ్రత బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తుంది. ఫ్రిజ్‌లో మాంసాన్ని కింద ఉండే అరలో ఉంచడం వల్ల అది ఎక్కువసేపు చల్లగా ఉంటుంది. ఫ్రిజ్ నుండి మాంసాన్ని తీసిన తర్వాత కాసేపు చల్లటి నీటిలో ఉంచడం మంచిది. ఈ ప్రక్రియ మాంసం చల్లగా ఉండటానికి, బ్యాక్టీరియా పెరిగే అవకాశాలను తగ్గించడానికి సహాయపడుతుంది. నీటిలో ఉంచిన తర్వాత దానిని వేడి లేదా చల్లగా ఉంచి వండటానికి ఉపయోగించవచ్చు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని ఎక్కువ రోజులు ఉంచితే పాడైపోతుంది. కాబట్టి వాడే ముందు అది మంచిగా ఉందో లేదో బాగా చూసుకోవాలి. ఏమైనా తేడా అనిపిస్తే తినకూడదు. ఫ్రిజ్‌లో పెట్టిన మాంసాన్ని వండేటప్పుడు కొన్ని విషయాలు గుర్తుపెట్టుకుంటే ఆరోగ్యం పాడవకుండా ఉంటుంది. మాంసంలో బ్యాక్టీరియా తొందరగా పెరుగుతుంది, దానివల్ల ఫుడ్ పాయిజన్ అయ్యే ఛాన్స్ ఉంది, రుచి కూడా మారిపోతుంది. అందుకే మాంసాన్ని సరైన చల్లదనంలో ఉంచాలి, బాగా ఉడికించాలి. ఇలా చేస్తేనే మంచిగా, రుచిగా ఉంటుంది.

## పొడవైన జుట్టు సీక్రెట రోజ్ వాటర్ ఇలా రాస్తే ఒక్క వెంట్రుక కూడా రాలదు జుట్టు పెరుగుతూనే ఉంటుంది



ఇప్పటి వరకు మీరు రోజ్ వాటర్‌ని చర్మ సౌందర్యం కోసం మాత్రమే వాడి ఉంటారు. కానీ.. రోజ్ వాటర్‌ని కేశ సౌందర్యం కోసం వాడుకోవచ్చునని మీకు తెలుసా..? రోజ్ వాటర్ లో కొన్ని పదార్థాలను కలిపి రాస్తే కచ్చితంగా జుట్టు ఒత్తుగా, పొడవుగా పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. రోజ్ వాటర్ వాడితే జుట్టు రాలడం సమస్యకు కూడా పరిష్కారం దొరుకుతుందని చెబుతున్నారు. అయితే, జుట్టు సంరక్షణ కోసం రోజ్ వాటర్‌ని ఎలా వాడాలో ఇక్కడ తెలుసుకుందాం... రోజ్ వాటర్‌లో విటమిన్ ఎ, బి3, సి , విటమిన్ ఇ వంటి ముఖ్యమైన పోషకాలు సమృద్ధిగా ఉంటాయి. జుట్టుకు రోజ్ వాటర్ అప్లై చేయటం వల్ల సహజ మెరుపును అందిస్తుంది. వెంట్రుకలను మృదువుగా చేస్తుంది. జుట్టు రాలడాన్ని అరికట్టి, జుట్టు పెరుగుదలను వేగవంతం చేస్తుంది. రోజ్ వాటర్ కుదుళ్ల ఆరోగ్యానికి సహాయపడుతుంది. ఇది చర్మాన్ని టైట్‌గా మారుస్తుంది. అధిక నూనెను గ్రహించేస్తుంది. అంతేకాదు రోజ్ వాటర్‌లో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. ఇది కుదుళ్ల దురదను తగ్గించేస్తుంది. చుండ్రుతో చికాకు కూడా ఉండదు. రోజ్ వాటర్ జుట్టుకు ఉపయోగించడం వల్ల సోరియాసిస్, ఎగ్జిమా వంటి సమస్య కూడా తగ్గుతుంది. జుట్టు రాలే సమస్యను కూడా రోజ్ వాటర్ తగ్గిస్తుంది. ఇందులో కుదుళ్ల ఆరోగ్యానికి తోడ్పడే గుణాలు ఉంటాయి. రోజ్ వాటర్‌ని తలకు అప్లై చేయటం వల్ల ఇది తల చర్మాన్ని శుభ్రపరిస్తుంది. జుట్టుకు తగిన తేమను అందిస్తుంది. ఇందుకోసం తలచర్మానికి రోజ్‌వాటర్ నేరుగా అప్లై చేయవచ్చు అంటున్నారు నిపుణులు. తలంతటికీ రోజ్ వాటర్ అప్లై చేసిన తరువాత రెండు, మూడు నిమిషాల పాటు నెమ్మదిగా మసాజ్ చేయాలి. ఇలా చేయటం వల్ల తలలో రక్త ప్రసరణను మెరుగుపరచి జుట్టు వృద్ధిని ప్రోత్సహిస్తుంది. తలను కిందికి వంచి రోజ్ వాటర్‌తో తలచర్మాన్ని మృదువుగా మసాజ్ చేయాలి. ఇలా చేయటం వల్ల రక్తప్రసరణను వేగంగా పెంచుతుంది. ఇందుకోసం మీ తలకు సరిపడా రోజ్ వాటర్, ఆలివ్ ఆయిల్ లేదంటే కొబ్బరినూనె కలిపి హెయిర్ మాస్క్‌గా అప్లై చేసుకోవాలి. స్మూత్‌గా మాసాజ్ చేసుకుని 30 నిమిషాల పాటు అలా వదిలేయండి. ఆ తరువాత తేలిక పాటి షాంపూతో తలస్నానం చేసుకోవాలి. తరచూ ఇలా చేస్తూ ఉంటే మీ జుట్టు మృదువుగా మెరిసేలా చేస్తుంది.

## భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్..
## దేశంలోనే తొలిఆటోమేటెడ్ పార్కింగ్ రెడీ..!



భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు పులిస్టాప్ పడ్డట్టే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు? భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు పులిస్టాప్ పడ్డట్టే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు? ఇందులో కొత్తదనం ఏముంది? తెలుసుకుందాం. హైదరాబాద్ మహానగర వాసులను నిత్యం వేధిస్తున్న వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పూర్తి ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్‌కు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పనులు దాదాపు పూర్తి అయ్యాయి. నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో పబ్లిక్ అండ్ ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అయినా ఎట్టకేలకు పూర్తి అయింది. మహానగర వాసులను వేధిస్తున్న పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు నాంపల్లి మెట్రో రైల్ స్టేషన్ సమీపంలో ఉన్న హెచ్ఎంఆర్‌కు చెందిన అర ఎకరం స్థలంలో 15 అంతస్తులలో ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది. ఇందులో 10 అంతస్తుల్లో వాహనాల పార్కింగ్ సౌకర్యం.. మరో ఐదు అంతస్తుల్లో కమర్షియల్ షాపులు, రెండు స్క్రీన్‌లతో కూడిన థియేటర్ కూడా నిర్మించారు. పబ్లిక్, ప్రైవేట్ విధానంలో దాదాపు రూ. 100కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టుని నిర్మాణం జరిగింది. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలోనే తొలిసారిగా జర్మన్ పాలిస్ పార్కింగ్ విధానంలో, తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసేలా ఈ ప్రాజెక్టును చేపట్టినట్టు మెట్రో ఎండీ రెడ్డి వివరించారు. ఈ కాంప్లెక్స్‌లో మొత్తం 15 అంతస్తులు ఉంటాయి. ఇందులో 3 బేస్‌మెంట్లు, 7 పైఅంతస్తులు కలిపి మొత్తం 10 అంతస్తుల్లో పార్కింగ్ సదుపాయం ఉంటుంది. మరో 5 అంతస్తులను కమర్షియల్ పర్పస్ కేటాయించారు. ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌లో అన్ని రకాల సదుపాయాలు కలిగిన రెండు సినీ థియేటర్‌లను కూడా ఏర్పాటు చేశారు. 11వ అంతస్తులో నగర వీక్షణ కోసం గ్యాలరీని ఏర్పాటు చేశారు. మొత్తం 10 పార్కింగ్ అంతస్తుల్లో 200 పైగా కార్లు, 200 వరకు టూ వీలర్ పార్కింగ్ చేయవచ్చని, ఈ ప్రాజెక్టు ద్వారా నగర ప్రజలకు ప్రపంచ స్థాయి పార్కింగ్ అనుభవం అందించనున్నామని అధికారులు అంటున్నారు.

## ప్రకటనల కేసులో పతంజలికి
## సుప్రీంకోర్టులో పెద్ద ఊరట.. పిటిషన్ కొట్టివేత..!




పతంజలిపై దాఖలు చేసిన పిటిషన్ కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆయుర్వేద ఔషధాలను తయారు చేసే కంపెనీలు ప్రకటనలు ఇచ్చే ముందు రాష్ట్రాల నుండి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. గతంలో, కేంద్ర ప్రభుత్వం ఈ నియమాన్ని తొలగించింది. ఆ తర్వాత ఒక పిటిషన్ విచారణ సందర్భంగా కోర్టు దానిపై స్టే విధించింది. ఈ నేపథ్యంలోనే తాజా విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కేసును కొట్టివేసింది. సాంప్రదాయ వైద్యాన్ని తప్పుదారి పట్టించే ప్రకటనలకు సంబంధించిన కేసు విచారణను ముసింది. సుప్రీంకోర్టులో పతంజలికి ఊరట లభించింది. ప్రకటనలకు ముందస్తు అనుమతి అవసరమని గతంలో ఇచ్చిన స్టేను కూడా ఇది తొలగించింది. సాంప్రదాయ వైద్యానికి సంబంధించిన తప్పుదారి పట్టించే ప్రకటనలపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆధునిక వైద్యాన్ని అవమానించే, నిరాధారమైన ఆరోగ్య వాదనలు చేసే ప్రకటనలను పేర్కొన్న పతంజలి ఆయుర్వేదపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దాఖలైన పిటిషన్‌తో ఈ కేసు ప్రారంభమైంది. కోర్టు ఒకసారి అటువంటి ప్రకటనలపై తాత్కాలిక నిషేధం విధించింది. పతంజలి ప్రమోటర్లు బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణలపై ధిక్కార చర్యలను ప్రారంభించింది. నిజానికి, జూలై 1, 2024న, ఆయుష్ మంత్రిత్వ శాఖ (ఆయుర్వేదం, యోగా, ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ మరియు హోమియోపతి) 1945 డ్రగ్స్, కాస్మెటిక్స్ నియమాలకు సంబంధించిన నియమాన్ని మార్చింది. ఈ మార్పుకు ముందు, కంపెనీలు ఆయుర్వేద, సిద్ధ లేదా యునాని మందులను ప్రకటించే ముందు రాష్ట్ర లైసెన్సింగ్ అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందవలసి ఉండేది. తద్వారా తప్పుడు లేదా అతిశయోక్తి వాదనలను నిరోధించవచ్చు. కానీ మార్పు తర్వాత, ఇది ఇకపై అవసరం లేదు. అయితే ఆమోదం అవసరాన్ని సమర్థిస్తూ, ఆగస్టు 2024లో సుప్రీంకోర్టు బెంచ్ ఈ నిబంధన తొలగింపును తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే, సోమవారం(ఆగస్టు 11), న్యాయమూర్తులు బివి నాగరత్న, కెవి విశ్వనాథన్ ధర్మాసనం ఆ ఉత్తర్వును రద్దు చేసింది. కేంద్రం చట్టబద్ధంగా తొలగించిన తర్వాత కోర్టు ఒక నియమాన్ని తిరిగి స్థాపించలేమని జస్టిస్ నాగరత్న అన్నారు. ఒక నియమాన్ని ఆమోదించిన తర్వాత దానిని అమలు చేయడానికి లేదా దానిపై చట్టం చేయడానికి న్యాయవ్యవస్థకు హక్కు లేదని అభిప్రాయపడ్డారు. ఈ నియమాన్ని తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్న న్యాయవాదులు తప్పుదారి పట్టించే వాదనలు రోగులకు హాని కలిగిస్తాయని వాదించారు. గతంలో, బాబా రాందేవ్ మరియు ఆచార్య బాలకృష్ణలకు తప్పుదారి పట్టించే ప్రకటనలు, పతంజలి, పతంజలి యజమానులపై నియంత్రణ అధికారుల చర్య తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల కోర్టు కొన్ని సూచనలు ఇచ్చింది. పతంజలి ఆయుర్వేదపై కోర్టు ధిక్కార చర్యలను ప్రారంభించింది. తరువాత దానిని నిలిపివేసింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ నిబంధన తొలగింపును సమర్థిస్తూ, ఇప్పటికే ఒక చట్టబద్ధమైన వ్యవస్థ అమలులో ఉందని సామాన్యుల తెలివితేటలను మనం అనుమానించకూడదని అన్నారు. ఆయుష్ ఉత్పత్తుల తయారీని అనుమతిస్తూనే ప్రకటనలను నిషేధించడం అన్యాయమైన వాణిజ్య పద్ధతి అవుతుందని ఆయన అన్నారు. పిటిషన్‌లో కోరిన అన్ని ప్రాథమిక ఉపశమనాలు పూర్తయ్యాయని, ఈ విషయం పరిష్కరించినట్లు సుప్రీంకోర్టు తెలిపింది. అలాగే, నిబంధన 170 తొలగింపును సవాలు చేస్తూ పార్టీలు హైకోర్టును ఆశ్రయించేందుకు అనుమతించింది.

## 28 కి.మీ మైలేజ్.. ధర రూ. 6 లక్షలు.. కానీ ఈ కారును
## 1000 మంది కూడా కొనలేదు.. ఎందుకో తెలుసా?



ప్రజల్లో బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. రెండు కార్లు విశాలమైనవి. లు సెడాన్‌ల కంటే ఎక్కువ స్థలం, లగ్జరీని అందిస్తాయి. అందుకే చాలా మంది వాటిని కొనడానికి ఇష్టపడతారు. భారతదేశంలో సెడాన్ అమ్మకాలు తగ్గుతున్నప్పటికీ, డిజైర్ ఇప్పటికీ బాగా అమ్ముడవుతోంది.. టాటా మోటార్స్ సెడాన్ విభాగంలో టిగోర్ అనే కారును విక్రయిస్తోంది. భారతదేశం అంతటా సెడాన్ కార్లు ప్రజాదరణ కోల్పోతున్నాయి. దీని కారణంగా అమ్మకాలు తగ్గుతున్నాయి. ఈ కారు అమ్మకాలు కూడా తగ్గాయి. ఈ కారు అన్ని విధాలుగా గొప్ప కారు అయినప్పటికీ దాని అమ్మకాలు తగ్గాయి. గత ఏడాది జూలైలో టాటా టిగోర్ కేవలం 968 కార్లను మాత్రమే విక్రయించింది. గత ఏడాది జూలైలో అమ్ముడైన 1495 కార్లతో ఇది సమానం. ప్రస్తుతం అమ్మకాలు 35 శాతం తగ్గాయి. టాటాలో ఇదే అత్యల్ప అమ్మకాల కారు. టాటా టిగోర్‌లో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పుష్ స్టార్ట్/స్టాప్ బటన్, మల్టీ-ఫంక్షన్ స్టీరింగ్ వీల్, రియర్ పార్కింగ్ కెమెరా, డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, తో కూడిన రియర్ పార్కింగ్ సెన్సార్లు, అధిక-బలం కలిగిన బాడీ స్ట్రక్చర్, కాంపాక్ట్ డిజైన్, దాదాపు 419 లీటర్ల పెద్ద బూట్ కెపాసిటీ ఉన్నాయి. ఈ కారులో 1.2 లీటర్ 3-సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 86 పవర్, 113 టార్క్ ఉత్పత్తి చేసేలా రూపొందించారు. ఈ గేర్ 5-స్పీడ్ మాన్యువల్, 5-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ సెటప్‌తో వస్తుంది. ఈ కారులో ఆప్షన్ కూడా ఉంది. ఈ కారు సీఎన్‌జీ వేరియంట్ అధిక మైలేజీని ఇచ్చేలా రూపొందించారు. ఈ కారు పెట్రోల్ ఆటోమేటిక్ వేరియంట్ 19.28 మైలేజీని అందిస్తుంది. మాన్యువల్ వేరియంట్ 20.3 మైలేజీని అందిస్తుంది. మాన్యువల్ వేరియంట్ 26.49 మైలేజీని అందిస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 28.06 మైలేజీని అందిస్తుంది. ఇది అద్భుతమైన మైలేజీని ఇచ్చే కార్లలో ఒకటి. ఈ కారు ధర రూ.6 లక్షల నుండి రూ.8.50 లక్షల మధ్య ఉంటుంది. ఈ కారు అమ్మకాలు తగ్గడానికి వివిధ కారణాలు ఉన్నాయి. ప్రజలు ల వైపు మొగ్గు చూపడంతో సెడాన్ కార్ల అమ్మకాలు తగ్గడం ఒక ముఖ్యమైన కారణం. లు ప్రజల్లో బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. రెండు కార్లు విశాలమైనవి. లు సెడాన్‌ల కంటే ఎక్కువ స్థలం, లగ్జరీని అందిస్తాయి. అందుకే చాలా మంది వాటిని కొనడానికి ఇష్టపడతారు. భారతదేశంలో సెడాన్ అమ్మకాలు తగ్గుతున్నప్పటికీ, డిజైర్ ఇప్పటికీ బాగా అమ్ముడవుతోంది. ఈ కారు చాలా కాలంగా అప్‌డేట్ చేయకపోవడం కూడా ఈ కారు అమ్మకాలు తగ్గడానికి ఒక ప్రధాన కారణం. టాటా ఈ కారును అప్‌డేట్ చేస్తే అమ్మకాలు ఖచ్చితంగా పెరుగుతాయి.

## ఇకపై అది తప్పనిసరి.. ఈపీఎఫ్‌వో కీలక మార్పు.. ఉద్యోగులకు చిక్కులు..?




ఈపీఎఫ్‌వో పలు కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. యూఏఎన్ క్రియేట్ చేయడంలో కొత్త విధానం తీసుకొచ్చింది. దీంతో ఉద్యోగులు పలు సమస్యలను ఎదుర్కోవలసి రావచ్చు. కొత్త విధానం ఏంటీ..?దాని వల్ల కలిగే ఇబ్బందులు ఏంటీ..? అనే విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.. పీఎఫ్ అనేది ప్రైవేట్ ఎంప్లాయిస్ అందరికీ ఒక గోల్డ్ నిధి వంటిది. కష్టసమయాల్లో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. పీఎఫ్‌కు సంబంధించి ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ..ప్రజలకు ఈజీగా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటుంది. తాజాగా ఈపీఎఫ్‌వో కీలక మార్పు చేసింది. యూనివర్సల్ అకౌంట్ నంబర్ క్రియేట్ చేయడంలో సరికొత్త విధానం తీసుకొచ్చింది. ఆగస్టు 1 నుండి కొత్త యూఏఎన్ కోసం ఆధార్ కార్డుతో ఫేస్ అథెంటికేషన్ తప్పనిసరి అని ప్రకటించింది. ఈ కొత్త రూల్ ప్రకారం.. ఈ ప్రక్రియను ఉమాంగ్(%ఖఛీూచీ+%) యాప్ ద్వారా మాత్రమే చేయాలి.

### కొత్త నిబంధనతో సమస్యలు

ఈ కొత్త రూల్ వల్ల చాలామంది ఉద్యోగులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా మొబైల్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయనివారు, స్మార్ట్‌ఫోన్ లేనివారు లేదా మంచి కెమెరా లేనివారు ఫేస్ అథెంటికేషన్‌లో సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది. దీనివల్ల యూఏఎన్ సృష్టించే క్రియేట్ చేయడం నిలిచిపోయే అవకాశం ఉంది. యూఏఎన్ లేకపోతేన పీఎఫ్ ఖాతా యాక్టివేట్ కాదు. దాంతో పీఎఫ్ విత్ డ్రా, బ్యాలెన్స్ చెకింగ్ వంటివి చెక్ చేయడ కష్టమవుతుంది. అయితే ఇప్పటికే యూఏఎన్ యాక్టివేట్ ఉన్నవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ నియమం కొత్త ఉద్యోగుల కోసం మాత్రమే వర్తిస్తుంది.

### ఎవరికి సమస్యలు..?

ఆధార్-మొబైల్ లింక్ లేనివారు: ఆధార్ కార్డుతో మొబైల్ నంబర్ లింక్ లేకపోవడం వల్ల ఫేస్ అథెంటికేషన్‌లో ఇబ్బందులు వస్తాయి. కెమెరా సరిగ్గా రాకపోతే: స్మార్ట్‌ఫోన్ కెమెరా నాణ్యత సరిగా లేకపోవడం వల్ల ఫేస్ స్కానింగ్ సరిగా జరగకపోవచ్చు. స్టాఫింగ్ కంపెనీలు: కాంట్రాక్టుపై ఉద్యోగులను నియమించే పెద్ద స్టాఫింగ్ కంపెనీలు ఈ ప్రక్రియతో ఎక్కువ ఇబ్బందులు పడవచ్చు.

### ఫేస్ స్కాన్ ఎందుకంటే..?

ఉమాంగ్ యాప్ అనేది కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఒక మొబైల్ యాప్. ఇందులో %జూఖీ%తో సహా అనేక ప్రభుత్వ సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయి. కొత్త ఉద్యోగులు ఈ యాప్ ద్వారా ఫేస్ స్కాన్ చేస్తేనే యూఏఎన్ నంబర్ పొందుతారు. ఫేస్ స్కాన్ ప్రవేశపెట్టడానికి గల ప్రధాన కారణం, ఒకే వ్యక్తి పేరుతో రెండు యూఏఎన్‌లు ఉండటం లేదా వేరొకరి ఆధార్ ద్వారా యూఏఎన్ పొందం వంటి వాటిని నివారించడ. ఇది గుర్తింపును మరింత కచ్చితంగా ధృవీకరించడానికి, భద్రతను పెంచడానికి తీసుకొచ్చారు.

## సూపర్ ఆఫర్స్.. ఫ్లిప్‌కార్ట్‌లో ఈ ఫోన్లు సగం ధరకే.. వాటిపై బంపర్ డిస్కౌంట్స్..




ఫ్లిప్‌కార్ట్‌లో మరో సేల్ ప్రారంభమైంది. ఆగస్టు 17 వరకు ఈ సేల్ జరగనుంది. ఈ సేల్‌లో మీరు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లుపై భారీ డిస్కౌంట్లను పొందుతారు. ఈ సేల్ సమయంలో మీరు 78 ఫ్రీడమ్ డీల్స్, జాక్‌పాట్ డీల్స్, ఇతర ఆకర్షణీయమైన ఆఫర్‌లను కూడా పొందుతారు. ఫ్లిప్‌కార్ట్ మళ్ళీ కొత్త సేల్ తీసుకొచ్చింది. ఆగస్టు 1 నుంచి ఆగస్టు 8వరకు ఫ్రీడమ్ సేల్ నిర్వహించిన ఫ్లిప్ కార్ట్.. ఇప్పుడు మరో సేల్ ప్రారంభించడం గమనార్హం. ఇవాళ్టి నుంచి ఈ నెల 17వరకు ఇండిపెండెన్స్ సేల్ జరగనుంది. ఈ సేల్‌లో అనేక బ్రాండ్‌ల స్మార్ట్‌ఫోన్‌లపై గొప్ప డిస్కౌంట్‌లు అందుబాటులో ఉన్నాయి. ఆపిల్, శామ్‌సంగ్ ఫోన్‌లను సగం ధరకే కొనుగోలు చేయవచ్చు. స్మార్ట్‌ఫోన్‌లతో పాటు విక్రయించే స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, ఇయర్‌బడ్‌లు, ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఏసీలు, ఫ్రిజ్‌లు, స్మార్ట్‌వాచ్‌లపై డబ్బు ఆదా చేసుకోవడానికి గొప్ప అవకాశం ఉంటుంది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ సేల్‌లో 78 ఫ్రీడమ్ డీల్స్ అందిస్తున్నారు. అంతేకాకుండా సూపర్ కాయిన్‌ల ద్వారా కొనుగోలుపై అదనంగా 10 శాతం తగ్గింపు పొందవచ్చు. ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ ఒక ప్రత్యేక పేజీని సిద్ధం చేసింది. ఈ సేల్ సమయంలో కస్టమర్లు 78 ఫ్రీడమ్ డీల్స్, ఎక్స్‌ఛేంజ్ అవర్ డీల్స్, జాక్‌పాట్ డీల్స్, బడ్జెట్ డీల్స్, బాస్కెట్ డీల్స్, రష్ అవర్స్ డీల్స్ వంటివి ఉంటాయి. ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ కెనరా బ్యాంక్‌తో చేతులు కలిపింది. అంటే మీరు కెనరా బ్యాంక్ కార్డ్‌తో చెల్లిస్తే మీకు 10 శాతం తక్షణ డిస్కౌంట్ ప్రయోజనం లభిస్తుంది. బ్యాంక్ కార్డ్‌లతో పాటు మీరు ఎక్స్‌ఛేంజ్ డిస్కౌంట్‌లను కూడా పొందవచ్చు. ఇది మాత్రమే కాదు.. సేల్ సమయంలో కస్టమర్లు నో కాస్ట్ ఈఎంఐ ప్రయోజనాన్ని కూడా పొందుతారు.

### సగం ధరకే ఆపిల్, శామ్‌సంగ్ ఫోన్లు

ఫ్లిప్‌కార్ట్‌లో ప్రారంభమయ్యే ఈ సేల్‌లో.. పాత ఐఫోన్ మోడళ్లను దాదాపు సగం ధరకే కొనుగోలు చేయవచ్చు. ఇందులో మీరు ఐఫోన్ 13, ఐఫోన్ 14 సిరీస్‌లపై 40 శాతం వరకు డిస్కౌంట్ అందుబాటులో ఉంది. అదే సమయంలో ఐఫోన్ 15, ఐఫోన్ 16లపై కూడా మంచి ఆఫర్లు నడుస్తున్నాయి. మీరు శామ్‌సంగ్ గెలాక్సీ 23, గెలాక్సీ 24 సిరీస్‌ల నుండి ఫ్లాగ్‌షిప్ ఫోన్‌లను సగం ధరకే ఇంటికి తీసుకురావచ్చు. అంతేకాకుండా ఈ ఏడాది విడుదలైన గెలాక్సీ 25 సిరీస్‌లోని అన్ని మోడళ్లపై భారీ డిస్కౌంట్స్ లభిస్తున్నాయి.

### ఈ ఫోన్‌లు చౌకగా..

ఒప్పో స్మార్ట్‌ఫోన్ ఏప్రిల్‌లో కస్టమర్ల కోసం రూ. 17,999కి లాంచ్ అవగ్గా.. ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో రూ. 15,999కే అందుబాటులో ఉంది. కస్టమర్లు మోటరోలా ఎడ్జ్ 60 ఫ్యూజన్, ఐఫోన్ 16, శామ్‌సంగ్ గెలాక్సీ 24, శామ్‌సంగ్ గెలాక్సీ రియల్‌మీ , వివో నథింగ్ ఫోన్ 2 ప్రోలు బంపర్ డిస్కౌంట్‌లు ఉన్నాయి.

## నేపాల్‌లో అత్యంత ధనవంతుడు బినోద్ చౌదరి.. ఆసక్తికర విషయాలు




బినోద్ చౌదరి. నేపాల్‌లో అత్యంత సంపన్నుడు.. ఏకైక బిలియనీర్. వ్యాపారవేత్తగా, రాజకీయ నేతగా, సమాజ సేవకుడిగా బహుముఖ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి. దక్షిణాసియా వ్యాపార రంగంలో ప్రముఖ వ్యక్తిగా కూడా గుర్తింపు పొందారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ 107.1 బిలియన్ డాలర్ల నికర విలువతో భారతదేశ సంపన్నుల్లో అగ్రస్థానంలో ఉండగా, గౌతమ్ అదానీ 78 బిలియన్ డాలర్ల సంపదతో రెండవ స్థానంలో ఉన్నారు. పొరుగున ఉన్న నేపాల్ లో అత్యంత సంపన్నుడు ఎవరో తెలుసా.. బినోద్ చౌదరి. ఆయన నికర ఆస్తుల విలువ 2 బిలియన్ డాలర్లు. అంటే దాదాపు 16,700 కోట్లు. బినోద్ చౌదరి. నేపాల్‌లో అత్యంత సంపన్నుడు.. ఏకైక బిలియనీర్. వ్యాపారవేత్తగా, రాజకీయ నేతగా, సమాజ సేవకుడిగా బహుముఖ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి. ఆయన నేపాల్‌లోని అత్యంత ధనవంతుడు మాత్రమే కాదు, దక్షిణాసియా వ్యాపార రంగంలో ప్రముఖ వ్యక్తిగా కూడా గుర్తింపు పొందారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకారం 2024లో ఆయన సంపద సుమారు 2 బిలియన్ డాలర్లు (దాదాపు 16,700 కోట్ల రూపాయలు)గా అంచనా వేశారు. ఆయన స్థాపించిన చౌదరి గ్రూప్ (సిజి కార్ప్ గ్లోబల్) ద్వారా వై వై నూడుల్స్ వంటి అనేక బ్రాండ్‌లను ప్రపంచవ్యాప్తంగా విస్తరించారు. బినోద్ చౌదరి 1955 ఏప్రిల్ 14న ఖాట్మాండులో మార్వాడీ కుటుంబంలో జన్మించారు. వ్యాపార నేపథ్యం ఉన్న కుటుంబంలో పెరిగారు. ఆయన తాత భూరమల్ దాస్ చౌదరి 19వ శతాబ్దంలో రాజస్థాన్‌లోని షేఖావతీ నుండి నేపాల్‌కు వలస వెళ్లి, ఖాట్మాండులో టెక్స్‌టైల్ వ్యాపారాన్ని ప్రారంభించారు. 1934లో నేపాల్-బీహార్ భూకంపం తర్వాత, భూరమల్ నేపాల్‌లో మొట్టమొదటి రిజిస్టర్డ్ దుస్తుల కంపెనీని స్థాపించారు. బినోద్ తండ్రి లుంకరన్ దాస్ చౌదరి, ఈ వ్యాపారాన్ని మరింత విస్తరించి, అంతర్జాతీయ వాణిజ్యం, నిర్మాణం, రిటైల్ రంగాల్లోకి అడుగుపెట్టారు. 1968లో లుంకరన్ స్థాపించిన అరుణ్ ఎంపోరియం నేపాల్‌లో అత్యంత విజయవంతమైన రిటైల్ స్టోర్‌గా నిలిచింది. 18 ఏళ్ల వయసులో బినోద్ చౌదరి చార్టర్డ్ అకౌంటెన్సీ చదవడానికి భారతదేశానికి రావాలనుకున్నారు. అయితే, ఆయన తండ్రికి గుండె జబ్బు రావడంతో, కుటుంబ వ్యాపార బాధ్యతలను స్వీకరించాల్సి వచ్చింది. ఈ నిర్ణయం ఆయన జీవితాన్ని మార్చివేసింది. బినోద్ చౌదరి వ్యాపార జీవితంలో మొదటి స్వతంత్ర వెంచర్ 1973లో కాపర్ ఫ్లోర్ అనే డిస్కోటెక్ కంపెనీ. ఈ వ్యాపారం ఖాట్మాండులో ధనవంతులు, ప్రముఖులను ఆకర్షించి భారీ విజయాన్ని సాధించింది. 1979లో, జపాన్ ఎలక్ట్రానిక్ కంపెనీ నేషనల్ పానాసోనిక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు, ఇది ఆయన మొదటి అంతర్జాతీయ ఒప్పందం. 1984లో, బినోద్ చౌదరి థాయిలాండ్‌లో ఇన్‌స్టంట్ నూడుల్స్ బాగా ఆదరణ పొందడాన్ని గమనించి, నేపాల్‌లో వై వై నూడుల్స్‌ను ప్రవేశపెట్టారు. థాయ్ ప్రిజర్వ్డ్ ఫుడ్ ఫ్యాక్టరీతో సాంకేతిక సహకారంతో ప్రారంభించిన ఈ బ్రాండ్, నేపాల్‌లో కొత్త ఆహార విభాగాన్ని సృష్టించింది. వై వై నూడుల్స్ నేపాల్‌తో పాటు భారతదేశం, సెర్బియా, బంగ్లాదేశ్, కజకిస్థాన్ వంటి 35 దేశాల్లో బాగా పాపులర్ అయింది. బినోద్ చౌదరి నాయకత్వంలో, చౌదరి గ్రూప్ 16 వ్యాపార రంగాల్లో 200కు పైగా కంపెనీలతో 32 దేశాల్లో విస్తరించింది. ఈ గ్రూప్ హాస్పిటాలిటీ, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్స్, బయోటెక్ వంటి రంగాల్లో పనిచేస్తుంది. సిజి హాస్పిటాలిటీ, భారతదేశంలోని తాజ్ హోటల్స్‌తో కలిసి 12 దేశాల్లో 134 హోటల్స్, రిసార్ట్‌లను నిర్వహిస్తోంది. 2025 నాటికి 200 హోటల్స్, 2030 నాటికి 650 హోటల్స్ లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది.

## రోజూ రూ. 333 సేవ్ చేయండి..ఈ పోస్టాఫీస్ స్కీంతో రూ.17 లక్షలు పొందే ఛాన్స్..

మీరు రిస్క్ తక్కువగా ఉండి, స్థిరమైన రాబడిని ఇచ్చే స్కీం కోసం చూస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే అలాంటి వారి కోసం పోస్టాఫీసులో ఓ స్కీమ్ అందుబాటులో ఉంది. మీరు రోజుకు రూ.100 నుంచి కూడా దీనిలో పొదుపు చేసుకోవచ్చు. మీరు తక్కువ రిస్క్‌తో మంచి రాబడి ఇచ్చే స్కీం కోసం చూస్తున్నారా. అయితే, పోస్టాఫీస్ స్కీమ్స్ అందుకు బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఎందుకంటే వీటిలో ఎలాంటి రిస్క్ ఉండదు. మనం ఇన్వెస్ట్ చేసిన మొత్తం గ్యారంటీగా వడ్డీతోసహా తిరిగి వస్తుంది. అలాంటి వాటిలో పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీం కూడా ఒకటి. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాలకు సపోర్ట్ ఇస్తుంది. ఈ పథకంలో రోజుకు కేవలం రూ.333 పొదుపు చేయడం ద్వారా మీరు రూ.17 లక్షల మొత్తాన్ని సృష్టించవచ్చు. అది ఎలా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

### రూ.17 లక్షలు ఎలా సాధ్యం?

పోస్టాఫీస్ లో రోజుకు రూ.333 పొదుపు చేస్తే, నెలకు రూ.10,000 అవుతుంది (రూ.333 %ఇ% 30 రోజులు = రూ.9,990, దాదాపు రూ.10,000). ఈ మొత్తాన్ని 5 సంవత్సరాల పాటు %=ఙ% స్కీంలో ఇన్వెస్ట్ చేస్తే, మొత్తం రూ.6 లక్షలు పెట్టుబడి అవుతుంది. ప్రస్తుతం ఈ పథకంపై 6.7% వార్షిక వడ్డీ లభిస్తుంది. ఇది త్రైమాసిక కాంపౌండింగ్‌తో లెక్కించబడుతుంది. ఈ వడ్డీ రేటు ప్రకారం, 5 సంవత్సరాల తర్వాత మీకు సుమారు రూ.1.13 లక్షల వడ్డీ లభిస్తుంది, అంటే మొత్తం రూ.7.13 లక్షలు లభిస్తాయి.

### ఎన్నేళ్లు పడుతుంది

ఇప్పుడు మీరు ఈ ఖాతాను మరో 5 సంవత్సరాలు పొడిగిస్తే, మీ పెట్టుబడి రూ.12 లక్షలకు చేరుతుంది (రూ.10,000 %ఇ% 120 నెలలు). ఈ 10 సంవత్సరాల కాలంలో, కాంపౌండింగ్ వడ్డీ మీ మొత్తాన్ని రూ.17,08,546కు పెంచుతుంది. అంటే ఈసారి మీకు రూ.5.08 లక్షల వడ్డీ లభిస్తుంది. ఈ విధంగా రోజుకు కేవలం రూ.333 పొదుపు చేయడం ద్వారా మీరు 10 సంవత్సరాల్లో రూ.17 లక్షల మొత్తాన్ని దక్కించుకోవచ్చు.

### కేవలం రూ.100తో ప్రారంభించండి




పోస్టాఫీస్ పథకం అందరికీ అందుబాటులో ఉండేలా రూపొందించబడింది. ఈ పథకంలో కనీసం రూ.100తో నెలవారీ డిపాజిట్ ప్రారంభించవచ్చు. ఇది ఒక నెలవారీ పొదుపు పథకం. దీనిలో మీరు ప్రతి నెలా స్థిర మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. ఈ పథకం ప్రాథమిక మెచ్యూరిటీ వ్యవధి 5 సంవత్సరాలు, కానీ మీరు దీనిని మరో 5 సంవత్సరాలు పొడిగించవచ్చు. అంటే మొత్తం 10 సంవత్సరాల వరకు పెట్టుబడిని కొనసాగించవచ్చు. అన్ని వయసుల వారు ఈ పథకంలో ఇన్వెస్ట్ చేయవచ్చు.

printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com